VELTHURU TELUGU DAILY

# వెలుతురు

తెలుగు దిన పత్రిక

రంగారెడ్డి, నల్గొండ : గురువారం 30.07.2026
సంపుటి : 09 సంచిక : 51 , పెజీలు : 12 , వెల:రూ . 5/-

SRI SHANTHI PUBLICATIONS PUBLISHED FROM TELANGANA | ANDHRAPRADESH

www.velthuru.com



## ఆర్ఎస్ఎస్ వల్లే విద్యావ్యవస్థ నాశనం

2

# తెలంగాణలో మంత్రివర్గ విస్తరణ

### ఢిల్లీలో కాంగ్రెస్ వరుస సమావేశాలు

- మంత్రివర్గ విస్తరణపై హైకమాండ్‌తో కీలక చర్చలు?
- 15 తర్వాత విస్తరణకు సంకేతాలు
- రెండు మంత్రి పదవుల భర్తీపై చర్చ
- హైకమాండ్‌తో తెలంగాణ నేతల భేటీ
- కడియం-కొండా వివాదంపై అసంతృప్తి
- తుంగతుర్తి అంశంపైనా సమీక్ష
- పార్టీ క్రమశిక్షణపై హైకమాండ్ హెచ్చరిక



**హైదరాబాద్/న్యూఢిల్లీ, వెలుతురు, జూలై 29:**

ఢిల్లీలో కాంగ్రెస్ హైకమాండ్ వరుస సమావేశాలు నిర్వహించడం తెలంగాణ రాజకీయాల్లో చర్చనీయాంశంగా మారింది. ముఖ్యంగా రాష్ట్ర మంత్రివర్గ విస్తరణ, పార్టీ–ప్రభుత్వ సమన్వయం, అంతర్గత విభేదాలు వంటి కీలక అంశాలపై అధిష్ఠానం నేతలతో తెలంగాణ నాయకులు చర్చించినట్లు సమాచారం.ఆగస్టు 15 తర్వాత తెలంగాణ మంత్రివర్గ విస్తరణ చేపట్టే అవకాశాలపై ఈ సమావేశాల్లో ప్రధానంగా చర్చ జరిగినట్లు పార్టీ వర్గాలు చెబుతున్నాయి. ప్రస్తుతం ఖాళీగా ఉన్న రెండు మంత్రి పదవులను భర్తీ చేసేందుకు హైకమాండ్ అనుమతి కోరాలని తెలంగాణ నాయకత్వం నిర్ణయించినట్లు తెలుస్తోంది.ఈ సమావేశాలకు ఏఐసీసీ తెలంగాణ ఇన్‌చార్జ్ మీనాక్షి నటరాజన్, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డితో పాటు పలువురు మంత్రులు, ముఖ్య నేతలు హాజరయ్యారు. రాష్ట్రంలోని తాజా రాజకీయ పరిస్థితులు, పార్టీ వ్యవహారాలపై వారు అధిష్ఠానానికి వివరించినట్లు సమాచారం.మరోవైపు తుంగతుర్తి నియోజకవర్గానికి సంబంధించిన అంశంతో పాటు మంత్రి కొండా సురేఖ, ఎమ్మెల్యే కడియం శ్రీహరి మధ్య కొనసాగుతున్న విభేదాలపైనా హైకమాండ్ ఆరా తీసినట్లు తెలుస్తోంది. పార్టీ అంతర్గతంగా పరిష్కరించాల్సిన విషయాలను బహిరంగంగా చర్చించడం సరికాదని, అలాంటి చర్యలు పార్టీ ప్రతిష్ఠను దెబ్బతీస్తాయని నేతలకు స్పష్టం చేసినట్లు సమాచారం.పార్టీ లైన్ దాటి బహిరంగ వ్యాఖ్యలు చేయడం సహించబోమని హైకమాండ్ హెచ్చరించినట్లు పార్టీ వర్గాలు పేర్కొంటున్నాయి. ప్రభుత్వ పనితీరు, పార్టీ వ్యవహారాలు సమన్వయంతో ముందుకు సాగాలని, నాయకులందరూ క్రమశిక్షణ పాటించాలని అధిష్ఠానం సూచించినట్లు సమాచారం.

## సర్' ప్రక్రియ వేగవంతం చేయండి

- కాంగ్రెస్ బీఎల్ఏలకు భట్టి ఆదేశాలు
- ఢిల్లీలో తెలంగాణ కోఆర్డినేషన్ కమిటీ సమావేశం
- బీఎల్ఏలు ప్రక్రియ వేగవంతం చేయాలని సూచన
- ప్రభుత్వ పథకాలకు యాక్షన్ ప్లాన్ సిద్ధం



- గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికలపై ప్యానల్ ఏర్పాటు

## కొండగట్టు శ్రీ ఆంజనేయ స్వామి ఆలయంలో గిరి ప్రదక్షిణ నిర్వహించిన మంత్రులు

**జగిత్యాల జిల్లా వెలుతురు జూలై 29:**

జగిత్యాల జిల్లా కొండగట్టు శ్రీ ఆంజనేయ స్వామి దేవస్థానంలో బుధవారం మానేరుకు మంత్రి పొన్నం ప్రభాకర్, అడ్లూరి లక్ష్మణ్ కుమార్, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, ఎమ్మెల్యే మేడిపల్లి సత్యంతో పాటు పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు గిరి ప్రదక్షిణలో పాల్గొన్నారు.అనంతరం శ్రీ ఆంజనేయ స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. రాష్ట్రంలో సమృద్ధిగా వర్షాలు కురిసి రైతుల పొలాలు పాడిపంటలతో కళకళలాడాలని, ప్రతి రైతు సుభిక్షంగా ఉండాలని, రాష్ట్ర ప్రజలందరూ ఆయురారోగ్యాలు, సుఖశాంతులతో జీవించాలని



స్వామివారిని ప్రార్థించారు.ఈ సందర్భంగా ఆలయ అర్చకులు వేద మంత్రోచ్చారణల మధ్య మంత్రులు, ప్రజాప్రతినిధులకు ఆశీర్వచనం అందించి తీర్థప్రసాదాలు అందజేశారు.ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, ఆలయ అధికారులు, భక్తులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రధానమంత్రి అపాయింట్‌మెంట్ కోరిన మంత్రి తుమ్మల

- ఆయిల్‌పామ్ రైతుల సమస్యలు, విధానపరమైన నిర్ణయాలపై చర్చకు అవకాశం కల్పించాలని విజ్ఞప్తి
- దక్షిణాది రాష్ట్రాల వ్యవసాయ మంత్రులతో సమావేశానికి సమయం ఇవ్వాలని మంత్రి తుమ్మల లేఖ

**హైదరాబాద్ వెలుతురు జూలై 29:**



ఆయిల్‌పామ్ రైతుల ప్రయోజనాల పరిరక్షణతో పాటు దేశంలో ఆయిల్‌పామ్ సాగు విస్తరణకు అవసరమైన విధానపరమైన నిర్ణయాలపై చర్చించేందుకు ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ అపాయింట్‌మెంట్ కల్పించాలని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత & జౌళి శాఖ మంత్రి శ్రీ తుమ్మల నాగేశ్వరరావు కోరారు. ఈ మేరకు ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీకి, కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి శ్రీ శివరాజ్ సింగ్ చౌహాన్‌కు బుధవారం లేఖలు రాశారు. ప్రధానమంత్రి ప్రారంభించిన నేషనల్ మిషన్ ఆన్ ఎడిబుల్ ఆయిల్స్–ఆయిల్‌పామ్ (NMEO–OP) దేశాన్ని వంటనూనెల ఉత్పత్తిలో స్వయం సమృద్ధి దిశగా తీసుకెళ్తున్న కీలక కార్యక్రమమని పేర్కొన్నారు. ఈ మిషన్ అమలులో దక్షిణాది రాష్ట్రాలు ముందంజలో ఉన్నాయని, దేశవ్యాప్తంగా ఇప్పటి వరకు సాగులోకి వచ్చిన ఆయిల్‌పామ్ విస్తీర్ణంలో 75 శాతం వాటా దక్షిణాది రాష్ట్రాలదేనని తెలిపారు.

▶ మిగతా 2లో

## ప్రమాదంలో సింగరేణి అస్తిత్వం

- సీఎం రేవంత్, కిషన్‌రెడ్డిపై కవిత ఆరోపణలు
- మణుగూరు పీకేవోసీపీ బొగ్గు బ్లాక్ వేలాన్ని తప్పుబట్టిన టీఆర్ఎస్ అధ్యక్షురాలు
- సింగరేణికే నేరుగా బొగ్గు బ్లాకులు కేటాయించాలని కేంద్రానికి డిమాండ్
- టీఎస్ జెన్‌కోను వేలంలో దింపడం వెనుక కుట్ర ఉందని ఆరోపణ



- బొగ్గు బ్లాకులను ప్రైవేటుకు అప్పగించే ప్రయత్నాలు జరుగుతున్నాయని వ్యాఖ్య
- సింగరేణి ప్రయోజనాలను కాపాడాలని రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలకు విజ్ఞప్తి

## తెలంగాణకు భారీ వర్ష హెచ్చరిక

- ఆ జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్ జారీ
- తీవ్ర వాయుగుండం ప్రభావంతో రాష్ట్రవ్యాప్తంగా వర్షాలు
- ఇవాళ, రేపు పలు జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం
- ఆరు జిల్లాలకు ఆరెంజ్.. 17 జిల్లాలకు ఎల్లో హెచ్చరికలు
- ఉత్తర, పశ్చిమ, ఈశాన్య తెలంగాణపై వాతావరణ శాఖ ప్రత్యేక దృష్టి
- హైదరాబాద్‌లోనూ తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం



**హైదరాబాద్, వెలుతురు, జూలై 30:**

తీవ్ర వాయుగుండం ప్రభావంతో తెలంగాణలో విస్తారంగా వర్షాలు కురుస్తున్నాయి. ఇవాళ, రేపు రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం వెల్లడించింది. ముఖ్యంగా ఉత్తర, పశ్చిమ, ఈశాన్య తెలంగాణ జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశముందని పేర్కొంటూ ఆయా జిల్లాలకు ఆరెంజ్, ఎల్లో హెచ్చరికలు జారీ చేసింది.హనుమకొండ, జయశంకర్ భూపాలపల్లి, జగిత్యాల, కరీంనగర్, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్ జారీ చేసింది. ఈ జిల్లాల్లో అక్కడక్కడ భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని అధికారులు తెలిపారు.అదే విధంగా ఆదిలాబాద్, భద్రాద్రి కొత్తగూడెం, హైదరాబాద్, జనగాం, కామారెడ్డి, ఖమ్మం, కుమురం భీమ్ ఆసిఫాబాద్, మేడ్చల్ మల్కాజ్‌గిరి, మహబూబాబాద్, మంచిర్యాల, మెదక్, ములుగు, సంగారెడ్డి, సిద్దిపేట, సూర్యాపేట, వరంగల్, యాదాద్రి భువనగిరి జిల్లాలకు ఎల్లో హెచ్చరికలు జారీ చేశారు. ఈ ప్రాంతాల్లో ఉరుములు, మెరుపులతో కూడిన తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు, కొన్ని చోట్ల భారీ వర్షాలు కురిసే అవకాశముందని పేర్కొన్నారు.

## కాళేశ్వరంపై కేటీఆర్ వ్యాఖ్యలు సిగ్గుచేటు..



- నాణ్యత లోపాలతోనే బ్యారేజీలు దెబ్బతిన్నాయి
- కాళేశ్వరం నిర్మాణ లోపాలపైనే ప్రస్తుత సమస్యలు
- 2-3 టీఎంసీల నీరు ఉంచాల్సిన బ్యారేజీలో 10 టీఎంసీలు ఎందుకు నిల్వ చేశారని
- ఎన్‌డీఎస్ఏ నివేదిక ఆధారంగా చర్యలు తీసుకుంటున్నామని స్పష్టం
- నిపుణుల సాయంతో మరమ్మతులు పూర్తి చేస్తామన్న మంత్రి
- రైతులకు నీరు అందించేందుకు అన్ని అవకాశాలను పరిశీలిస్తామని హామీ

2

## హైడ్రాపై కేటీఆర్ వ్యాఖ్యలు హాస్యాస్పదం



- బంగాళాఖాతంలో మునిగిపోయిన వాళ్లే మాట్లాడుతున్నారు: తుమ్మల
- హైడ్రాపై బీఆర్ఎస్ విమర్శలకు మంత్రి తుమ్మల కౌంటర్
- బంగాళాఖాతంలో మునిగిపోయిన వాళ్లే హైడ్రాను అందులో వేస్తామంటున్నారు' అంటూ ఎద్దేవా
- ఎల్‌నినో ప్రభావంపై రైతులకు అవగాహన కల్పిస్తున్నామని వెల్లడి
- ప్రత్యామ్నాయ పంటల సాగుపై ప్రభుత్వం దృష్టి సారించిందన్న మంత్రి

2

## పేపర్ లీక్‌లపై ఉక్కుపాదం..

యాంటీ పేపర్ లీక్ బిల్లుకు లోక్‌సభ ఆమోదం



- పరీక్షల అక్రమాలపై కేంద్రం కఠిన చర్యలు
- విపక్షాల సవరణలు తిరస్కరణ
- గరిష్ఠంగా 10 ఏళ్ల జైలు శిక్ష
- భారీ జరిమానాలతో కొత్త నిబంధనలు
- నీట్ సహా పేపర్ లీక్‌ల నేపథ్యంలో బిల్లు

2

**న్యూఢిల్లీ, వెలుతురు, జూలై 29:**

దేశవ్యాప్తంగా ప్రభుత్వ నియామక, ప్రవేశ పరీక్షల్లో వరుసగా వెలుగుచూసిన ప్రశ్నాపత్రాల లీకేజీలను అరికట్టేందుకు కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన పబ్లిక్ ఎగ్జామినేషన్స్ (ప్రివెన్షన్ ఆఫ్ అన్‌ఫెయిర్ మీన్స్) సవరణ బిల్లు–2026కు లోక్‌సభ ఆమోదం తెలిపింది.

## ఎమర్జెన్సీ సమయంలో నన్ను కూడా అరెస్ట్ చేశారు

- పార్లమెంటులో కేంద్రమంత్రి జేపీ నడ్డా
- విద్యార్థుల నిరసనపై రాజ్యసభలో దుమారం.. ఖర్గే నడ్డా మధ్య వాగ్వాదం



2

- లాఠీఛార్జిపై కేంద్రాన్ని నిలదీసిన ఖర్గే
- తాను కూడా ఎన్నోసార్లు అరెస్టయ్యానన్న నడ్డా
- ఎమర్జెన్సీ రోజులను గుర్తు చేసిన మంత్రి
- చట్టం ప్రకారమే పోలీసులు వ్యవహరించారన్న కేంద్రం
- సీపీఎం ఆరోపణలను ఖండించిన నడ్డా
- యాంటీ పేపర్ లీక్ బిల్లుపై రిజిజు విమర్శలు

# తెలంగాణకు భారీ వర్ష హెచ్చరిక...

(మొదటి పేజీ తరువాయి)

రాష్ట్రంలోని మిగతా జిల్లాల్లో కూడా తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది. హైదరాబాద్ నగరంలో ఆకాశం మేఘావృతంగా ఉండటంతో పాటు ఒకటి, రెండు సందర్భాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షం కురిసే అవకాశం ఉందని వెల్లడించింది.భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, లోతట్టు ప్రాంతాల ప్రజలు అవసరమైన జాగ్రత్తలు తీసుకోవాలని వాతావరణ శాఖ సూచించింది. అలాగే ఉరుములు, మెరుపుల సమయంలో చెట్ల కింద నిలబడవద్దని, అత్యవసరమైతే తప్ప ప్రయాణాలు చేయవద్దని అధికారులు హెచ్చరించారు.

# పేపర్ లీక్‌లపై ఉక్కుపాదం..

(మొదటి పేజీ తరువాయి)

బిల్లుపై జరిగిన చర్చలో విపక్షాలు పలు సవరణలు ప్రతిపాదించినప్పటికీ, అవి సభలో వీగిపోయాయి. అనంతరం బిల్లును లోక్‌సభ ఆమోదించింది.

### ఈ బిల్లు ఎందుకు తీసుకొచ్చారు?

గత కొన్నేళ్లుగా దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్న పలు కీలక పోటీ పరీక్షల్లో ప్రశ్నాపత్రాల లీకేజీలు తీవ్ర ఆందోళనకు దారితీశాయి. ముఖ్యంగా నీట్ , యూజీసీ-నెట్, వివిధ ప్రభుత్వ ఉద్యోగ నియామక పరీక్షలు, రాష్ట్ర స్థాయి పోటీ పరీక్షల్లో పేపర్ లీక్ ఘటనలు వెలుగుచూడడంతో లక్షలాది మంది అభ్యర్థులు నష్టపోయారు. పరీక్షలు రద్దు చేయడం, మళ్లీ నిర్వహించడం వల్ల విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఈ నేపథ్యంలో 2024లో తీసుకొచ్చిన చట్టాన్ని మరింత కఠినతరం చేస్తూ కేంద్రం సవరణ బిల్లును ప్రవేశపెట్టింది.

### బిల్లులోని ప్రధాన నిబంధనలు

సవరణ బిల్లు ప్రకారం ప్రశ్నాపత్రాల లీకేజీలు, పరీక్షల్లో అక్రమాలకు పాల్పడిన వ్యక్తులకు కనీసం ఐదేళ్ల నుంచి గరిష్ఠంగా పదేళ్ల వరకు జైలు శిక్ష విధించవచ్చు. ప్రస్తుతం ఉన్న గరిష్ఠ రూ.10 లక్షల జరిమానాను రూ.50 లక్షలకు పెంచాలని ప్రతిపాదించారు.

పరీక్షల నిర్వహణలో భాగమైన సేవల సంస్థలు లేదా ఏజెన్సీలు అక్రమాలకు పాల్పడితే వాటిపై రూ.5 కోట్ల వరకు జరిమానా విధించే అవకాశం కల్పించారు. అలాగే అలాంటి సంస్థలను ఎనిమిదేళ్ల పాటు ప్రభుత్వ పరీక్షల నిర్వహణ నుంచి అనర్హులుగా ప్రకటించే నిబంధనను చేర్చారు. సంస్థల యాజమాన్య బాధ్యులపై కూడా కఠిన శిక్షలు అమలు చేయనున్నారు.

### వేగంగా విచారణ.. ప్రత్యేక కోర్టులు

పేపర్ లీక్ కేసుల దర్యాప్తు త్వరగా పూర్తయ్యేలా ప్రత్యేక దర్యాప్తు వ్యవస్థ ఏర్పాటు చేయడంతో పాటు, విచారణ కోసం స్పెషల్ ఫాస్ట్‌ట్రాక్ కోర్టులు, ప్రత్యేక పబ్లిక్ ప్రాసిక్యూటర్లను నియమించే అవకాశం బిల్లులో కల్పించారు. అప్పీళ్లను కూడా నిర్దిష్ట గడువులో పరిష్కరించేలా నిబంధనలు రూపొందించారు.

### ప్రభుత్వం ఏమంది?

బిల్లును ప్రవేశపెట్టిన కేంద్ర మంత్రి జితేంద్ర సింగ్ మాట్లాడుతూ.. విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటమాడే పేపర్ లీక్ ముఠాలను పూర్తిగా అరికట్టడమే ఈ చట్టం లక్ష్యమన్నారు. పరీక్షలపై ప్రజల్లో విశ్వాసాన్ని పునరుద్ధరించేందుకు, సంఘటిత అక్రమాలను కఠినంగా అణిచివేయడానికి ఈ సవరణలు తీసుకొచ్చామని చెప్పారు.

### విపక్షాల అభ్యంతరాలు

బిల్లుపై చర్చ సందర్భంగా విపక్షాలు విద్యార్థుల ఆందోళనలు, నీట్ పేపర్ లీక్ వంటి ఘటనలపై ప్రభుత్వం బాధ్యత వహించాలని డిమాండ్ చేశాయి. కేవలం శిక్షలు పెంచడం సరిపోదని, పరీక్షల నిర్వహణలో సంస్కరణలు, పారదర్శకత, బాధ్యులపై తక్షణ చర్యలు కూడా అవసరమని పేర్కొన్నాయి. అయితే వారి సవరణలను సభ తిరస్కరించింది.

# హైడ్రాపై కేటీఆర్ వ్యాఖ్యలు హాస్యాస్పదం

- **గాంధీభవన్ ప్రజలకు సమస్యల పరిష్కార వేదికగా మారిందని వ్యాఖ్య**

**హైదరాబాద్, వెలుతురు, జూలై 29:**

హైడ్రాపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ చేసిన వ్యాఖ్యలకు రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఘాటుగా స్పందించారు. బంగాళాఖాతంలో మునిగిపోయిన వారే హైడ్రాను కూడా అందులో వేస్తామని మాట్లాడటం హాస్యాస్పదంగా ఉందని విమర్శించారు. అలాగే రాష్ట్రంలో నెలకొన్న ఎల్‌నినో పరిస్థితులు, రైతులకు ప్రత్యామ్నాయ పంటలపై అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు.మీడియాతో మాట్లాడిన తుమ్మల నాగేశ్వరరావు.. వర్షాకాలం ప్రారంభమైనప్పటికీ రాష్ట్రంలో ఇప్పటికీ 30 శాతం వర్షపాతం లోటు ఉందన్నారు. గతంలో ఎన్నడూ చూడని విధంగా ఎల్‌నినో ప్రభావం కనిపిస్తోందని, ఆగస్టు, సెప్టెంబర్, అక్టోబర్ నెలల్లో కూడా దీని ప్రభావం కొనసాగే అవకాశం ఉందని చెప్పారు. ఈ పరిస్థితులపై గ్రామగ్రామాన రైతులకు అవగాహన కల్పిస్తున్నామని, మెట్ట పంటలతో పాటు ఆయిల్‌పామ్ వంటి ప్రత్యామ్నాయ పంటల సాగుపై రైతులు ఎక్కువగా మొగ్గు చూపుతున్నారని వెల్లడించారు.గాంధీభవన్‌లో నిర్వహిస్తున్న ప్రజా వినతుల కార్యక్రమంపైనా మంత్రి స్పందించారు. గాంధీభవన్‌ను ప్రజలు దేవాలయంగా భావించి తమ సమస్యలు చెప్పుకునేందుకు వస్తున్నారని అన్నారు. ప్రజల నుంచి అందుతున్న ఫిర్యాదులను సంబంధిత అధికారులకు పంపించి పరిష్కారానికి చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు.ప్రజలతో నేరుగా ముఖాముఖి నిర్వహించే కార్యక్రమాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిందని తుమ్మల పేర్కొన్నారు. పేద, మధ్యతరగతి ప్రజలు తమ సమస్యలు పరిష్కారమవుతాయనే నమ్మకంతో గాంధీభవన్‌కు వస్తున్నారని, ప్రభుత్వం ప్రజా సమస్యల పరిష్కారానికి కట్టుబడి ఉందని స్పష్టం చేశారు.

# సర్’ ప్రక్రియ వేగవంతం చేయండి

- **ఓటు హక్కు పరిరక్షణే లక్ష్యమన్న కాంగ్రెస్**
- **పార్టీ-ప్రభుత్వ సమన్వయంపై సమీక్ష**

**న్యూఢిల్లీ, వెలుతురు, జూలై 29:**

ఢిల్లీలోని ఇందిరా భవన్‌లో బుధవారం జరిగిన తెలంగాణ కోఆర్డినేషన్ కమిటీ సమావేశంలో ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్/సర్) ప్రక్రియ, పార్టీ-ప్రభుత్వ సమన్వయం, రానున్న ఎన్నికలపై విస్తృతంగా చర్చించారు. ఈ సమావేశంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్, మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, సీతక్క, దామోదర రాజనర్సింహ తదితరులు పాల్గొన్నారు. ఏఐసీసీ తెలంగాణ ఇన్‌చార్జ్ మీనాక్షి నటరాజన్ అధ్యక్షతన సమావేశం జరిగింది.సమావేశం అనంతరం ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మాట్లాడుతూ.. ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియను కాంగ్రెస్ బూత్ లెవల్ ఏజెంట్లు (బీఎల్ ఏలు) మరింత వేగవంతం చేయాలని ఆదేశించారు. ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు మరింత చేరువ చేసేందుకు ప్రత్యేక యాక్షన్ ప్లాన్ రూపొందిస్తున్నట్లు తెలిపారు. రానున్న గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి జిల్లా ఇన్‌చార్జులు, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులతో చర్చించి ముగ్గురు సభ్యులతో ప్యానల్ ఏర్పాటు చేసి నివేదిక సమర్పించాలని సూచించారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు ఉండేలా చర్యలు తీసుకోవాలని చెప్పారు. బీఎల్ఏలు సమర్థంగా పనిచేస్తున్నారని వారిని అభినందించారు.టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ.. రాష్ట్రవ్యాప్తంగా 36 వేల మంది బీఎల్ఏలను నియమించామని తెలిపారు. ప్రస్తుతం 50 నుంచి 60 శాతం వరకు ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియ పూర్తైందని, మరో రెండు మూడు రోజుల్లో వంద శాతం పూర్తి చేస్తామని చెప్పారు. అర్హులైన ఓటర్ల ఓటు హక్కును కాపాడటమే కాంగ్రెస్ లక్ష్యమని స్పష్టం చేశారు.ప్రస్తుతం జరుగుతున్న ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియ దురుద్దేశంతో సాగుతోందని మహేశ్ కుమార్ గౌడ్ ఆరోపించారు. ఓటర్ల పేర్లు తొలగిపోకుండా కాపాడటమే తమ ప్రధాన ఉద్దేశమని చెప్పారు. పార్టీ సంస్థాగత బలోపేతం, పార్టీ-ప్రభుత్వ సమన్వయం, ప్రజలకు ప్రభుత్వ కార్యక్రమాలను మరింత సమర్థంగా చేరవేయడంపై సమావేశంలో విస్తృతంగా చర్చించినట్లు వెల్లడించారు.ఈ సమావేశంలో రానున్న స్థానిక సంస్థల ఎన్నికలు, సంస్థాగత బలోపేతం, ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు, పార్టీ కార్యాచరణ, రాష్ట్రంలోని తాజా రాజకీయ పరిస్థితులపై కూడా కాంగ్రెస్ నాయకత్వం సమీక్ష నిర్వహించినట్లు పార్టీ వర్గాలు తెలిపాయి.

# కాళేశ్వరంపై కేటీఆర్ వ్యాఖ్యలు సిగ్గుచేటు..

- **ఢిల్లీలో మీడియాతో మాట్లాడిన ఉత్తమ్ కుమార్ రెడ్డి**

**న్యూఢిల్లీ, వెలుతురు, జూలై 29:**

కాళేశ్వరం ప్రాజెక్టుపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మాట్లాడటం సిగ్గుచేటని రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి విమర్శించారు. కాళేశ్వరం ప్రాజెక్టులో నాణ్యత లోపాల కారణంగానే ప్రస్తుతం సమస్యలు తలెత్తాయని ఆయన ఆరోపించారు. ప్రాజెక్టును సక్రమంగా నిర్మించి ఉంటే ఇలాంటి పరిస్థితి వచ్చేది కాదని అన్నారు.ఢిల్లీలో మీడియాతో మాట్లాడిన ఉత్తమ్ కుమార్ రెడ్డి.. బ్యారేజీలో 2 నుంచి 3 టీఎంసీల నీరు మాత్రమే నిల్వ చేయాల్సి ఉండగా, 10 టీఎంసీల వరకు ఎందుకు నిల్వ చేశారని ప్రశ్నించారు. ఈ అంశంపై గత పాలకులు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.కాళేశ్వరం ప్రాజెక్టుపై నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ (ఎన్‌డీఎస్ఏ) నివేదిక ఆధారంగా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని మంత్రి తెలిపారు. నిపుణుల సలహాలు తీసుకుని వీలైనంత త్వరగా బ్యారేజీ మరమ్మతు పనులను పూర్తి చేస్తామని చెప్పారు.రైతులకు సాగునీరు అందించేందుకు ప్రభుత్వం అందుబాటులో ఉన్న అన్ని అవకాశాలను వినియోగిస్తుందని ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు. ప్రాజెక్టు మరమ్మతులతో పాటు నీటి నిర్వహణపైనా ప్రత్యేక దృష్టి సారిస్తున్నామని తెలిపారు.

# ప్రధానమంత్రి అపాయింట్‌మెంట్ కోరిన...

(మొదటి పేజీ తరువాయి)

తెలంగాణకు కేంద్రం నిర్దేశించిన 1.45 లక్షల హెక్టార్ల లక్ష్యానికి గాను ఇప్పటికే 0.98 లక్షల హెక్టార్లలో ఆయిల్‌పామ్ సాగు చేపట్టి దేశంలోనే అగ్రస్థానంలో నిలిచిందని వివరించారు. అయితే, కనీస హామీ ధర (MGP), దిగుమతి సుంకాల స్థిర విధానం, నాణ్యమైన మొలకల లభ్యత, NMEO-OP కింద ఆర్థిక సహాయాలు వంటి అంశాల్లో విధానపరమైన నిర్ణయాలు అవసరమని మంత్రి పేర్కొన్నారు. రైతులకు స్థిరమైన విధాన భరోసా కల్పిస్తేనే ఆయిల్‌పామ్ సాగు విస్తరణ వేగవంతమై, దేశం వంటనూనెల దిగుమతులపై ఆధారపడే పరిస్థితి తగ్గుతుందని తెలిపారు. ఈ నేపథ్యంలో పార్లమెంట్ సమావేశాలలోనే దక్షిణాది రాష్ట్రాల వ్యవసాయ మంత్రులతో కూడిన బృందానికి ప్రధానమంత్రిని కలిసే అవకాశం కల్పించాలని మంత్రి విజ్ఞప్తి చేశారు.

ఈ సమావేశం ద్వారా రాష్ట్రాల ఉమ్మడి సమస్యలను, రైతుల అభిప్రాయాలను, ఆయిల్‌పామ్ రంగ అభివృద్ధికి అవసరమైన విధాన సూచనలను కేంద్ర ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా.. కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ కూడా మంత్రి లేఖ రాశారు. ప్రధాన మంత్రితో సమావేశం ఏర్పాటు చేయడంలో సహకరించాలని లేఖద్వారా కోరారు. దక్షిణాది రాష్ట్రాల వ్యవసాయ మంత్రులతో జరిగే ఈ సమావేశం ఆయిల్‌పామ్ రంగాన్ని మరింత బలోపేతం చేయడంతో పాటు రైతుల ఆదాయాన్ని పెంచేందుకు దోహదపడుతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.

# ఎమర్జెన్సీ సమయంలో నన్ను కూడా అరెస్ట్ చేశారు

**న్యూఢిల్లీ, వెలుతురు, జూలై 29:**

ఢిల్లీలో విద్యార్థుల నిరసనపై పోలీసులు లాఠీఛార్జి చేయడాన్ని కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే రాజ్యసభలో తీవ్రంగా తప్పుబట్టారు. నిరసన తెలిపిన విద్యార్థులపై బలప్రయోగం చేయడం సరికాదని పేర్కొన్న ఆయన.. ఈ ఘటనకు బాధ్యులైన అధికారులపై చర్యలు తీసుకోవాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.దీనికి స్పందించిన కేంద్ర ఆరోగ్య మంత్రి, బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా.. తాను విద్యార్థి నాయకుడిగా ఉన్న సమయంలో ఎన్నోసార్లు అరెస్టయ్యానని తెలిపారు. కాంగ్రెస్ పాలనలో ఎమర్జెన్సీ అమల్లో ఉన్న సమయంలో పోలీసులు తనను తరగతి గదిలోనే అరెస్టు చేశారని గుర్తు చేశారు. సామాజిక ఉద్యమాల్లో పాల్గొనే విద్యార్థులు ఇలాంటి పరిస్థితులను ఎదుర్కోవాల్సి వస్తుందని పేర్కొన్నారు. శాంతిభద్రతల పరిరక్షణ, ఆందోళనకారులను అదుపు చేయడం కోసం పోలీసులు చట్ట ప్రకారమే వ్యవహరించారని స్పష్టం చేశారు.ఈ ఘటనను ప్రతిపక్షాలు రాజకీయంగా ఉపయోగించుకోవాలని చూస్తున్నాయని నడ్డా విమర్శించారు. ఎస్‌జేపీకి మద్దతుగా నిరసనల్లో పాల్గొన్నందుకు పోలీసులు సీపీఎం కార్యాలయంపై దాడి చేశారని ఆ పార్టీ ఎంపీలు చేసిన ఆరోపణలను ఆయన ఖండించారు. దీంతో రాజ్యసభలో కొంతసేపు గందరగోళం నెలకొంది.ఇదే సమయంలో యాంటీ పేపర్ లీక్ బిల్లుపై లోక్‌సభలో జరుగుతున్న చర్చను ప్రతిపక్షాలు అడ్డుకుంటున్నాయని పార్లమెంటరీ వ్యవహారాల శాఖ మంత్రి కిరణ్ రిజిజు ఆరోపించారు. చర్చ మధ్యలో సంబంధం లేని అంశాలను ప్రస్తావిస్తూ అసలు విషయాన్ని పక్కదారి పట్టిస్తున్నారని విమర్శించారు.విద్యార్థుల సంక్షేమం, పరీక్షల పారదర్శకతను కాపాడేందుకే యాంటీ పేపర్ లీక్ బిల్లును తీసుకొచ్చామని రిజిజు తెలిపారు. పరీక్షల నిర్వహణపై ప్రతిపక్షాలకు సూచనలు ఉంటే స్వాగతిస్తామని, అయితే సభలో సభ్యులు మర్యాదపూర్వకమైన భాషను ఉపయోగించాలని సూచించారు.

# ప్రమాదంలో సింగరేణి అస్తిత్వం

- **వేలం ప్రక్రియ నుంచి టీఎస్ జెన్‌కోను తప్పించాలని డిమాండ్**

**హైదరాబాద్, వెలుతురు, జూలై 29:**

తెలంగాణకు తలమానికమైన సింగరేణి సంస్థ అస్తిత్వాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, కేంద్ర మంత్రి జి. కిషన్‌రెడ్డి చర్యలు ప్రమాదంలోకి నెడుతున్నాయని టీఆర్ఎస్ అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత ఆరోపించారు. మణుగూరు పీకేవోసీపీ బొగ్గు బ్లాక్‌ను వేలం ద్వారా కేటాయించే ప్రక్రియను తప్పుబడుతూ, వేలం నిర్వహించే బదులు నేరుగా సింగరేణి సంస్థకే బొగ్గు బ్లాకులను కేటాయించాలని కేంద్ర ప్రభుత్వాన్ని ఆమె డిమాండ్ చేశారు.సింగరేణికి నేరుగా బొగ్గు బ్లాకులు కేటాయించాలన్న డిమాండ్‌ను కేంద్ర ప్రభుత్వం పట్టించుకోకుండా మణుగూరు పీకేవోసీపీ బొగ్గు బ్లాక్‌కు వేలం నిర్వహించడం ద్వారా సంస్థ భవిష్యత్తును ప్రశ్నార్థకంగా మారుస్తోందని కవిత విమర్శించారు.సింగరేణి కూడా వేలంలో పాల్గొంటుందని ప్రకటించినప్పటికీ, మరోవైపు రాష్ట్ర ప్రభుత్వం కుట్రపూరితంగా టీఎస్ జెన్‌కోను కూడా వేలంలో పాల్గొనేలా ప్రయత్నాలు చేస్తోందని ఆమె ఆరోపించారు. బొగ్గు తవ్వకాల్లో వందల ఏళ్ల అనుభవం ఉన్న సింగరేణి సంస్థకు పోటీగా ఎలాంటి అనుభవం లేని టీఎస్ జెన్‌కోను బరిలోకి దింపడం వెనుక ఉన్న ఉద్దేశం ఏమిటో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రజలకు వివరించాలని డిమాండ్ చేశారు.జెన్‌కో పేరుతో బొగ్గు బ్లాకులను దక్కించుకుని, అనంతరం అనుభవం లేదనే పేరుతో వాటిని ప్రైవేటు సంస్థలకు అప్పగించే కుట్రకు ప్రభుత్వం తెరతీసిందని కవిత ఆరోపించారు.

కేంద్ర మంత్రి జి. కిషన్‌రెడ్డిని ఉద్దేశించి మాట్లాడుతూ.. సింగరేణి అభివృద్ధిపై నిజంగా చిత్తశుద్ధి ఉంటే బొగ్గు బ్లాకులను వేలం ద్వారా కాకుండా నేరుగా సింగరేణికే కేటాయించాలని కోరారు. అలాగే రాష్ట్ర ప్రభుత్వం టీఎస్ జెన్‌కోను వేలం ప్రక్రియ నుంచి తప్పించాలని ఆమె డిమాండ్ చేశారు.

# ఆర్ఎస్ఎస్ వల్లే విద్యావ్యవస్థ నాశనం

- **ఆ సంస్థకు చెందిన వాళ్లకే కీలక పదవులు: లోక్ సభలో రాహుల్ గాంధీ**
- **అందుకే విద్యను ప్రైవేటుపరం చేస్తున్నారు**
- **లోక్‌సభలో రాహుల్ గాంధీ వ్యాఖ్యల దుమారం**
- **అమిత్ షా, ఆర్ఎస్ఎస్‌పై తీవ్ర ఆరోపణలు**
- **విద్యార్థుల ఆందోళనపై కేంద్ర ప్రభుత్వాన్ని టార్గెట్ చేసిన విపక్ష నేత**
- **ఆర్ఎస్ఎస్‌నే విద్యార్థులకు అసలైన శత్రువంటూ రాహుల్ వ్యాఖ్యలు**
- **విద్యార్థులపై పోలీసుల చర్యలకు అమిత్ షా ఆదేశాలేనని ఆరోపణ**
- **అభ్యంతరకర పదజాలంపై భాజపా సభ్యుల తీవ్ర నిరసన**

**న్యూఢిల్లీ, వెలుతురు, జూలై 29:**

లోక్‌సభలో విపక్ష నేత, కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ చేసిన వ్యాఖ్యలు తీవ్ర రాజకీయ దుమారానికి దారితీశాయి. పబ్లిక్ ఎగ్జామినేషన్స్‌లో అక్రమాల నిరోధానికి కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన యాంటీ-పేపర్ లీక్ బిల్లుపై జరిగిన చర్చలో పాల్గొన్న ఆయన.. విద్యార్థుల ఆందోళనల అంశాన్ని ప్రస్తావిస్తూ ఆర్ఎస్ఎస్, కేంద్ర హోంమంత్రి అమిత్ షాపై తీవ్ర ఆరోపణలు చేశారు. ఈ సందర్భంగా రాహుల్ ఉపయోగించిన ఓ పదంపై భాజపా సభ్యులు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేయడంతో సభలో వాగ్వాదం చోటుచేసుకుంది.విద్యార్థుల ఆందోళనను దేశ ప్రజలు అర్థం చేసుకున్నారని, వారి ఆవేదనను అన్ని రాజకీయ పార్టీలు గౌరవించాయని రాహుల్ గాంధీ అన్నారు. పేపర్ లీక్ ఘటనలతో తీవ్ర నిరాశకు గురైన విద్యార్థులు చివరకు ఢిల్లీలో శాంతియుత నిరసనకు దిగారని చెప్పారు. అయితే వారిని రెచ్చగొట్టేలా పోలీసులు వ్యవహరించారని ఆరోపించారు. ఆందోళనలో పాల్గొన్న విద్యార్థులతో తాను మాట్లాడానని, ప్రభుత్వంలో ఉన్నవారు తమ బాధను పట్టించుకోవడం లేదని వారు చెప్పారని వెల్లడించారు.విద్యా వ్యవస్థపై కూడా రాహుల్ గాంధీ విమర్శలు గుప్పించారు. చదువు ప్రస్తుతం



ఖరీదైన వ్యాపారంగా మారిందని, విద్యార్థుల చదువుల కోసం తల్లిదండ్రులు లక్షల రూపాయలు ఖర్చు చేస్తున్నారని అన్నారు. విద్యావ్యవస్థలో ప్రైవేటీకరణ పెరిగిపోయిందని ఆరోపించారు. ఈ వ్యవస్థను ఆర్ఎస్ఎస్ నడిపిస్తోందని, కేంద్ర మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ కేవలం ప్రతీక మాత్రమేనని వ్యాఖ్యానించారు. విద్యార్థులకు అసలైన శత్రువు ఆర్ఎస్ఎస్‌నేనని ఆరోపిస్తూ, విశ్వవిద్యాలయాల్లో కూడా ఆర్ఎస్ఎస్‌కు చెందిన వారినే వైస్ ఛాన్సలర్లుగా నియమిస్తున్నారని అన్నారు.విద్యార్థులపై పోలీసుల చర్యలను ప్రస్తావిస్తూ కేంద్ర హోంమంత్రి అమిత్ షాపై కూడా రాహుల్ తీవ్ర ఆరోపణలు చేశారు. శాంతియుతంగా ఆందోళన చేస్తున్న విద్యార్థులపై పెల్లెట్ గన్స్ ఎందుకు ప్రయోగించారని ప్రశ్నించారు. ఆందోళనకారులను అణచివేయాలని అమిత్ షా ఆదేశించారని ఆరోపిస్తూ, ఈ అంశంపై సభకు వచ్చి సమాధానం చెప్పే ధైర్యం హోంమంత్రికి లేదని విమర్శించారు.రాహుల్ గాంధీ వ్యాఖ్యలపై భాజపా సభ్యులు తీవ్రంగా అభ్యంతరం వ్యక్తం చేశారు. విద్యార్థుల పేరుతో అధికార పక్ష సభ్యులను అవమానించేలా మాట్లాడారని ఆరోపించారు. ముఖ్యంగా అమిత్ షాపై చేసిన ఆరోపణలకు ఆధారాలు ఏమిటని ప్రశ్నించారు. కేంద్ర మంత్రి కిరణ్ రిజిజు స్పందిస్తూ.. అమిత్ షా పేరును ప్రస్తావిస్తూ ఆధారాలు లేకుండా ఆరోపణలు చేయడం సరికాదన్నారు. రాహుల్ తన వ్యాఖ్యలను వెనక్కి తీసుకుని హోంమంత్రికి క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.అధికార, విపక్ష సభ్యుల మధ్య వాగ్వాదం కొనసాగడంతో సభలో కొద్దిసేపు గందరగోళం నెలకొంది. అనంతరం స్పీకర్ జోక్యం చేసుకుని, అభ్యంతరకరంగా భావించిన కొన్ని వ్యాఖ్యలను సభా రికార్డుల నుంచి తొలగించినట్లు ప్రకటించారు.

# కంగనా రనౌత్ తన వ్యాఖ్యలను వెంటనే వెనక్కి తీసుకుని దేశ ప్రజలకు క్షమాపణ చెప్పాలి

హైదరాబాద్ వెలుతురు జూలై 29:

భారతీయ జనతా పార్టీ ఎంపీ కంగనా రనౌత్ ఇటీవల విద్యార్థులు, మహిళలు, నిరసనకారులపై చేసిన వ్యాఖ్యలను తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ (టీపీసీసీ) ప్రధాన కార్యదర్శి పి. ప్రసన్న కుమార్ శర్మ తీవ్రంగా ఖండించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రజాస్వామ్యంలో ప్రతి పౌరుడికి తమ అభిప్రాయాన్ని వ్యక్తీకరించే హక్కు ఉందని, నిరసనల్లో పాల్గొనే మహిళలను, యువతను అవమానించేలా మాట్లాడడం ఏమాత్రం సమంజసం కాదన్నారు. ఒక ప్రజాప్రతినిధి తన పదవికి తగిన సంయమనం, బాధ్యతతో వ్యవహ రించాల్సి ఉండగా, అలాంటి పదజాలాన్ని ఉపయో గించడం దురదృష్టకరమని పేర్కొన్నారు.సినీ రంగంలో నటిగా ఎన్నో విభిన్న పాత్రలు పోషించిన కంగనా రనౌత్, ఇతరుల వ్యక్తిగత గౌరవాన్ని దెబ్బతీసే వ్యాఖ్యలు చేయడం తగదన్నారు. ప్రజా జీవితంలో ఉన్నవారు మాటల విషయంలో మరింత బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు.విద్య కోసం, ఉద్యోగాల కోసం, తమ హక్కుల కోసం పోరాడుతున్న విద్యార్థులు, యువత, మహిళలను కించపరిచే వ్యాఖ్యలు చేయడం దేశ భవిష్యత్ తరాలను అవమానించడమేనని ఆయన అన్నారు. ఇటువంటి వ్యాఖ్యలు ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధమని పేర్కొన్నారు.అసభ్యత, సంస్కారం, నైతిక విలువల గురించి ఉపన్యాసాలు ఇవ్వడానికి ముందు, ప్రజాప్రతినిధులు తమ ప్రవర్తనను ఒకసారి పరిశీలించు కోవాలని ఆయన సూచించారు. ప్రజలను రెచ్చగొట్టే లేదా అవమానించే వ్యాఖ్యలు సమాజంలో విద్వేషాన్ని పెంచుతాయని హెచ్చరించారు.కంగనా రనౌత్ తన వ్యాఖ్యలను వెంటనే వెనక్కి తీసుకుని దేశ ప్రజలకు, ముఖ్యంగా మహిళలు మరియు విద్యార్థులకు బహిరంగ క్షమాపణ చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. భవిష్యత్తులో ఇటువంటి వ్యాఖ్యలు పునరావృతం కాకుండా బాధ్యతాయుతంగా వ్యవహరించాలని కోరారు.అదేవిధంగా, ఆర్ఎస్ఎస్ సిద్ధాంతకర్తగా పేర్కొనబడే టీజీ మోహన్‌దాస్ చేసినట్లు ప్రచారంలో ఉన్న మహిళలు, అత్యాచార బాధితులు, నిరసనకా రులపై వివాదాస్పద వ్యాఖ్యలను కూడా పి. ప్రసన్న కుమార్ శర్మ తీవ్రంగా ఖండించారు. మహిళల గౌరవాన్ని దెబ్బతీసేలా, అత్యాచారం వంటి అత్యంత సున్నితమైన అంశాలపై నిర్లక్ష్యంగా వ్యాఖ్యానించడం పూర్తిగా ఖండనీయమన్నారు.ఇలాంటి వ్యాఖ్యలు భారతీయ సంస్కృతికి, సనాతన విలువలకు, మహిళల గౌరవానికి విరుద్ధమని ఆయన పేర్కొన్నారు. మహిళల పట్ల అవమానకరమైన వ్యాఖ్యలు చేసే వారిపై సంబంధిత సంస్థలు తగిన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.ఆర్ఎస్ఎస్ ఆ వ్యాఖ్యలు వ్యక్తిగత అభిప్రాయాలేనని చెప్పడం సరిపోదని, ప్రజా జీవితంలో ఉన్న వ్యక్తులు చేసిన వ్యాఖ్యలపై స్పష్టమైన, కఠినమైన వైఖరి అవలంబించాలని అన్నారు. మహిళల గౌరవాన్ని కించపరిచే ఏ వ్యాఖ్యనైనా సమాజం అంగీ కరించదని స్పష్టం చేశారు.భారతీయ జనతా పార్టీ మరియు ఆర్ఎస్ఎస్ నాయకత్వం ఈ అంశంపై దేశ ప్రజలకు స్పష్టమైన వివరణ ఇవ్వడంతో పాటు, మహిళల మనోభావాలను దెబ్బతీసిన వ్యాఖ్యలపై బహిరంగ క్షమాపణ చెప్పాలని టీపీసీసీ ప్రధాన కార్యదర్శి పి. ప్రసన్న కుమార్ శర్మ డిమాండ్ చేశారు.



టీపీసీసీ ప్రధాన కార్యదర్శి
పి. ప్రసన్న కుమార్ శర్మ

# ఎల్ నినో ప్రభావంతో వర్షాలు తక్కువ పడే అవకాశం ఉంది

**వ్యవసాయం బోరు బావుల పైనే ఆధార పడాల్సి వస్తుంది**
**నీటి సమస్య కరెంటు సమస్య రాబోతుంది**
**కరెంటు జీవనంలో భాగమైంది. కరెంట్ కే మొదటి ప్రాధాన్యత**
**పని వాతావరణం కల్పించే బాధ్యత నాది**
**పనిచేసే బాధ్యత మీది**
**బాధ్యతతో పనిచేసేటట్లయితే ఉండండి**
**లేదంటే రాజీనామా చేసి వెళ్లిపోండి**
**లో వోల్టేజి సమస్య పై ట్రాన్స్కో సిఎండి కృష్ణ భాస్కర్ కి ఫోన్**
**విద్యుత్ శాఖ సమీక్షలో కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి**



మునుగోడు వెలుతురు జూలై 29:

ఎల్ నినో ప్రభావంతో వాతావరణం లో కీలకమైన మార్పులు చోటు చేసుకుంటున్నాయని దీని ప్రభావంతో వర్షాలు తక్కువ పడే అవకాశం ఉన్న నేపథ్యంలో మునుగోడు నియోజకవర్గ వ్యాప్తంగా కేవలం బోరుబావుల పైన వ్యవసాయం ఆధారపడి ఉందని ఆ బోరుబావులకు విద్యుత్ సక్రమంగా అందిస్తూ ఎటువంటి సమస్య లేకుండా చూడాలని విద్యుత్ శాఖ అధికారులు ఆదేశించారు మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి మునుగోడు లోని క్యాంపు కార్యాలయంలో నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న విద్యుత్ సమస్యలపై యాదాద్రి భువనగిరి జిల్లా నల్గొండ జిల్లా విద్యుత్ శాఖ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. కరెంట్ అనేది జీవనంలో భాగమైందని కరెంటుకి మొదటి ప్రధానమంత్రి ఇవ్వాలన్నారు.. మునుగోడు నియోజకవర్గాన్ని విద్యుత్ లో రోల్ మోడల్ గా చేయడంలో భాగంగా మొదటగా మండల కేంద్రాలలో ఎటువంటి విద్యుత్ సమస్యలు లేకుండా చేసి, తర్వాత గ్రామాలలోని విద్యుత్ సమస్యల పరిష్కారం, అనంతరం వ్యవసాయ బావుల లైన్స్ ను విడతల వారీగా అభివృద్ధి చేసుకునేలా ప్రణాళికలు సిద్ధం చేయాలన్నారు... మొదటగా అన్ని మండల కేంద్రాలలో గృహాలపై విద్యుత్ తీగలు లేకుండా లైన్స్ షిఫ్ట్ చేసి ఎటువంటి విద్యుత్ సమస్య లేకుండా అంచనాలు రూపొందించాలన్నారు.. పనిచే యాల్సిన బాధ్యత మీదని నిధులు తేవాల్సిన బాధ్యత నేను చూసుకుంటానన్నారు.

**మునుగోడు ఏఈ నరేందర్ ని ఫోన్ లో పరా మర్శించిన ఎమ్మెల్యే**

ఇటీవల సిబ్బంది అధికారుల పని ఒత్తిడి, వేధింపుల వల్ల ఇబ్బంది పడుతూ ఆసుపత్రి పాలైన మునుగోడు మండల ఫోన్లో పరామర్శించారు.. డిపార్ట్మెంట్లో ఏం జరుగుతుందో చూసుకోవాల్సిన బాధ్యత పై స్థాయిలో ఉన్న అధికారులపై ఉందని మందలించారు.. నరేందర్ కు ధైర్యం చెబుతూ వెంటనే విధులకు హాజరుకావాలని నేను నీకు భరోసాగా ఉంటానని హామీ ఇచ్చారు...

లో వోల్టేజి సబ్ స్టేషన్ ల నిర్మాణం పై ట్రాన్స్కో సీఎం డి కృష్ణ భాస్కర్ కి ఫోన్

వర్షభావ పరిస్థితులు నెలకొన్న నేపథ్యంలో బోరుబావుల పైన విపరీతమైన ఒత్తిడి ఉండడంతో మునుగోడు నియోజ కవర్గ వ్యాప్తంగా లోగో సమస్య అధికమవుతుందని అదేవిధంగా నిర్మించాల్సిన మంజూరైన సబ్ స్టేషన్లను త్వరిత గతిన పూర్తి చేసే విధంగా సహకరించాలని ట్రాన్స్కో సీఎండీ కృష్ణ భాస్కర్ కి ఫోన్లో వివరించారు.. సీఎండీ కృష్ణ భాస్కర్ మునుగోడు నియోజకవర్గంలో విద్యుత్ సమస్యల పరిష్కా రానికి హామీ ఇచ్చారు... ఇప్పటివరకు నియోజకవర్గ వ్యాప్తంగా సబ్ స్టేషన్ల పనితీరుపై చర్చించారు... ఇప్పటి వరకు మునుగోడు నియోజకవర్గ వ్యాప్తంగా 31 సబ్స్టేషన్లు పనిచేస్తుండగా... కొత్తగా నిర్మించిన 6 సబ్స్టేషన్లు ఉపయోగం లోకి వచ్చాయి.. మరో 3 సబ్ స్టేషన్లు నిర్మాణం పూర్తి చేసుకుని ప్రారంభానికి సిద్ధంగా ఉండగా..ఇంకో 6 సబ్స్టేషన్లు మంజూరై టెండర్ ప్రాసెస్ లో ఉన్నాయి.. మరో 3 సబ్స్టేషన్లు మంజూరై భూమి కేటాయింపు స్టేజిలో ఉన్నాయి.. వివిధ దశలలో ఉన్న ఈ సబ్ స్టేషన్ లను త్వరితగతిన పూర్తి చేసి ఉపయోగంలోకి తీసుకురావాలన్నారు...


మునుగోడు నియోజకవర్గ వ్యాప్తంగా భద్రతతో కూడిన నాణ్యమైన కరెంటు ని ఇచ్చే విధంగా కరెంట్ అభివృద్ధి పనులు చేయాలన్నారు...

ఈ సమీక్ష సమావేశంలో యాదాద్రి భువనగిరి జిల్లా ఎస్ ఈ. సురేష్, నల్గొండ కన్స్ట్రక్షన్ డిఈ నరసింహ, దేవరకొండ డిఈ బాల్య నాయక్, నల్గొండ డీఈ విద్యాసాగర్, చౌటుప్పల్ డిఇ మల్లికార్జున్, నాంపల్లి మునుగోడు చౌటుప్పల్ ఏడీఈలు, అన్ని మండలాల ఏఈ లతోపాటు నియోజకవర్గ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి సచిన్ పైలట్ గారిని మర్యాదపూర్వకంగా కలిసిన టీపీసీసీ ప్రధాన కార్యదర్శి కొప్పుల ప్రవీణ్ కుమార్

న్యూఢిల్లీ వెలుతురు జూలై 29:

ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి సచిన్ పైలట్ గారిని టీపీసీసీ ప్రధాన కార్యదర్శి కొప్పుల ప్రవీణ్ కుమార్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ సంస్థాగత బలోపేతం, పార్టీ భవిష్యత్ కార్యాచరణ, కార్యకర్తల భాగస్వామ్యం, ప్రజా సమస్యలపై విస్తృతంగా చర్చించారు.పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి మరింత బలంగా తీసుకెళ్లడంతో పాటు, గ్రామస్థాయి నుంచి సంస్థను మరింత పటిష్ఠం చేయడానికి సమష్టిగా కృషి చేయాలని సచిన్ పైలట్ గారు సూచించారు.ఈ భేటీ అనంతరం కొప్పుల ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీ జాతీయ నాయకత్వం మార్గదర్శకత్వంలో తెలంగాణలో పార్టీని మరింత బలోపేతం చేయడానికి అంకితభావంతో పనిచే స్తానని తెలిపారు.



# కరీంనగర్ నగర ప్రజలకు మరింత మెరుగైన ప్రజా రవాణా సేవలు

- **రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ చేతుల మీదుగా కరీంనగర్ పట్టణంలో సిటీ మెట్రో ఎక్స్ ప్రెస్ బస్సుల ప్రారంభం**



కరీంనగర్, వెలుతురు జూలై 29:

కరీంనగర్ నగర ప్రజలకు మరింత సౌకర్యవంతమైన ప్రజా రవాణా సేవలను అందించాలనే లక్ష్యంతో తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ (టీజీఎస్ఆర్టీసీ) ఆధ్వర్యంలో నూతనంగా ప్రవేశపె ట్టనున్న సిటీ బస్సులను నేడు గురువారం రాష్ట్ర రవాణా మరియు బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రారంభించనున్నారు.

పెరుగుతున్న నగర అవసరాలకు అనుగుణంగా ప్రజా రవాణా వ్యవస్థను బలోపేతం చేయడం లక్ష్యంగా విద్యార్థులు, ఉద్యోగులు, మహిళలు, వృద్ధులు తక్కువ ఖర్చుతో సురక్షితంగా ప్రయాణించేందుకు ఈ సిటీ మెట్రో ఎక్స్ ప్రెస్ బస్సులు ఎంతగానో ఉపయోగపడ నున్నాయి . కరీంనగర్–2 డిపో పరిధిలో ఈ సిటీ బస్సులు మొదటిదశలో 3 బస్సులు ప్రారంభించ నున్నారు. క్రింది రూట్లలో నడవనున్నాయి:

కరీంనగర్ – వాగేశ్వరి కాలనీ
కరీంనగర్ – చింతకుంట
కరీంనగర్ – కొత్తపల్లి హవేలీ సిటీ మెట్రో ఎక్స్ ప్రెస్ బస్సులను నడుపనున్నది

ఈ సేవలు అందుబాటులోకి ప్రధాన మార్గాల్లో వస్తుండగా, ప్రజల నుంచి వచ్చే స్పందన ఆధారంగా భవిష్యత్తులో మరిన్ని రూట్లకు సిటీ బస్సు సేవలను విస్త రించనున్నారు.

నగరంలోని విద్యాసంస్థలు, ప్రభుత్వ కార్యాలయాలు, వ్యాపార కేంద్రాలు మరియు నివాస ప్రాంతాలను అనుసంధానించే విధంగా ఈ బస్సుల సేవలు అందుబాటులో ఉండనున్నాయి, తద్వారా ట్రాఫిక్ రద్దీ తగ్గడంతో పాటు ప్రజలకు సౌకర్యవం తమైన ప్రయాణం కలుగుతుంది..

కార్యక్రమంలో ఆర్టీసీ ఎండీ నాగిరెడ్డి, ప్రజా ప్రతినిధులు ,ఆర్టీసీ ఉన్నతాధికారులు పాల్గొన నున్నారు.

# గురు పౌర్ణమి సందర్భంగా పీఠాధిపతుల ఆశీస్సులు పొందిన మాజీ ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ వై. నరోత్తం

జహీరాబాద్ వెలుతురు జూలై 29:

సంగారెడ్డి జిల్లా ఝరాసంగం మండలం బర్దిపూర్‌లోని శ్రీ దత్తాగిరి ఆశ్రమంలో గురు పౌర్ణమి సందర్భంగా మాజీ ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ వై. నరోత్తం బుధవారం ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆశ్రమంలోని విరాగ్య శిఖామణి అవదూత గిరి మహారాజ్, ఆశ్రమ పీఠాధిపతి డా. సిద్ధేశ్వరానంద గిరి మహారాజ్‌ను దర్శించుకుని వారి ఆశీస్సులు పొందారు.అనంతరం కుప్పానగర్ గ్రామంలో శ్రీ వీరేశ్వర్ శివాచార్య (హీరే మఠ్ దనసిరి), డా. బసవలింగ అవదూత (మల్లన్నగట్టు)లను కూడా దర్శించుకుని పూలమాలలు, శాలువాలతో ఘనంగా సత్కరించారు. గురు పరంపరను స్మరించుకుంటూ గురువుల ఆశీస్సులు సమాజానికి మార్గదర్శకమని వై. నరోత్తం పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ శంకర్, పీఏసీఎస్ మాజీ చైర్మన్ సిద్దన్న పాటిల్, మాణిక్ పాటిల్, ఎస్. గోపాల్, చెంగల్ జైపాల్, నబీసాబ్, కె. మల్లేశం తదితరులు పాల్గొన్నారు.




# వాలి-సుగ్రీవ సమరం నేర్పే సమకాలీన పాఠాలు

శ్రీమద్రామాయణంలోని కిష్కింధ కాండ అనగానే కేవలం ఒక పౌరాణిక వానర సామ్రాజ్య వృత్తాంతం మాత్రమే మన కళ్ళముందు మెదలదు. అడుగడుగునా కనిపించే పవర్ పాలిటిక్స్, అన్నదమ్ముల సవాళ్లు, పెచ్చరిల్లిన తీవ్ర అనుమానాలు, అధికారాన్ని కైవసం చేసుకునేందుకు సాగిన నెత్తుటి పోరు ఇలాంటి అనేక అంశాలతో నేటి సమకాలీన రాజకీయ రంగానికి అచ్చమైన అద్దం పడుతుంది ఈ చారిత్రక ఘట్టం. గద్దె కోసం సాగే కుమ్ములాటలు, సొంత రాజకీయ పార్టీలలో జరిగే వర్గ పోరు, వినాశకరమైన కుటుంబ పాలిటిక్స్, వ్యూహాత్మక పొత్తుల సమీకరణాలను ఆనాటి కిష్కింధ పరిణామాలతో ముడిపెట్టి విశ్లేషిస్తే వర్తమాన సమాజానికి అద్భుతమైన దిశానిర్దేశ పాఠాలు లభిస్తాయి.

కిష్కింధ రాజ్యానికి అపార పరాక్రమవంతుడైన వాలి రాజు కాగా, అతని సోదరుడు సుగ్రీవుడు ఎంతో నమ్మకంగా తోడుగా ఉన్నాడు. మాయావి అనే అసురుడిని వధించడానికి వాలి ఒక లోతైన బిలంలోకి వెళ్తాడు. సుదీర్ఘ కాలం గడిచినా అన్న తిరిగి రాకపోవడంతో, బిలం ముఖద్వారం నుంచి భయంకరమైన రక్తం ప్రవహించడం చూసి వాలి మరణించాడని సుగ్రీవుడు భావించాడు. రాజ్య భద్రతను, ప్రజల శ్రేయస్సును దృష్టిలో ఉంచుకుని గుహ ద్వారాన్ని పెద్ద కొండరాయితో మూసివేసి తిరిగి వచ్చి కిష్కింధ సింహాసనాన్ని అధిష్ఠించాడు.

అయితే మాయావిని హతమార్చి సురక్షితంగా తిరిగి వచ్చిన వాలి, తమ్ముడు తనను కుట్రపూరితంగా మోసం చేసి గద్దెనెక్కాడని తీవ్రంగా అనుమానించాడు. తమ్ముడి మాట వినకుండా రాజ్య బహిష్కరణ చేయడమే కాకుండా, సుగ్రీవుడి ధర్మపత్ని అయిన రుమను బలాత్కారంగా స్వాధీనం చేసుకున్నాడు. ప్రాణభయంతో ఋష్యమూక పర్వతంపై తలదాచుకున్న సుగ్రీవుడు, చివరకు శ్రీరాముడి ఆశ్రయం పొంది, రాముని సహాయంతో వాలిని వధింపజేసి తన రాజ్యాన్ని తిరిగి పునరుద్ధరించుకున్నాడు.వాలి సుగ్రీవుల వైరం వెనుక ప్రధానమైన కారణం కమ్యూనికేషన్ లోపమే. అన్నపై ఉన్న అపారమైన గౌరవంతో రాజ్య రక్షణ కోసమే సుగ్రీవుడు గుహ ద్వారం మూసివేసినప్పటికీ, వాలి దానిని కుట్రగా భావించాడు. నిజానిజాలు సరిగ్గా విచారించకుండా, ముందస్తు అభిప్రాయాలతో, తీవ్రమైన అహంకారంతో నిర్ణయాలు తీసుకోవడం వల్ల వివాదం మరింత తీవ్రమైంది.నేటి రాజకీయ పార్టీల్లోనూ అంతర్గత సంభాషణలు కొరవడినప్పుడు, అధిష్టానానికి నాయకులకు మధ్య అపోహలు పెరిగి వ్యవస్థలు నిట్టనిలువునా చీలిపోతున్నాయి.వాస్తవాలను క్షేత్రస్థాయిలో నిగ్గు తేల్చుకోకుండా, గుడ్డిగా అనుమానించే పాలకులు తమ సొంత మనుషులనే శత్రువులుగా మార్చుకుంటారు అనడానికి ఈ పరిణామం ఒక స్పష్టమైన హెచ్చరిక.ఆతురతతో నిర్ణయాలు తీసుకోకుండా, సంయమనంతో సమస్యల మూలాలను విశ్లేషించడం పరిపక్వ నాయకత్వ



లక్షణం.

మన దేశ రాజకీయ చరిత్రలో అన్నదమ్ములు, బంధువుల మధ్య సీట్ల పోరు, అధికార ఘర్షణలు నిత్యకృత్యంగా మారాయి. వర్తమానంలో అనేక రాజకీయ కుటుంబాలు పార్టీల పగ్గాల కోసం, మంత్రి పదవుల కోసం బహిరంగంగా వీధిపోరాటాలకు దిగడం మనం ప్రత్యక్షంగా చూస్తూనే ఉన్నాం.అధికారం చేతికి వచ్చినప్పుడు రక్తసంబంధాలు కూడా నిశ్శేషమైపోతాయి, అపనమ్మకమే రాజ్యమేలుతుంది.ఈ సోదర వైరాన్ని ప్రారంభంలోనే సామరస్యపూర్వక చర్చల ద్వారా పరిష్కరించుకోకపోతే, అది కేవలం ఆ కుటుంబానికే కాకుండా పార్టీకి, ఇటు సమగ్ర పాలనా వ్యవస్థకు కూడా కోలుకోలేని దెబ్బతీస్తుందని నాటి వాలి వైఖరి స్పష్టంగా చాటుతోంది.ఒంటరిగా వాలిని ఎదుర్కొనే సామర్థ్యం లేని సుగ్రీవుడు శ్రీరాముడి వైపు మొగ్గు చూపాడు. ఆధునిక రాజకీయ పరిభాషలో చెప్పాలంటే ఇది ఒక పక్కా వ్యూహాత్మక పొత్తు!బలహీన శక్తులు అధికారంలోకి రావడం కోసం బలమైన జాతీయ పార్టీల మద్దతు కోరడం సర్వసాధారణం.అలాగే మద్దతు ఇచ్చిన పెద్ద శక్తులు భవిష్యత్తులో తమ రాజకీయ ప్రయోజనాలను, సంపూర్ణ విధేయతను ఆశించడం కూడా అంతే సహజం.అయితే ఇక్కడ ఒక కీలకమైన నైతిక ప్రశ్న ఉత్పన్నమవుతుంది. శ్రీరాముడు చెట్టు వెనుక దాగి వాలిపై బాణం వేయడం ఎంతవరకు ధర్మసమ్మతం? ఈ అంశం నేటికీ విస్తృత చర్చనీయాంశమే. అధికార సాధన కోసం కుదుర్చుకునే పొత్తులు ఎంతవరకు న్యాయబద్ధం, ఎప్పుడు అవి అనైతికంగా మారుతున్నాయో గ్రహించే విచక్షణ నేటి సమకాలీన నాయకులకు అత్యంత ఆవశ్యకం.వాలి అపారమైన బలశాలి, పరాక్రమవంతుడైనప్పటికీ, తన తమ్ముడు చెప్పే సత్యాలను, వివరణను వినేందుకు సిద్ధపడలేదు.అధికారంలో ఉన్న పాలకులు తమ ప్రత్యర్థుల, విభేదించే వారి అభిప్రాయాలను కూడా గౌరవంగా ఆలకించాలి.అధికార దర్పంతో కళ్ళుమూసుకుపోయి ఏకపక్ష నిర్ణయాలు తీసుకుంటే ఎంతటి మహా వీరుడైనా పతనం కాక తప్పదు.ప్రజాస్వామ్య వ్యవస్థలలో ప్రతిపక్షాల గొంతును అణచివేయకుండా, విభేదాలను సంప్రదింపుల ద్వారా పరిష్కరించుకోవడమే నిజమైన సుపరిపాలనకు ప్రాతిపదిక అని ఈ రామాయణ ఘట్టం స్పష్టం చేస్తోంది.వాలి నేలకూలిన తర్వాత శ్రీరాముడు అతనికి రాజధర్మ సూక్ష్మాలను స్పష్టంగా వివరిస్తాడు. ప్రజా క్షేమం, కుటుంబ ధర్మం విస్మరించి సోదరుడి భార్యను బంధించడం క్షమించరాని నేరమని తేల్చిచెబుతాడు. సింహాసనం అనేది కేవలం వ్యక్తిగత సుఖభోగాల కోసం అనుభవించే వేదిక కాదని, ప్రజలకు సేవలందించే బాధ్యతాయుతమైన పీఠమని నిరూపిస్తాడు. ఈ పౌరాణిక సందేశం ప్రతి ప్రజాప్రతినిధికీ శిరోధార్యం.తన మరణ ఘడియల్లో వాలి లేవనెత్తిన ప్రశ్నలు దాక్కుని బాణం వేయడం ఏ రకంగా న్యాయం అనేది రాజకీయ నైతికతపై నేటికీ పెద్ద ప్రశ్నాపత్రంగా మిగిలిపోయింది. సాధించాల్సిన గమ్యం ఎంత గొప్పదైనా, ఎంచుకునే మార్గాలు కూడా అత్యంత పవిత్రంగా, ధర్మబద్ధంగా ఉండాలి. అధికారాన్ని దక్కించుకోవడానికి ఉపయోగించే అడ్డదారులు, కుట్రలు ఎంతమాత్రం సమర్థనీయం కావనే లోతైన విజ్ఞానాన్ని ఈ పరిణామం మనకు అందిస్తుంది.ఏ రకమైన రాజకీయ వ్యవస్థలోనైనా నాయకునికి ఉండవలసిన అతిపెద్ద లక్షణం దూరదృష్టి. ఆవేశంతో, సగం సమాచారంతో స్పందించే నాయకులు ఎక్కువ కాలం మనుగడ సాగించలేరు. సుగ్రీవుడికి హనుమంతుని వంటి నమ్మకమైన సలహాదారు లభించడం వల్లనే అతడు సరైన సమయంలో సరైన పొత్తును కుదుర్చుకోగలిగాడు. నేటి రాజకీయాల్లో కూడా సరైన సలహాదారులు, వ్యూహకర్తలు లేని నాయకులు విఫలమవుతున్న వైనం మనకు స్పష్టంగా కనిపిస్తుంది. అందువల్ల వ్యూహాత్మక ఆలోచనతో అడుగులు వేయడం రాజకీయ మనుగడకు అత్యంత ముఖ్యం.అధికార పోరులో సంక్షోభాలు ఎదురైనప్పుడు సమస్యలను సామరస్యంగా పరిష్కరించుకోవడం, సమాచార లోపాలను సరిదిద్దుకోవడం, అధికార మదంతో ప్రవర్తించకపోవడం, పొత్తుల రాజకీయంలో నైతిక విలువలను కాపాడుకోవడం, దూరదృష్టి గల సలహాదారులను ఎంచుకోవడం ఈ సూత్రాలను పాటించే నాయకులే చరిత్రలో శాశ్వత ముద్ర వేస్తారు. వేల సంవత్సరాల క్రితం మహర్షి వాల్మీకి అందించిన ఈ కిష్కింధ రాజనీతి పాఠాలు వర్తమాన రాజకీయాధికారులకు, విధాన నిర్ణేతలకు ఎప్పటికీ కాలదోషం పట్టని నిత్యసత్యాలు.



డా. సూర్యదేవర రామకృష్ణ ,
Moral Philosopher, 9490754169

# రష్యా మోస్ట్ వాంటెడ్ జాబితాలో టెలిగ్రామ్ వ్యవస్థాపకుడు

- పావెల్ దురోవ్‌కు షాక్ ఇచ్చిన రష్యా

**మాస్కో, వెలుతురు, జూలై 29:**

టెలిగ్రామ్ వ్యవస్థాపకుడు పావెల్ దురోవ్‌పై రష్యా తీవ్ర చర్యలు చేపట్టింది. ఉగ్రవాదానికి సహకరిస్తున్నారంటూ ఆయనను ఇంటర్నేషనల్ మోస్ట్ వాంటెడ్ జాబితాలో చేర్చినట్లు రష్యా ఫెడరల్ సెక్యూరిటీ సర్వీస్ ప్రకటించింది. ఉక్రెయిన్‌కు చెందిన ఉగ్రవాద, తీవ్రవాద సంస్థలు టెలిగ్రామ్ ఛానళ్లు, చాట్‌లను విధ్వంసక చర్యలకు ఉపయోగిస్తున్నప్పటికీ వాటిని తొలగించడంలో టెలిగ్రామ్



యాజమాన్యం విఫలమైందని ఆరోపించింది. ఈ నేపథ్యంలో దురోవ్‌పై కేసు నమోదు చేసినట్లు వెల్లడించింది.ఈ ఏడాది ఫిబ్రవరిలో తనపై రష్యా విచారణ ప్రారంభమైనప్పుడు పావెల్ దురోవ్ తీవ్రంగా స్పందించారు. వ్యక్తిగత గోప్యత, భావ వ్యక్తీకరణ స్వేచ్ఛను అణచివేయడానికి టెలిగ్రామ్‌పై తప్పుడు కేసులు పెడుతోందని రష్యా ప్రభుత్వాన్ని విమర్శించారు.ఉక్రెయిన్ యుద్ధం ప్రారంభమైన తర్వాత రష్యా ఇంటర్నెట్‌పై నియంత్రణను మరింత కట్టుదిట్టం చేసింది. ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రామ్, ఎక్స్ వంటి సోషల్ మీడియా వేదికలను ఇప్పటికే నిషేధించిన రష్యా.. వాట్సాప్, టెలిగ్రామ్‌లపై కూడా ఆంక్షలు అమలు చేస్తోంది. అదే సమయంలో ప్రభుత్వ ఆధ్వర్యంలో అభివృద్ధి చేసిన మ్యాక్స్ దేశీయ మెసేజింగ్ యాప్‌ను విస్తృతంగా ప్రోత్సహిస్తోంది.

# విజయవంతంగా సినారె 95వ జయంతి ఉత్సవాలు

- రవీంద్రభారతిలో ఘనంగా గజల్ గాన లహరి కార్యక్రమం

**హైదరాబాద్ వెలుతురు జూలై 29:**

తెలంగాణ సాహిత్య అకాడమీ ఆధ్వర్యంలో మహాకవి, జ్ఞానపీఠ పురస్కార గ్రహీత డాక్టర్ సి. నారాయణరెడ్డి (సినారె) గారి 95వ జయంతి సందర్భంగా హైదరాబాద్ రవీంద్రభారతిలో ఘనంగా "గజల్ గాన లహరి" కార్యక్రమం నిర్వహించారు. ఈ సభకు తెలంగాణ సాహిత్య అకాడమీ అధ్యక్షులు డాక్టర్ ఎన్. బాలాచారి అధ్యక్షత వహించగా, ఆచార్య టీ. గౌరీశంకర్ గౌరవ అతిథిగా పాల్గొన్నారు. కార్యక్రమ విశిష్టతను డాక్టర్ బి. జయరాములు పాల్గొన్నారు. అతిథులుగా శ్రీమతి పి. విజయలక్ష్మి పండిట్, గడ్డం శ్యామల, ఎన్వి రఘు వీర్ ప్రతాప్, శ్రీమతి శంకరం తదితరులు హాజరయ్యారు. ఈ కార్యక్రమానికి సభా సమన్వయకర్తగా తెలుగు భాషా చైతన్య సమితి అధ్యక్షులు పి. బడే సాబ్ వ్యవహరించారు.

సభలో అధ్యక్షులు డాక్టర్ ఎన్. బాలాచారి మాట్లాడుతూ డాక్టర్ సినారె ఏ పదవిలో ఉన్నా ఆ పదవికి గౌరవం తీసుకొచ్చిన మహనీయుడని పేర్కొన్నారు. గజల్ రచనలో కొత్తగా అడుగుపెడుతున్న కవులకు సినారె ఆదర్శప్రాయుడని అన్నారు. ఆయన రచించిన కావ్యాలు, గ్రంథాలు, సినీ గీతాలు పామరుల నుంచి పండితుల వరకు అందరికీ సుపరిచితమని చెప్పారు. ఆచార్య పదవి నుంచి రాజ్యసభ సభ్యత్వం వరకు అనేక బాధ్యతలను అలంక



రించిన అరుదైన వ్యక్తి సినారె అని కొనియాడారు. తెలంగాణ గర్వించదగ్గ తొలి జ్ఞానపీఠ పురస్కార గ్రహీతగా సినారె నిలిచారని తెలిపారు.గౌరవ అతిథి ఆచార్య టీ. గౌరీశంకర్ మాట్లాడుతూ "పాట మా పల్లెటూరు, మాట మా పట్టణం" అనే భావజాలంతో సినారె తెలుగు భాషా వైభవాన్ని ప్రపంచానికి పరిచయం చేశారని అన్నారు. ఉర్దూ విద్యాభ్యాసం చేసినప్పటికీ తెలుగుపై అపారమైన మమకారంతో ఎన్నో గ్రంథాలను రచించిన అరుదైన సాహితీవేత్త సినారె అని పేర్కొన్నారు. తెలుగు సాహిత్య చరిత్రలో సినారె మహోన్నత శిఖరమని, ఆయన సాహిత్యాన్ని అధ్యయనం చేసే వారికి చిరస్థాయిగా నిలిచే సృజనాత్మక దృష్టి లభిస్తుందని వివరించారు.సభానంతరం గజల్ గానం చేసిన కవులను ఘనంగా సత్కరించారు. సుమారు 50 మందికి పైగా గజల్ కవులు పాల్గొని తమ గజల్ గానాలతో సభను అలరించారు. కార్యక్రమం అంగరంగ వైభవంగా కొనసాగింది.

# ముందు ఏదైనా నైపుణ్యం నేర్చుకోండి

- సీజేపీ ప్రతినిధి సౌరవ్ దాస్ పై కంగనా ఘాటు వ్యాఖ్యలు
- సౌరవ్ దాస్ విమర్శలకు సోషల్ మీడియాలో బీజేపీ ఎంపీ కౌంటర్
- 28 ఏళ్లకే నాకు రెండు జాతీయ అవార్డులు వచ్చాయి' అంటూ వ్యాఖ్య
- తాను ఎంపీ మాత్రమే కాదు.. దర్శకురాలు, నిర్మాత, వ్యాపారవేత్తనని స్పష్టం
- పనిలేని వారికి బాధ్యతల విలువ తెలియదు' అంటూ ఎద్దేవా
- నీట్ ఆందోళనలపై వ్యాఖ్యలతో మొదలైన వివాదం వ్యక్తిగత విమర్శలకు దారి
- ఇద్దరి మధ్య మాటల యుద్ధం రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశం





**న్యూఢిల్లీ, వెలుతురు, జూలై 29:**

నీట్ ప్రశ్నపత్రం లీక్ వ్యవహారంపై విద్యార్థుల ఆందోళనల సందర్భంగా చేసిన వ్యాఖ్యలపై చీఫ్ కాక్‌రోచ్ జనతా పార్టీ (సీజేపీ) ప్రధాన ప్రతినిధి సౌరవ్ దాస్ విమర్శలు చేయడంతో బీజేపీ ఎంపీ, సినీ నటి కంగనా రనౌత్ ఘాటుగా స్పందించారు. తాను 28 ఏళ్ల వయసులోనే రెండు జాతీయ అవార్డులు అందుకున్నానని గుర్తు చేస్తూ, "ముందు ఏదైనా నైపుణ్యం నేర్చుకోండి" అంటూ సోషల్ మీడియాలో చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారాయి.సౌరవ్ దాస్ తనపై చేసిన వ్యాఖ్యలకు కంగనా సోషల్ మీడియా వేదికగా వరుస పోస్టులతో సమాధానం ఇచ్చారు. తాను రెండేళ్లుగా రాజకీయాల్లో ఉన్నప్పటికీ, గత 20 ఏళ్లుగా ప్రజా జీవితంలో కొనసాగుతున్నానని తెలిపారు. సౌరవ్ దాస్ వయసు 28 ఏళ్లు ఉన్నప్పుడే తాను రెండు జాతీయ అవార్డులు అందుకున్నానని పేర్కొన్నారు.తాను కేవలం ఎంపీ మాత్రమే కాదని, సినీ దర్శకురాలు, నటి, నిర్మాత, కథా రచయిత, వ్యాపారవేత్తనని కంగనా చెప్పారు. ఎంపీగా బాధ్యతలు నిర్వహిస్తూనే సినిమాలు, రచనలు, వ్యాపార వ్యవహారాలను చూసుకుంటున్నానని, అలాంటి పనిభారం ఏమిటో పనిలేని వారికి అర్థం కాదని వ్యాఖ్యానించారు.సౌరవ్ దాస్‌ను ఉద్దేశించి.. "మీ సమస్యలు వ్యక్తిగతమైనవి. మీరు విద్యార్థి కాదు. పూర్తిగా పనిలేని వ్యక్తి. ముందు ఏదైనా నైపుణ్యం నేర్చుకోండి. అక్కడి నుంచే ప్రారంభించండి" అంటూ కంగనా విమర్శించారు.అంతకుముందు సౌరవ్ దాస్ మాట్లాడుతూ.. కంగనా రనౌత్‌ను సొంత పార్టీ నేతలే అంతగా సీరియస్‌గా తీసుకోవడం లేదని అన్నారు. జెన్-జీ, జెన్-ఆల్ఫా తరాలకు కూడా ఆమె వ్యాఖ్యలు పెద్దగా ప్రభావం చూపడం లేదని వ్యాఖ్యానించారు. ఎంపీగా ఎన్నికైన తర్వాత పని భారం గురించి కంగనా గతంలో చేసిన వ్యాఖ్యలను ప్రస్తావిస్తూ, ఆమె రాజకీయాల పట్ల ఎంత సీరియస్‌గా ఉన్నారో అవే చెబుతున్నాయని విమర్శించారు.ఇటీవల నీట్ ప్రశ్నపత్రం లీక్ వ్యవహారంపై జరిగిన విద్యార్థుల ఆందోళనలను కంగనా విమర్శించారు. నిరసనల్లో అసభ్య పదజాలం, వ్యక్తిగత దూషణలు సమాజం అంగీకరించదని ఆమె వ్యాఖ్యానించారు. ఆందోళనలకు సంబంధించిన వీడియోలను "చూడలేనంత అసహ్యంగా ఉన్నాయి" అంటూ ఇన్‌స్టాగ్రామ్ స్టోరీల్లో పోస్టు చేశారు.నీట్ ప్రశ్నపత్రం లీక్ ఘటనపై కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని CJP ఆధ్వర్యంలో విద్యార్థులు ఆందోళనలు చేపట్టారు. అనంతరం ధర్మేంద్ర ప్రధాన్ మంత్రి పదవికి రాజీనామా చేయడంతో ఆందోళనలను విరమించారు. అయితే ఆ అంశంతో ప్రారంభమైన వివాదం ఇప్పుడు కంగనా రనౌత్, సౌరవ్ దాస్ మధ్య వ్యక్తిగత విమర్శలకు దారి తీసింది.

# గ్రామ ప్రగతికి సరికొత్త ఊపు.. ఘనంగా పంచాయతీ నూతన ట్రాక్టర్ ప్రారంభోత్సవం!

- **అభివృద్ధి, పారిశుధ్యం వైపు మరో ముందడుగుహాజరైన సర్పంచ్ బండ లక్ష్మి నర్సింహ, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బోలారం వెంకట రెడ్డి**

**శంకర్ పల్లి, వెలుతురు జులై 29 :**

గ్రామ సమగ్ర అభివృద్ధి, పారిశుధ్య నిర్వహణే ధ్యేయంగా ప్రొద్దుటూరు గ్రామ పంచాయతీ పాలకవర్గం మరో కీలక ముందడుగు వేసింది. గ్రామాన్ని పరిశుభ్రంగా, ఆదర్శంగా తీర్చిదిద్దేందుకు కొనుగోలు చేసిన నూతన ట్రాక్టర్‌ను బుధవారం గ్రామ ప్రజాప్రతినిధులు, రాజకీయ నాయకులు, గ్రామ పెద్దలు కలిసి ఘనంగా ప్రారంభించారు. పూజా కార్యక్రమాల అనంతరం కొబ్బరికాయ కొట్టి, పచ్చజెండా ఊపి ఈ నూతన వాహనాన్ని అందుబాటులోకి తెచ్చారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ బండ లక్ష్మి నర్సింహ మరియు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బొల్లారం వెంకట రెడ్డి మాట్లాడుతూ.. గ్రామాల్లో పారిశుధ్యం మెరుగుపడటానికి, చెత్తాచెదారాన్ని సకాలంలో తొలగించడానికి ఈ కొత్త ట్రాక్టర్ ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. గ్రామాభివృద్ధి కోసం ఇలాంటి మరిన్ని మంచి నిర్ణయాలు తీసుకుంటూ, ప్రజలకు మెరుగైన వసతులు కల్పిస్తామని వారు స్పష్టం చేశారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఉప సర్పంచ్ కవేలి గోవర్ధన్ రెడ్డి, మాజీ సర్పంచ్ కె. శ్రీనివాస్, మాజీ మండల సర్పంచుల సంఘం అధ్యక్షుడు ఏనుగు నారసింహ రెడ్డి, మాజీ ఉప సర్పంచ్ సురకంటి మల్ల రెడ్డి తదితరులు పాల్గొని పాలకవర్గానికి అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో వార్డు సభ్యులు ఏనుగు నరేందర్ రెడ్డి, నట్టల అనిత రమేష్, ఉమెంతల శ్వేతా వినోద్, కుమార్, కొటే ప్రశాంత్, ఎంకేపల్లి మాధవ్, బెంగరి సింహం రాజు, బుడుదుల సునీత శ్రీనివాస్,



కోలన్ రమాదేవి, కవేలి తిరుపతి రెడ్డి పాల్గొన్నారు. అలాగే మాజీ వార్డు సభ్యులు కవేలి రాం రెడ్డి, గ్రామ పెద్దలు కవేలి జంగా రెడ్డి, కొండకల విష్ణువర్ధన్ రెడ్డి, లాస్కర్ మల్లారెడ్డి, పులకండ్ల రఘుపతి రెడ్డితో పాటు పెద్ద సంఖ్యలో గ్రామ యువకులు, ప్రజలు పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. కొత్త ట్రాక్టర్ రాకతో గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# నేడు మండల స్థాయి సమీక్షా సమావేశం

**శంకర్ పల్లి, వెలుతురు జులై 29 :**



శంకర్ పల్లి మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో నేడు మధ్యాహ్నం 2:00 గంటలకు మండల స్థాయి సమీక్ష మరియు సామర్థ్య వృద్ధి శిక్షణ (కెపాసిటీ బిల్డింగ్) సమావేశం నిర్వహించనున్నట్లు మండల ప్రజా పరిషత్ అభివృద్ధి అధికారి ఒక ప్రకటనలో తెలిపారు. మండల ప్రత్యేక అధికారి అధ్యక్షతన ఈ సమావేశం జరగనుంది. రంగారెడ్డి జిల్లా ప్రజా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణాధికారి ఉత్తర్వుల ప్రకారం ఈ సమావేశాన్ని ఏర్పాటు చేశారు. శంకర్ పల్లి మండల పరిధిలోని గౌరవ సర్పంచులందరూ ఈ శిక్షణా కార్యక్రమానికి సకాలంలో హాజరుకావాలని ఎంపీడీఓ కోరారు. అదేవిధంగా మండల స్థాయి అధికారులు అందరూ తమ శాఖలకు సంబంధించిన సమగ్ర నివేదికలతో ఈ సమీక్షా సమావేశానికి తప్పనిసరిగా హాజరుకావాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

# పరిమి వెంకయ్య దశదినకర్మలో పాల్గొన్న బీజేపీ సీనియర్ నాయకులు వడ్డేపల్లి రాజేశ్వరరావు

**కూకట్ పల్లి జూలై 29 వెలుతురు:**



కేపీహెచ్‌బీ కాలనీ కి చెందిన పరిమి వెంకట శ్రీరమణ తండ్రి పరిమి వెంకయ్య దశదినకర్మ (స్మారక) కార్యక్రమం బుధవారం కుటుంబ సభ్యులు, బంధుమిత్రుల సమక్షంలో భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర బీజేపీ సీనియర్ నాయకులు వడ్డేపల్లి రాజేశ్వరరావు హాజరై వెంకయ్య చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి ఘన నివాళులర్పించారు. అనంతరం ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుణ్ణి ప్రార్థిస్తూ, కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వడ్డేపల్లి రాజేశ్వరరావు మాట్లాడుతూ పరిమి వెంకయ్య కుటుంబ విలువలకు, మానవీయ సంబంధాలకు ఎంతో ప్రాధాన్యం ఇచ్చిన వ్యక్తిగా గుర్తుండిపోతారని పేర్కొన్నారు. వారి ఆత్మకు శాంతి చేకూరాలని ఆకాంక్షిస్తూ, కుటుంబ సభ్యులకు ఈ విషాదాన్ని తట్టుకునే ధైర్యాన్ని భగవంతుడు ప్రసాదించాలని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు, బంధువులు, మిత్రులు, స్థానిక ప్రముఖులు, శ్రేయోభిలాషులు పెద్ద సంఖ్యలో పాల్గొని పరిమి వెంకయ్య కి ఘనంగా నివాళులర్పించారు.

# వైభవంగా గురు పౌర్ణమి వేడుకలు..

- **కూకట్‌పల్లి షిరిడి సాయిబాబా ఆలయంలో ప్రత్యేక పూజలు...**

**కూకట్ పల్లి జూలై 29 వెలుతురు:**

గురు పౌర్ణమి మహోత్సవాన్ని పురస్కరించుకుని కూకట్‌పల్లి అయ్యప్ప స్వామి దేవస్థానం పరిధిలోని శ్రీ షిరిడి సాయిబాబా ఆలయంలో బుధవారం ప్రత్యేక పూజలు, గురు పూజోత్సవాలు అత్యంత భక్తిశ్రద్ధలతో, వైభవంగా నిర్వహించారు. ఆలయ కమిటీ చైర్మన్ వడ్డేపల్లి రాజేశ్వరరావు కుటుంబ సమేతంగా పాల్గొని శ్రీ షిరిడి సాయిబాబా వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా సాయిబాబా విగ్రహాన్ని పుష్పాలతో సుందరంగా అలంకరించి, వేద మంత్రోచ్చారణల నడుమ అభిషేకాలు, అర్చనలు, మహామంగళహారతి ఘనంగా నిర్వహించారు. అనంతరం ఆలయంలో ఏర్పాటు చేసిన సామూహిక సత్యనారాయణ వ్రతంలో రాజేశ్వరరావు కుటుంబ సభ్యులతో కలిసి పాల్గొని స్వామివారి ఆశీస్సులు పొందారు.ఈ సందర్భంగా





రాజేశ్వరరావు మాట్లాడుతూ, గురువు అజ్ఞానాంధకారాన్ని తొలగించి జ్ఞానజ్యోతిని వెలిగించే దైవస్వరూపమని పేర్కొన్నారు. షిరిడి సాయిబాబా బోధించిన మత సామరస్యం, మానవ సేవ, దైవభక్తి వంటి ఉన్నత విలువలను ప్రతి ఒక్కరూ జీవితంలో ఆచరించాలని ఆయన పిలుపునిచ్చారు. గురు పౌర్ణమి సందర్భంగా ఆలయానికి వేలాదిమంది భక్తులు తరలివచ్చి ప్రత్యేక పూజలు, సామూహిక సత్యనారాయణ వ్రతాల్లో పాల్గొని సాయిబాబా వారి కృపాకటాక్షాలను పొందారని తెలిపారు. ఆలయ అభివృద్ధికి భక్తుల సహకారం ఇలాగే కొనసాగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాస్ గౌడ్, దుర్గాప్రసాద్ రావు, ప్రశాంత్ రావు, శేఖర్ రావు, శివ పటేల్, రమణా రెడ్డి, వినయ్, ఆలయ కమిటీ సభ్యులు, సేవాదళ ప్రతినిధులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# మౌలిక వసతుల కల్పనే ధ్యేయం

- **మున్సిపల్ చైర్మన్ సాత ప్రవీణ్ కుమార్**

**శంకరపల్లి, వెలుతురు జులై 29 :**



మున్సిపాలిటీ పరిధిలోని 12వ వార్డులో ప్రజల దశాబ్దాల మురుగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం లభించనుంది. వార్డులో రూ. 5.8 లక్షల మున్సిపల్ నిధులతో చేపట్టనున్న భూగర్భ మురుగునీటి కాలువ (అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ) నిర్మాణ పనులను మున్సిపల్ చైర్మన్ సాత ప్రవీణ్ కుమార్, స్థానిక కౌన్సిలర్ దండు రాజేశ్వర్‌తో కలిసి బుధవారం ఘనంగా ప్రారంభించారు.ఈ సందర్భంగా చైర్మన్ సాత ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ.. శంకరపల్లి మున్సిపాలిటీని అన్ని రంగాల్లో ఆదర్శంగా తీర్చిదిద్దడమే తమ లక్ష్యమన్నారు. వార్డుల్లో మౌలిక వసతుల కల్పనకు ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తున్నామని, నిధుల కొరత లేకుండా చూస్తామని హామీ ఇచ్చారు. డ్రైనేజీ నిర్మాణ పనులను గుత్తేదారులు నాణ్యతా ప్రమాణాలతో, గడువులోగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులను ఆదేశించారు. మురుగునీటి సమస్య పరిష్కారమవుతుండటం పట్ల స్థానిక వార్డు ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ శ్వేత పాండురంగరెడ్డి, కౌన్సిలర్లు అశోక్, ప్రశాంత్, గిరిజ శేకర్, ప్రముఖ రాజకీయ నాయకులు పార్శి బాలకృష్ణ, మున్సిపల్ అధికారులు, వార్డు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# గురువును గౌరవిద్దాం.. భారతీయ సంస్కృతిని కాపాడుకుందాం: బండి రమేష్

**పలు ఆలయాల్లో ప్రత్యేక పూజలు...**

**కూకట్ పల్లి జూలై 29 వెలుతురు:**

గురువు సాక్షాత్తు దైవస్వరూపుడని, గురువు ఆశీస్సులు ఉంటే జీవితంలో ఉన్నత శిఖరాలను అధిరోహించడం సులభమని టీపీసీసీ ఉపాధ్యక్షులు, కూకట్‌పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి, తెలంగాణ రాష్ట్ర కమ్మ కార్పొరేషన్ చైర్మన్ బండి రమేష్ పేర్కొన్నారు.బుధవారం గురుపూర్ణిమ పర్వదినాన్ని పురస్కరించుకుని భరత్‌నగర్, కేపీహెచ్‌బీ, బాలాజీనగర్ ప్రాంతాల భక్తులతో ఆయన కలిసి స్థానిక శ్రీ షిరిడి సాయిబాబా, శ్రీ దత్తాత్రేయ స్వామివారి దేవాలయాలను దర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం స్వామివారి ఆశీస్సులు పొందుతూ ప్రజల సంక్షేమం కోసం ప్రార్థనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతీయ సంస్కృతిలో గురువుకు అత్యున్నత స్థానం ఉందని అన్నారు. గురువు చూపిన మార్గంలో నడిచే వారికి జ్ఞానం, సంస్కారం, విజయాలు సిద్ధిస్తాయని పేర్కొన్నారు. సమాజ నిర్మాణంలో గురువుల పాత్ర అత్యంత కీలకమని, ప్రతి ఒక్కరూ తమ జీవితానికి మార్గదర్శకులైన గురువులను గౌరవించి వారి ఆశీస్సులు పొందాలని పిలుపునిచ్చారు. గురుపూర్ణిమ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ప్రజలకు, కూకట్‌పల్లి నియోజకవర్గ ప్రజలకు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, శ్రేయోభిలాషులందరికి శుభాకాంక్షలు తెలియజేశారు. సమాజంలో శాంతి, సౌభ్రాతృత్వం, ఆధ్యాత్మిక చైతన్యం మరింత పెంపొందాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో నాగిరెడ్డి, తూము వేణు, పుష్ప రెడ్డి, గాలి బాలాజీ, సాధు ప్రతాప్ రెడ్డి, రంగమోహన్, తూము సంతోష్, దినేష్, కొండల్, శంకర్, అశోక్, రాజేష్, ప్రకాష్, రాజా, గోపాల్ చౌదరి, ఆదినారాయణ, సంధ్య, సుజాత, వాణి తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాస్వామ్యానికి పునాది ఓటరు జాబితా

**శంకర్పల్లి, వెలుతురు జులై 29 :**



శంకర్పల్లి మండలంలోని మోకిలా, గోపులారం గ్రామాల్లో కొనసాగుతున్న ప్రత్యేక ఓటరు జాబితా సవరణ ప్రక్రియపై మండల కాంగ్రెస్ అధ్యక్షుడు వెంకట్ బొల్లారం వెంకటరెడ్డి బుధవారం క్షేత్రస్థాయిలో సమీక్ష నిర్వహించారు. బీఎల్ఓలు, బీఎల్ఏలతో సమావేశమై ప్రక్రియ పురోగతిని పరిశీలించిన ఆయన, గ్రామాల్లో 100 శాతం ఎస్ ఐ ఆర్ పూర్తి చేసి ప్రతి అర్హ ఓటరికి ఓటరు జాబితాలో స్థానం కల్పించేలా కాంగ్రెస్ శ్రేణులు సమన్వయంతో పనిచేయాలని పిలుపునిచ్చారు. ప్రజల్లో అవగాహన పెంచి, కొత్త నమోదులు, సవరణలు, చిరునామా మార్పులను గడువులోపు పూర్తి చేయించేలా చర్యలు చేపట్టాలని సూచించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ సాత ప్రవీణ్ కుమార్, డీసీసీ వైస్ ప్రెసిడెంట్ గోపాల్ రెడ్డి, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు, బీఎల్ఏలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# జన్మభూమి కాలనీలో నీటి సమస్యపై అధికారులతో క్షేత్రస్థాయి పరిశీలన..

- **వెంటనే నీటి సరఫరా పునరుద్ధరణకు చర్యలు**

**కూకట్ పల్లి జూలై 29 వెలుతురు :**

ఆల్విన్ కాలనీ ఉమ్మడి డివిజన్ పరిధిలోని జన్మభూమి కాలనీలో నెలకొన్న తాగునీటి సమస్యను స్థానికులు పీఏసీ చైర్మన్, ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ దృష్టికి తీసుకెళ్లడంతో ఆయన ఆదేశాల మేరకు వాటర్ వర్క్స్ అధికారులు, కాంగ్రెస్ నాయకులు క్షేత్రస్థాయిలో సమస్యను పరిశీలించారు. వాటర్ వర్క్స్ మేనేజర్ అనిల్, ఫీల్డ్ ఆఫీసర్ శ్రీనివాస్‌లతో కలిసి స్థానిక కాంగ్రెస్ నాయకుడు జిల్లా గణేష్ నేత జన్మభూమి కాలనీలో పర్యటించి ప్రజల సమస్యలను తెలుసుకున్నారు. గత వారం రోజులుగా తాగునీరు అందడం లేదని, నీటి



కోసం గంటల తరబడి వేచి ఉండాల్సి వస్తోందని, దీంతో ఉపాధి పనులకు, ఉద్యోగాలకు వెళ్లలేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని కాలనీవాసులు, మహిళలు అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. అలాగే లైన్ మేన్ కరుణాకర్ సమస్యపై సరైన స్పందన ఇవ్వడం లేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. దీనిపై స్పందించిన జిల్లా గణేష్ నేత అధికారులతో మాట్లాడి వెంటనే కాలనీకి నీటి సరఫరా పునరుద్ధరించేలా చర్యలు చేపట్టించారు. ప్రజలకు కేటాయించిన సమయానికి తప్పనిసరిగా నీటిని విడుదల చేయాలని అధికారులను ఆదేశించారు.

రోజువారీ కూలీ పనులకు వెళ్లే ప్రజలు నీటి కోసం వేచి ఉండటం వల్ల ఉపాధిని కోల్పోవడం బాధాకరమని పేర్కొన్నారు. భవిష్యత్తులో ఇటువంటి సమస్యలు పునరావృతం కాకుండా శాశ్వత పరిష్కార చర్యలు చేపట్టాలని వాటర్ వర్క్స్ అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ యువ నాయకులు రెహమాన్, నాగరాజు, సుంకన్న, స్థానిక మహిళలు, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

# స్వశక్తితో యువత ఉన్నత శిఖరాలను అధిరోహించాలి





- **మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి**

**శంకర్ పల్లి, వెలుతురు జులై 29 :**

యువత కేవలం ఉద్యోగాల కోసం ఎదురుచూడకుండా, స్వశక్తితో వ్యాపార రంగంలో రాణించి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే పి. సబితా ఇంద్రారెడ్డి పిలుపునిచ్చారు. మున్సిపల్ పరిధిలోని అయ్యప్ప కూడలిలో నూతనంగా ఏర్పాటు చేసిన 'మా విలేజ్ రెస్టారెంట్'ను ఆమె ముఖ్య అతిథిగా హాజరై, రిబ్బన్ కట్ చేసి ఘనంగా ప్రారంభించారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో సబితా ఇంద్రారెడ్డి మాట్లాడుతూ.. మారుతున్న కాలానికి అనుగుణంగా యువత సరికొత్త ఆలోచనలతో స్వయం ఉపాధి వైపు అడుగులు వేయడం అభినందనీయమన్నారు. గ్రామీణ వాతావరణాన్ని, రుచులను ప్రతిబింబించేలా ఈ రెస్టారెంట్‌ను తీర్చిదిద్దడం సంతోషకరమని పేర్కొన్నారు. వ్యాపార రంగంలో కష్టమర్ల నమ్మకాన్ని చూరగొంటూ, నాణ్యమైన సేవలు అందించినప్పుడే ఏ వ్యాపారమైనా విజయవంతం అవుతుందని ఆమె హితవు పలికారు. స్థానిక యువతకు ఉపాధి కల్పించేలా ఇలాంటి మరిన్ని స్టార్టప్‌లు రావలసిన అవసరం ఉందన్నారు. ఈ రెస్టారెంట్ నిర్వాహకులు భవిష్యత్తులో మరిన్ని శాఖలను విస్తరించి, విజయవంతంగా ము ముందుకు సాగాలని ఆమె ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, రాజకీయ నాయకులు, రెస్టారెంట్ నిర్వాహకులు, తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. నూతనంగా ప్రారంభమైన రెస్టారెంట్ యజమాన్యానికి పలువురు శుభాకాంక్షలు తెలియజేశారు.

# ఓటర్ల జాబితా పక్కాగా ఉండాలి

- **'సర్-2026' సమన్వయ సమావేశంలో తహసీల్దార్ ఆదేశం**
- **బూత్ స్థాయి ఏజెంట్లు, అధికారుల సమన్వయంతోనే 100% ఓటర్ల మ్యాపింగ్**
- **రాజకీయ పార్టీల ప్రతినిధులకు బదిలీ, మృతి చెందిన ఓటర్ల జాబితాల అందజేత**

**శంకర్ పల్లి, వెలుతురు జులై 29:**

మండల పరిధిలో 'సర్-2026' ఓటర్ల సంక్షిప్త సవరణ కార్యక్రమాన్ని అత్యంత పారదర్శకంగా, పక్కాగా నిర్వహించాలని తహసీల్దార్ సురేందర్ స్పష్టం చేశారు. బుధవారం శంకర్ పల్లి మండల కేంద్రంలో అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులతో ప్రత్యేక సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా 'సర్ – 2026' ప్రక్రియలో భాగంగా ఇప్పటి వరకు జరిగిన ప్రగతిని సమీక్షించారు. మండలంలో నివాసం మారిపోయిన వారు, మరణించిన వారు, ఒకే పేరుతో రెండు చోట్ల నమోదైన ఓటర్లు, ఇంకా మ్యాపింగ్ కాని వారు



మరియు పెండింగ్‌లో ఉన్న ఓటర్ల వివరాల జాబితాలను రాజకీయ పార్టీల ప్రతినిధులకు క్షేత్రస్థాయి పరిశీలన కోసం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రాజకీయ పార్టీలు తమ బూత్ స్థాయి ఏజెంట్లను తక్షణమే అప్రమత్తం చేయాలని కోరారు. నిర్దేశిత కాలపరిమితిలోగా



అర్హులైన ప్రతి ఒక్కరికీ 100 శాతం ఓటరు మ్యాపింగ్ పూర్తయ్యేలా చూడాలని, ఇందుకోసం బీఎల్‌ఏలు బూత్ స్థాయి అధికారులతో కలిసి సమన్వయంతో పనిచేయాలని విజ్ఞప్తి చేశారు. ఓటర్ల జాబితాలో ఎలాంటి తప్పులు లేకుండా చూసేందుకు రాజకీయ పార్టీలు పూర్తి స్థాయిలో సహకరించాలని కోరారు. ఈ సమావేశంలో మండల అధికారులు, వివిధ రాజకీయ పార్టీల ముఖ్య నేతలు, ప్రతినిధులు పాల్గొన్నారు.

# శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి సన్నిధిలో ఘనంగా అన్నప్రసాద వితరణ

**నార్కట్ పల్లి వెలుతురు జూలై 29:**



నార్కట్‌పల్లి పట్టణ కేంద్రంలోని శ్రీ గోవిందమాంబ సమేత జగద్గురు శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వాముల వారి సన్నిధిలో సత్యం ఫౌండేషన్ ఆధ్వర్యంలో అన్నప్రసాద వితరణ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.సత్యం ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రతి నెల పౌర్ణమి, అమావాస్య రోజుల్లో నిర్వహించే అన్నప్రసాద కార్యక్రమంలో భాగంగా బుధవారం గురుపౌర్ణమి సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా దేవస్థానం వ్యవస్థాపకులు పెందోట సోము, భక్తులు స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి సేవలో పాల్గొన్నారు.అనంతరం శ్రీ గోవిందమాంబ సమేత జగద్గురు శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వాముల వారికి మహానైవేద్యం సమర్పించి, మంగళహారతి అనంతరం స్వామివారి ప్రసాదాన్ని భక్తులకు అన్నప్రసాదంగా పంపిణీ చేశారు.అన్నప్రసాద కార్యక్రమం ఫౌండర్, అన్నదాన శ్రీ ధర్మసేవకులు గడగోజు సత్యనారాయణ చారి మాట్లాడుతూ, గురుపౌర్ణమి సందర్భంగా అధిక సంఖ్యలో భక్తులు పాల్గొనడం ఆనందదాయకమని తెలిపారు.ఈ సందర్భంగా దేవస్థానం అర్చకులు బ్రహ్మశ్రీ ఉత్తరపల్లి అనంత ఆచార్యులను అన్నప్రసాద కార్యక్రమం తరఫున వంటశాల ప్రధానురాలు ఏర్పుల సైదమ్మ, తరుణరోజు కలమ్మ, స్వామివారి ప్రియ శిష్యురాలు గడ్డం లావణ్య, పుల్లెంల బిక్షం, పల్ల బాలరాజు తదితరులు ఘనంగా సత్కరించారు.ఈ అన్నప్రసాద వితరణ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# శ్రీ సోమనాథ క్షేత్రంలో గురు పౌర్ణమి పూజలు

**చౌటుప్పల్ వెలుతురు జూలై 29:**



చౌటుప్పల్ లోని శ్రీ సోమనాథ క్షేత్రంలో గురు పౌర్ణమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. శ్రీ సోమనాథ మహర్షి చిత్రపటంతో భజనలు చేస్తూ కీర్తనలు పాడుతూ నగర సంకీర్తన చేశారు. ప్రణవ పతాకాన్ని, శాంతి పతాకాన్ని ఆవిష్కరించారు. సోమనాథ మహర్షి విగ్రహానికి అఖండ హారతి సమర్పించారు గురువు పాదుకలకు అభిషేకం చేశారు. శ్రీ సోమనాథ క్షేత్రం ప్రధాన కార్యాలయం నుంచి హాజరైన శాంతి దూత శివ ఆధ్వర్యంలో శాంతి పూజలు నిర్వహించారు. చౌటుప్పల్ లోని శ్రీ సోమనాథ క్షేత్రం కమిటీ అధ్యక్షుడు బడుగు నరసింహ కార్యనిర్వాహక అధ్యక్షుడు అప్పిడి రామ్ రెడ్డి కార్యదర్శి గట్టు ప్రభాకర్ సహాయ కార్యదర్శి రవీందర్ తదితర భక్తులు గురు పౌర్ణమి వేడుకల్లో పాల్గొన్నారు. భక్తులకు అన్న ప్రసాదం వితరణ చేశారు. గురు మార్గంలో పయనించాలని భక్తులను కోరారు.

# వాసవి క్లబ్ ఆధ్వర్యంలో విద్యార్థులకు నోట్‌బుక్స్, స్టేషనరీ కిట్లు పంపిణీ

**నార్కట్ పల్లి వెలుతురు జూలై 29:**



మంగళవారం రోజు జోన్ చైర్మన్ అధికారిక పర్యటన సందర్భంగా వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ డిస్ట్రిక్ట్ V-104A, రీజియన్-3, జోన్-3 పరిధిలోని వాసవి క్లబ్ నార్కెట్‌పల్లి మరియు వాసవి క్లబ్ వనిత నార్కెట్‌పల్లి సంయుక్త ఆధ్వర్యంలో నార్కెట్‌పల్లిలోని సత్రం బడిలో విద్యార్థులకు నోట్‌బుక్స్, స్టేషనరీ కిట్లు, బిస్కెట్లు పంపిణీ చేశారు."నేటి బాలలే రేపటి పౌరులు" అనే భావనతో విద్యార్థులను ప్రోత్సహించేందుకు ఈ సేవా కార్యక్రమాన్ని నిర్వహించినట్లు నిర్వాహకులు తెలిపారు.ఈ కార్యక్రమంలో జోన్ చైర్మన్ ఉప్పల శివకృష్ణ-స్రవంతి దంపతులు, PST టీమ్ సభ్యులు మంచికంటి సంతోష్ కుమార్-అంజలి దుర్గ, పసునూరి సంపత్-సుమ, గర్రె వెంకన్న, పల్లెర్ల నాగలక్ష్మి, వాసవి క్లబ్ సభ్యులు బండారు రమేష్, మంచికంటి శ్రీనివాస్-రత్నావతి, పసునూరి శ్రీనివాస్, బిళ్లకంటి శ్రీకాంత్, ఇడుకుల్ల సంపత్ తదితరులు పాల్గొన్నారు.అనంతరం స్థానిక వాసవి భవన్‌లో వాసవి క్లబ్ నార్కెట్‌పల్లి అధ్యక్షుడు మంచికంటి సంతోష్ కుమార్ జన్మదిన వేడుకలను సభ్యులు ఘనంగా నిర్వహించి, శుభాకాంక్షలు తెలియజేశారు.

# షిరిడి సాయిబాబా ఆలయంలో వైభవంగా గురు పౌర్ణమి వేడుకలు

**గుండాల, జూలై 29 (వెలుతురు):**



యాదాద్రి భువనగిరి జిల్లా గుండాల మండల కేంద్రంలోని షిరిడి సాయిబాబా ఆలయంలో గురు పౌర్ణమి సందర్భంగా బుధవారం భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు.ఉదయం స్వామివారికి కాగడ హారతితో కార్యక్రమాలు ప్రారంభమయ్యాయి. అనంతరం ఆలయాన్ని మంగళ తోరణాలతో అలంకరించి, సాయిబాబాకు పంచామృతాభిషేకం, గురుపూజ, లక్ష్మీ గణపతి హోమం నిర్వహించారు. అనంతరం సాయిబాబా ఉత్సవ విగ్రహాన్ని పల్లకిలో ఊరేగిస్తూ పల్లకి సేవ నిర్వహించారు. ఈ సందర్భంగా పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారి ఆశీస్సులు పొందారు.ఈ కార్యక్రమంలో వేద పండితులు కొల్లావజ్జుల శ్రీనివాస్ శర్మ, ఆలయ ట్రస్ట్ సభ్యులు జువ్వలి కృష్ణయ్య, పొడిచేటి వెంకన్న, శ్యామ్ శెట్టి శ్రీనివాస్, సుధాగాని రామచంద్రయ్య, ఆవుల సురేందర్, బజ్జూరి నాగరాజు, కుంచాల అంజిరెడ్డి, శ్రీనివాస్ రెడ్డి తదితరులు, గ్రామస్థులు మరియు భక్తులు పాల్గొన్నారు.

# గురుపూర్ణిమ సందర్భంగా సాయి బాబాకు ప్రత్యేక పూజలు





**నార్కట్ పల్లి వెలుతురు జూలై 29:**

నార్కెట్ పల్లి ఆర్టీసీ బస్టాండ్ ఆవరణలో ఉన్న దేవాలయంలో గురుపూర్ణిమ సందర్భంగా సాయి బాబా ఆలయంలో ప్రత్యేక కార్యక్రమాలు శివాలయం ప్రధాన పూజారి నిడిగొండ భగవాన్ శర్మ ధర్మపత్ని కళ్యాణి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఉదయం సాయి బాబాకు పంచామృతాలతో అభిషేకం చేసి, సప్త హారతులతో పూజలు నిర్వహించారు. అనంతరం బాబాకు వివిధ రకాల ప్రసాదాలతో నైవేద్యం సమర్పించారు.ఈ నైవేద్య మరియు అన్నదాన కార్యక్రమానికి దాతలు:-దేవరశెట్టి నారాయణ ధర్మపత్ని రుక్మిణి దంపతులు భక్తులకు ఏర్పాటు చేశారు.శివాలయం ఛైర్మన్ పుల్లెంల శ్రీనివాస్ గౌడ్ మంగమ్మ,ధర్మకర్తలు , జెరిపోతుల పద్మ, వేముల మాధవి, గరదాసు వెంకటేశ్వర్లు కవిత, మీనా, మేడి సైదులు, నల్గొండ సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

# సంస్థాన్ నారాయణపూర్ మండల కేంద్రంలో అఖిల భారత జాతీయ ఓబీసీ 11వ మహాసభ వాల్ పోస్టర్ ఘనంగా ఆవిష్కరణ

**సంస్థాన్ నారాయణపూర్ వెలుతురు జూలై 29:**



సంస్థాన్ నారాయణపూర్ మండల కేంద్రంలో బీసీ యువజన సంఘం మునుగోడు నియోజకవర్గ అధ్యక్షులు వీరమళ్ళ కార్తీక్ గౌడ్ , మండల అధ్యక్షుడు కొప్పు రామకృష్ణ ఆధ్వర్యంలో ఆగస్టు 7, 2026న బెంగళూరులో నిర్వహించనున్న అఖిల భారత జాతీయ ఓబీసీ 11వ మహాసభకు సంబంధించిన వాల్ పోస్టర్‌ను బీసీ నాయకులు, ప్రజాప్రతినిధులు, వివిధ బీసీ కుల సంఘాల నాయకులు ఘనంగా ఆవిష్కరించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశవ్యాప్తంగా బీసీ వర్గాల హక్కుల పరిరక్షణ, సామాజిక న్యాయం, రాజకీయ సాధికారత, విద్యా మరియు ఉపాధి అవకాశాల్లో సమానత్వం సాధించేందుకు ఈ మహాసభ ఒక చారిత్రాత్మక వేదికగా నిలవనుందని అన్నారు.

దేశంలోని బీసీల సమస్యలను జాతీయ స్థాయిలో చర్చించి, వాటి పరిష్కారానికి కార్యాచరణ రూపొందించడమే ఈ మహాసభ ప్రధాన ఉద్దేశమని పేర్కొన్నారు.బీసీల జనాభాకు అనుగుణంగా అన్ని రంగాల్లో సముచిత ప్రాతినిధ్యం కల్పించడం, స్థానిక సంస్థల నుండి పార్లమెంట్ వరకు రాజకీయ రిజర్వేషన్లు అమలు చేయడం, విద్యా మరియు ఉద్యోగ రంగాల్లో రాజ్యాంగబద్ధ హక్కులను పూర్తిస్థాయిలో అమలు చేయడం, సామాజికంగా వెనుకబడిన బీసీ వర్గాలకు ప్రత్యేక రక్షణ కల్పించడం వంటి కీలక అంశాలపై ఈ మహాసభలో విస్తృతంగా చర్చ జరగనుందని తెలిపారు.అదేవిధంగా దేశంలోని వివిధ రాష్ట్రాల నుండి బీసీ ఉద్యమ నాయకులు, సామాజిక కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు, విద్యార్థి, యువజన, మహిళా నాయకులు, ఉద్యోగ సంఘాల ప్రతినిధులు, మేధావులు, బీసీ కుల సంఘాల నాయకులు ఈ మహాసభలో పాల్గొని బీసీ హక్కుల సాధనకు ఒకే వేదికపై తమ గళాన్ని వినిపించనున్నారని తెలిపారు.బీసీ సమాజం రాజకీయంగా, సామాజికంగా, ఆర్థికంగా మరింత బలోపేతం కావాలంటే ప్రతి బీసీ కుటుంబం ఈ మహాసభకు అండగా నిలవాల్సిన అవసరం ఉందన్నారు. బీసీల ఐక్యతే వారి బలమని, ఐక్యంగా ఉద్యమిస్తేనే రాజ్యాంగబద్ధమైన హక్కులు పూర్తిస్థాయిలో సాధించగలమని పేర్కొన్నారు.ఈ సందర్భంగా ఆగస్టు 7న బెంగళూరులో జరిగే అఖిల భారత జాతీయ ఓబీసీ 11వ మహాసభకు సంస్థాన్ నారాయణపూర్ మండలంలోని బీసీ ప్రజాప్రతినిధులు, సర్పంచులు, ఎంపీటీసీలు, జెడ్పీటీసీలు, వివిధ బీసీ కుల సంఘాల నాయకులు, యువత, విద్యార్థులు, మహిళలు, ఉద్యోగులు మరియు బీసీ బంధువులందరూ భారీ సంఖ్యలో తరలివచ్చి మహాసభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సంస్థాన్ నారాయణపూర్ సర్పంచ్ ఉప్పల లింగస్వామి విజయలక్ష్మి, చేనేత సహకార సంఘం అధ్యక్షులు చిలుకూరి శ్రీనివాస ,బీసీ సంక్షేమ సంఘం మండల అధ్యక్షుడు బొల్లెపల్లి లక్ష్మణ్, గుజ్జఉపసర్పంచ్ ఎలిజాల శీను మహిళా సంఘం అధ్యక్షురాలు చెరకు సత్తమ్మ, బీసీ సంక్షేమ సంఘం జిల్లా నాయకులు దూసరి వెంకటేష్, టిఆర్ఎస్ నాయకులు తెలంగాణ బిక్షం, బీసీ సంక్షేమ సంఘం మండల ఉపాధ్యక్షుడు ఉప్పరగొని రాజు, కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ మాజీ అధ్యక్షులు రత్తపల్లి యాదయ్య, నారాయణపూర్ వార్డు సభ్యులు పందుల యాదగిరి, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు బద్దుల మురళి, బిజెపి నాయకులు సూరపల్లి శివాజీ,మాజీ సర్పంచ్ కొండ్రెడ్డి నరసింహ, కుమ్మరి సంఘం అధ్యక్షులు, సిల్వేరు సైదులు, బీసీ సంక్షేమ సంఘం నాయకులు మారగొని శంకర్, పద్మశాలి సంఘం యువజన అధ్యక్షులు విడం సాయి,అఖిలభారత గౌడ సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు సూర్వి లింగస్వామి, బీసీ యువజన సంఘం మండల ప్రధాన కార్యదర్శి కొత్తబాను, మాజీ వార్డు సభ్యులు శంకర్, బీసీ యూత్ నాయకులు రాజు, మధుసూదనా చారి, గణేష్, లింగస్వామి, యశ్వంత్, రాకేష్, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

# గుండాల మండల అధికారుల సమీక్ష సమావేశం

- పాల్గొన్న అడిషనల్ కలెక్టర్ భాస్కర్ రావు.

**గుండాల, జులై 29 (వెలుతురు):**



యాదాద్రి భువనగిరి జిల్లా: గుండాల మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో మండలస్థాయి అధికారులతో అడిషనల్ కలెక్టర్ భాస్కర్ రావు సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఎల్-నినో ప్రభావం కారణంగా ఈ ఏడాది వర్షాభావ పరిస్థితులు తక్కువగా ఉండే అవకాశం ఉన్నందున ప్రతి ఇంటిలో తప్పనిసరిగా ఒక ఇంకుడు గుంతను ఏర్పాటు చేయాలని సూచించారు. అలాగే రైతులు ఆరుతడి పంటల సాగుపై దృష్టి సారించేలా అవగాహన కల్పించాలని వ్యవసాయ అధికారులకు ఆదేశించారు.మండలంలోని అన్ని శాఖల అధికారులు తమ విధులను సమర్ధవంతంగా నిర్వహిస్తూ, క్షేత్రస్థాయిలో నిరంతర సమన్వయంతో పనిచేయాలని తెలిపారు. గ్రామాలు, మండలంలో అభివృద్ధి పనులు ఎక్కడా నిలిచిపోకుండా సంబంధిత అధికారులతో తరచూ సమీక్షలు నిర్వహించాలని సూచించారు.ఈ సమావేశంలో డీపీఓ క్లస్టర్ అధికారి శ్రీనివాస్ రెడ్డి, మండల ప్రత్యేక అధికారి శ్రీనివాస్ రావు, తహసీల్దార్ హరికృష్ణ, ఎంపీడీవో చండీరాణి, పీఆర్ ఏఈ దామోదర్, మండల వ్యవసాయ అధికారి సూరజ్ కుమార్ తదితర అధికారులు పాల్గొన్నారు.

# కోమటిరెడ్డి కృష్ణారెడ్డి ప్రథమ వర్ధంతి సందర్భంగా నివాళులర్పించిన చిరుమర్తి లింగయ్య



**నార్కట్ పల్లి వెలుతురు జూలై 29:**

నార్కట్‌పల్లి మండలం బ్రాహ్మణవెల్లంల గ్రామానికి చెందిన దివంగత కోమటిరెడ్డి కృష్ణారెడ్డి ప్రథమ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు నకిరేకల్ మాజీ శాసనసభ్యులు చిరుమర్తి లింగయ్య. ఈ సందర్భంగా కోమటిరెడ్డి కృష్ణారెడ్డి సేవలను స్మరించుకుంటూ, వారి కుటుంబ సభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. కార్యక్రమంలో స్థానిక నాయకులు, గ్రామ పెద్దలు, కార్యకర్తలు మరియు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# ఎస్ఐఆర్ మండల ప్రవాస్ అభియాన్‌లో బీజేపీ బూత్ స్థాయి సమీక్ష

**మోత్కూర్, జులై 29, వెలుతురు న్యూస్ :**



బీజేపీ రాష్ట్ర పార్టీ పిలుపు మేరకు ఎస్ఐఆర్ మండల ప్రవాస్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా, బీజేపీ మోత్కూరు మండల అధ్యక్షులు జి మధుసూదన్ యాదవ్ ఆధ్వర్యంలో పనకబండ, రాగిబావి, దత్తప్పగూడెం గ్రామాల్లో బూత్ స్థాయి కార్యకలాపాలపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా శక్తి కేంద్రాల ప్రబారీలు, బూత్ స్థాయి BLA-2లతో కలిసి ఓటరు జాబితా ప్రత్యేక సవరణ (SIR) కార్యక్రమ పురోగతిని పరిశీలించారు.ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా హాజరైన మండల సంయోజకులు గౌరు శ్రీనివాస్, జిల్లా కోశాధికారి గుజ్జ సోమనసయ్య, జిల్లా నాయకులు ఏనుగు జితేందర్ రెడ్డి మాట్లాడుతూ, ప్రతి బూత్‌లో 1,200 మంది ఓటర్లకు మించకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, 18 సంవత్సరాలు పూర్తి చేసుకున్న ప్రతి అర్హ యువతి, యువకుడు తప్పనిసరిగా ఓటరుగా నమోదు అయ్యేలా ఇంటింటికీ వెళ్లి అవగాహన కల్పించాలని పార్టీ శ్రేణులకు సూచించారు.ఈ కార్యక్రమంలో పూల్లాయిగూడెం సర్పంచ్ రామలింగయ్య, పనక బండ ఉపసర్పంచ్ రాధారపు మల్లేశం, గుంటి సతీష్, ఉపేందర్, కక్కిరేణి మల్లేశం, ముక్కామల గణేష్ శ్యామల నరేష్ శివ తదితరులు పాల్గొన్నారు.

# పాటిమట్ల రైతు వేదికలో ఎల్‌నినో ప్రభావాలు – ప్రత్యామ్నాయ పంటలపై అవగాహన మరియు విత్తన మేళా

**మోత్కూర్ , జూలై 29, వెలుతురు న్యూస్ :**



మోత్కూరు మండలం పాటిమట్ల గ్రామ రైతు వేదికలో బుధవారం నాడు ఎల్.ని.నో. వలన కలిగే ప్రభావాలపై అవగాహన కార్యక్రమం మరియు ఈ సమయంలో ప్రత్యామ్నాయ పంటల ప్రోత్సాహం అదేవిధంగా విత్తన మేళా కార్యక్రమాన్ని నిర్వహించారు.తక్కువ నీటి లభ్యత ఉన్న పరిస్థితుల్లో కంది, కూరగాయలు, పూల పంటలు మరియు నీటి సదుపాయం ఉన్న పెద్ద రైతులు ఆయిల్‌పామ్ వంటి ప్రత్యామ్నాయ పంటలను సాగు చేయడం ద్వారా వర్షాభావ పరిస్థితుల ప్రభావాన్ని తగ్గించుకోవడంతో పాటు రైతుల ఆదాయాన్ని స్థిరీకరించుకోవచ్చని,రైతుల కోసం సబ్సిడీపై కంది విత్తనాలు PRG-176 రకం అనాజిపురం రైతు వేదికలో అందుబాటులో ఉంచినట్లు, సొప్ప జొన్న పశు వైద్యశాల మోత్కూరు లో సబ్సిడీ లో రైతులకు అందుబాటులో ఉన్నాయని తెలిపారు.మండల వ్యవసాయ అధికారిణి వి. కీర్తి వివరించారు. సర్పంచ్ బండ రమ మాట్లాడుతూ కంది పంట సాగు చేయాలని , ఇంటింటికి ఇంకుడు గుంతలు తీసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమానికి వ్యవసాయ విస్తరణ అధికారులు జి. కల్యాణి, ఆర్. సింహ ప్రసాద్, జి. సోమప్ప, ఆయిల్‌పామ్ ఫీల్డ్ ఆఫీసర్ మమత డీలర్లు మరియు రైతులు పాల్గొన్నారు.

# మున్సిపాలిటీకి ముఖ్యమంత్రి ధ్వారా ప్రత్యేక నిధులు మంజూరు చేపిస్తా

- ఎమ్మెల్యే మందుల సామేల్

**మోత్కూర్, జులై 29,వెలుతురు న్యూస్ :**



మోత్కూర్ మున్సిపాలిటీలో బుధవారం నాడు ఉదయం 11 గంటలకు మున్సిపల్ చైర్మన్ గడ్డం స్వప్న అధ్యక్షతన మున్సిపాలిటీ కౌన్సిల్ సాధారణ సమావేశం జరిగింది.ఈ సమావేశానికి తుంగతుర్తి నియోజకవర్గ శాసనసభ్యులు మందుల సామేల్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మందుల సామేల్ మాట్లాడుతూ పట్టణ అభివృద్ధికి డైరెక్ట్ గా ముఖ్యమంత్రి గారి వద్ద నుండి ప్రత్యేక నిధులు మంజూరు చేయిస్తానని, పట్టణములోని అన్ని వార్డులకు అభివృద్ధి నిధులను కేటాయిస్తానని అన్నారు .కౌన్సిల్ సమావేశంలో కౌన్సిల్ ఏర్పడినప్పటినుండి బుధవారం వరకు జరిగిన 1.40 కోట్ల లావాదేవీల వివరములు తెలిపారు .అదేవిధంగా కౌన్సిల్ లో 10 అంశాలు ప్రవేశపెట్టగా అన్ని అంశాలు ఏకగ్రీవంగా తీర్మానం జరిగినట్టు కమీషనర్ పేర్కొన్నారు .సమావేశంలో వైస్ చైర్మన్ పల్లెర్ల వెంకన్న,వార్డ్ కౌన్సిలర్లు కె. ప్రమీల,ఎస్. స్వామి, కె. శోభ, ఎం. అనురాధ, జి. శైలజ, పి. శ్రీవిద్య, బి. శ్రీకాంత్,ఎన్. మధు,కె. వెంకన్న, ఎం. రమణ మున్సిపల్ మేనేజర్ షహబాజ్, అకౌంటెంట్ మచ్చగిరి, మహేష్, నిఖిల్ తదితరులు పాల్గొన్నారు.

# నూతనకల్ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం

**నూతనకల్ జూలై 29 (వెలుతురు ):**

తేది 31-07-2026 ( శుక్రవారం) మండల కేంద్రంలోని "సమీరా హాస్పటల్స్" ( నాగుల్ మీరా హాస్పిటల్ ) నందు లయన్స్ కంటి హాస్పిటల్ సూర్యాపేట వారి సౌజన్యంతో నూతనకల్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించడం జరుగుతుందని ఇట్టి వైద్య శిబిరాన్ని నూతనకల్ గ్రామ మరియు పరిసర ప్రాంత ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని లయన్స్ క్లబ్ అధ్యక్షులు నాగం సుధీర్ రెడ్డి తెలిపారు. ఈ శిభిరంలో ఉచిత కంటి పరీక్షలు నిర్వహించి అవసరం ఉన్నవారికి ఉచితంగా కంటి ఆపరేషన్ లు చేయించడం జరుగుతుంది అని ఆయన తెలిపారు.

# మొబైల్ యుగంలో క్రీడల ప్రాముఖ్యత

## ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణానికి శారీరక విద్యే పునాది

**వెలుతురు నారాయణఖేడ్ జూలై 29 :**

సంగారెడ్డి జిల్లా :– ఆరోగ్యమే మహాభాగ్యం అని మన పెద్దలు చెప్పిన మాట నేటి డిజిటల్ యుగంలో మరింత సార్థకంగా కనిపిస్తోంది. ప్రపంచం సాంకేతికంగా ఎన్నడూ లేనంత వేగంగా అభివృద్ధి చెందుతున్నా, మనిషి శారీరక చలనం మాత్రం రోజురోజుకూ తగ్గిపోతోంది. ఒకప్పుడు జీవితాన్ని సులభతరం చేయడానికి రూపొందించిన మొబైల్ ఫోన్, నేడు మనిషి జీవనశైలినే మార్చివేసింది. విద్య, ఉద్యోగం, వినోదం, సమాచార మార్పిడి అన్నీ అరచేతిలోకి వచ్చాయి. అయితే ఈ సౌకర్యం మరోవైపు పిల్లలు, యువత మైదానాలకు దూరమయ్యే పరిస్థితిని సృష్టించింది.ఒకప్పుడు సాయంత్రం వేళల్లో ఆటలతో కళకళలాడిన పాఠశాల మైదానాలు, గ్రామాల ఖాళీ ప్రదేశాలు నేడు నిశ్శబ్దంగా కనిపిస్తున్నాయి. చేతిలో బ్యాట్, బంతి ఉండాల్సిన చోట మొబైల్ ఫోన్ కనిపిస్తోంది. ఈ మార్పు కేవలం జీవనశైలిలో వచ్చిన మార్పు మాత్రమే కాదు; భవిష్యత్ తరాల ఆరోగ్యానికి మోగుతున్న ప్రమాద ఘంటిక కూడా."మొబైల్ మనిషిని ప్రపంచానికి దగ్గర చేసింది... కానీ మైదానానికి మాత్రం దూరం చేసింది."ఈ పరిస్థితిని మార్చాలంటే చిన్నప్పటి నుంచే పిల్లల్లో ఆటలపై ఆసక్తిని పెంపొందించడం, శారీరక విద్యకు ప్రాధాన్యం ఇవ్వడం అత్యంత అవసరం.

శారీరక విద్య అంటే ఏమిటి?

ప్రఖ్యాత శారీరక విద్యావేత్త జెస్సీ ఫెయిరింగ్ విలియమ్స్ శారీరక విద్యను ఇలా నిర్వచించారు:

"శారీరక కార్యకలాపాల ద్వారా అందించే విద్యే శారీరక విద్య."

ఈ నిర్వచనం ప్రకారం శారీరక విద్య అనేది కేవలం ఆటలు నేర్పే పాఠ్యాంశం కాదు. ఇది శరీరం, మనస్సు, భావోద్వేగాలు, సామాజిక విలువలు, నాయకత్వ లక్షణాలను సమతుల్యంగా అభివృద్ధి చేసే సమగ్ర విద్యా ప్రక్రియ.

మరో ప్రముఖ శారీరక విద్యావేత్త చార్లెస్ ఎ. బుచర్ అభిప్రాయం ప్రకారం——

"శారీరక విద్య మొత్తం విద్యా ప్రక్రియలో అంతర్భాగం."

అంటే గణితం, సైన్స్, భాషలు ఎంత ముఖ్యమో, శారీరక విద్య కూడా అంతే ముఖ్యమని ఆయన భావించారు.

మొబైల్ వినియోగం – నిశ్శబ్ద ఆరోగ్య సంక్షోభం

ప్రస్తుతం చిన్నారుల నుంచి యువత వరకు ఎక్కువ సమయం మొబైల్ ఫోన్లు, ట్యాబ్లు, కంప్యూటర్ల ముందే గడుపుతున్నారు. ఫలితంగా శారీరక శ్రమ తగ్గి ఊబకాయం, మధుమేహం, రక్తపోటు, వెన్నునొప్పి, మెడనొప్పి, కంటి సమస్యలు, నిద్రలేమి, మానసిక ఒత్తిడి వంటి అనేక ఆరోగ్య సమస్యలు పెరుగుతున్నాయి.

ప్రపంచ ఆరోగ్య డబ్ల్యూ.హెచ్.ఓ సంస్థ సూచనల ప్రకారం, 5–17 సంవత్సరాల పిల్లలు మరియు యుక్తవయస్కులు ప్రతిరోజూ కనీసం 60 నిమిషాల మితమైన లేదా తీవ్రమైన శారీరక చలనం చేయాలి. ఈ అలవాటు శరీర దారుఢ్యాన్ని పెంచడమే కాకుండా గుండె ఆరోగ్యం, ఎముకల బలం, మానసిక ప్రశాంతతను కూడా మెరుగుపరుస్తుంది.

కానీ నేడు చాలా మంది పిల్లల రోజువారీ జీవితంలో ఆ 60 నిమిషాల మైదానం స్థానాన్ని 6 గంటల మొబైల్ వినియోగం ఆక్రమిస్తోంది.

"వ్యాయామం చేయడానికి కేటాయించిన ఒక గంట... ఆసుపత్రిలో గడపాల్సిన ఎన్నో గంటలను తగ్గిస్తుంది."

మైదానం నేర్పేది జీవిత పాఠాలు

క్రీడలు కేవలం పతకాలు సాధించడానికి మాత్రమే కాదు. అవి జీవితాన్ని ఎలా గెలవాలో నేర్పిస్తాయి. ఆటల ద్వారా క్రమశిక్షణ, సమయ పాలన, నాయకత్వం, సహనం, జట్టు భావన, ఆత్మవిశ్వాసం, పరస్పర గౌరవం వంటి విలువలు సహజంగానే అలవడతాయి.

ఆధునిక ఒలింపిక్ ఉద్యమ పితామహుడు పియెర్ డి కూబెర్టిన్

సందేశం సారాంశం

జీవితంలో ముఖ్యమైనది విజయం మాత్రమే కాదు; లక్ష్యం కోసం నిజాయితీగా పోరాడటమే.

ఈ భావన ప్రతి క్రీడాకారుడికి జీవితాంతం స్ఫూర్తినిస్తుంది.

ఆటలేని పాఠశాల... ఆత్మలేని శరీరం వంటిది .

"మైదానం పిల్లల మొదటి నాయకత్వ పాఠశాల."

"ఒక గంట మైదానంలో గడిపిన బాలుడు, గంటల తరబడి మొబైల్‌లో గడిపిన బాలుడికంటే ఆరోగ్యంగా, ధైర్యంగా, ఆత్మవిశ్వాసంతో ఎదుగుతాడు."

వ్యాయామం – ఆరోగ్యానికి సహజ ఔషధం

వ్యాయామం అనేది కేవలం క్రీడాకారులకు మాత్రమే కాదు. ప్రతి మనిషికి అవసరమైన జీవన విధానం. నడక, పరుగు, యోగా, సూర్య నమస్కారాలు, సైక్లింగ్, ఈత, సంప్రదాయ ఆటలు వంటి వ్యాయామాలు



శరీరాన్ని చురుకుగా ఉంచుతాయి.

ప్రతిరోజూ క్రమం తప్పకుండా వ్యాయామం చేయడం వల్ల——

గుండె ఆరోగ్యం మెరుగుపడుతుంది.

శరీర బరువు నియంత్రణలో ఉంటుంది.

రోగనిరోధక శక్తి పెరుగుతుంది.

ఒత్తిడి, ఆందోళన తగ్గుతాయి.

ఏకాగ్రత, జ్ఞాపకశక్తి పెరుగుతాయి.

మంచి నిద్ర అలవడుతుంది.

చెమట చుక్కలు మైదానంలో కారితే... కన్నీటి చుక్కలు ఆసుపత్రిలో కారవు

### భారతీయ మహనీయుల సందేశం

స్వామి వివేకానంద యువతలో శారీరక దృఢత్వానికి అత్యంత ప్రాధాన్యం ఇచ్చారు. బలమైన శరీరమే బలమైన మనస్సుకు పునాది అని ఆయన నమ్మకం.

భారత మాజీ రాష్ట్రపతి డా. ఏ.పి.జె. అబ్దుల్ కలాం యువత ఆరోగ్యంగా, క్రమశిక్షణతో ఎదిగితేనే దేశ భవిష్యత్తు బలపడుతుందని పలుమార్లు పేర్కొన్నారు.

భారత హాకీ దిగ్గజం మేజర్ ధ్యాన్ చంద్ జీవితం మనకు ఒక గొప్ప సందేశం ఇస్తుంది——ప్రతిభకు క్రమశిక్షణ, వినయం, నిరంతర సాధన తోడైతే ప్రపంచ స్థాయి విజయాలు సాధ్యమవుతాయి.

భారత బ్యాడ్మింటన్ దిగ్గజ కోచ్ పుల్లెల గోపీచంద్ తరచూ చెప్పే



సందేశం——

"క్రీడలు పిల్లలకు గెలుపు మాత్రమే కాదు, ఓటమిని గౌరవంగా స్వీకరించడం కూడా నేర్పిస్తాయి."

### విశ్లేషకులు చెప్పే ముఖ్యాంశాలు

విద్యా, ఆరోగ్య, క్రీడా నిపుణుల అభిప్రాయం ప్రకారం——

ప్రతిరోజూ శారీరకంగా చురుకుగా ఉండే విద్యార్థులు చదువులో మెరుగైన ఏకాగ్రతను కనబరుస్తారు.

క్రీడలు మానసిక ఒత్తిడిని తగ్గించి సంతోషకరమైన జీవనశైలిని అలవాటు చేస్తాయి.

జట్టు క్రీడలు నాయకత్వం, సామాజిక బాధ్యత, సహకార భావనను పెంపొందిస్తాయి.

చిన్నప్పటి నుంచే వ్యాయామ అలవాటు ఉంటే భవిష్యత్తులో జీవనశైలి వ్యాధుల ప్రమాదం గణనీయంగా తగ్గుతుంది.

శారీరక విద్యపై పెట్టుబడి అంటే ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణంపై పెట్టుబడి.

ఈరోజు మైదానంలో పరుగెత్తిన పిల్లవాడే... రేపు జీవితంలో ధైర్యంగా ముందుకు నడుస్తాడు.

" పుస్తకాలు జ్ఞానాన్ని ఇస్తే... క్రీడలు జీవితాన్ని గెలిచే శక్తిని ఇస్తాయి."

### తల్లిదండ్రులు – ఉపాధ్యాయుల బాధ్యత

పిల్లలకు ఖరీదైన మొబైల్ ఫోన్ కొనివ్వడం కంటే ప్రతిరోజూ కనీసం ఒక గంట ఆటలకు అవకాశం కల్పించడం గొప్ప బహుమతి.

తల్లిదండ్రులు పిల్లలతో కలిసి నడవడం, సైక్లింగ్ చేయడం, ఆటలు ఆడడం వంటి అలవాట్లను పెంపొందించాలి. ఉపాధ్యాయులు శారీరక విద్యను కేవలం మార్కుల కోసం కాదు, జీవిత నిర్మాణం కోసం బోధించాలి.

"పిల్లలకు వారసత్వంగా ఆస్తి మాత్రమే కాకుండా... ఆరోగ్యకరమైన జీవనశైలిని కూడా అందిద్దాం."

"మొబైల్ బహుమతిగా ఇవ్వడం కంటే... ఒక ఫుట్‌బాల్, వాలీబాల్ లేదా బ్యాడ్మింటన్ రాకెట్ ఇవ్వడం వారి భవిష్యత్తుకు గొప్ప పెట్టుబడి."

యువతకు సందేశం

దేశ భవిష్యత్తు తరగతి గదుల్లోనే కాదు... మైదానాల్లో కూడా రూపుదిద్దుకుంటుంది. శరీరం దృఢంగా ఉంటేనే మనస్సు చురుకుగా ఉంటుంది. ఆరోగ్యవంతమైన యువతే అభివృద్ధి చెందిన దేశానికి బలమైన పునాది.

ప్రతి విద్యార్థి రోజూ కనీసం ఒక గంట వ్యాయామం లేదా ఏదైనా ఒక క్రీడను తన దైనందిన జీవితంలో భాగం చేసుకోవాలి. గెలుపు–ఓటములు జీవితంలో భాగమే. కానీ క్రీడలు నేర్పే క్రమశిక్షణ, పట్టుదల, సహనం జీవితాంతం మనతో ఉంటాయి.

### ముగింపు

సాంకేతికత మన జీవితాన్ని సులభతరం చేస్తుంది. కానీ ఆరోగ్యవంతమైన శరీరం, చురుకైన మనస్సు, క్రమశిక్షణతో కూడిన వ్యక్తిత్వాన్ని




నిర్మించేది క్రీడలే.

నేటి పిల్లలు మొబైల్‌ను ఉపయోగించడం నేర్చుకోవాలి; అదే సమయంలో మైదానాన్ని ప్రేమించడం కూడా నేర్చుకోవాలి. ప్రతి కుటుంబం, ప్రతి పాఠశాల, ప్రతి గ్రామం, ప్రతి ప్రభుత్వం కలిసి క్రీడలకు ప్రాధాన్యం ఇస్తేనే ఆరోగ్యవంతమైన, శక్తివంతమైన భారతదేశం నిర్మాణం సాధ్యమవుతుంది.

ఈ రోజు పిల్లలకు మనం ఇచ్చే గొప్ప బహుమతి ఖరీదైన మొబైల్ కాదు... ఆరోగ్యవంతమైన బాల్యం. ఆ బాల్యాన్ని కాపాడేది ఆటలు, వ్యాయామం, శారీరక విద్య మాత్రమే.

స్ఫూర్తిదాయకమైన చివరి సూక్తులు

మొబైల్‌కు పరిమితి... మైదానానికి ప్రాధాన్యం

క్రీడలే ఆరోగ్యానికి చిరునామా... శారీరక విద్యే సమాజ పురోగతికి పునాది

నేటి మైదానాలే రేపటి మహానుభావులను తయారు చేస్తాయి.



మెత్రి శాంసన్
వ్యాయామ విద్య విభాగం
ఉస్మానియా విశ్వవిద్యాలయం, హైదరాబాద్

# భారీ వర్షాల నేపథ్యంలో లోతట్టు ప్రాంతాల్లో మేయర్ కొలగాని శ్రీనివాస్ క్షేత్రస్థాయి పరిశీలన









- **డ్రైనేజీ, వరద నీటి పారుదల పనులను వేగవంతం చేయాలి- అధికారులకు మేయర్ ఆదేశాలు**

**కరీంనగర్ వెలుతురు జూలై 29:**

కరీంనగర్ నగరంలో బుధవారం రోజున కురిసిన భారీ వర్షాల నేపథ్యంలో టూ టౌన్ సమీపంలోని నాలా, మంచిర్యాల్ చౌరస్తా నాలా, వి-పార్క్ సమీపంలోని నాలాతో పాటు నగరంలోని పలు లోతట్టు ప్రాంతాలను నగర మేయర్ శ్రీ కొలగాని శ్రీనివాస్ బుధవారం రోజున క్షేత్రస్థాయిలో పరిశీలించారు.ఈ సందర్భంగా స్మార్ట్ సిటీ ప్రాజెక్టు కింద చేపట్టిన డ్రైనేజీ, వరద నీటి పారుదల పనుల పురోగతిని సమీక్షించిన మేయర్, పెండింగ్ పనులను వేగవంతంగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. వర్షపు నీరు ఎక్కడా నిల్వ ఉండకుండా తక్షణ చర్యలు చేపట్టాలని, ప్రజలకు ఇబ్బందులు కలగకుండా శాశ్వత పరిష్కారాల దిశగా అధికారులు పనిచేయాలని సూచించారు.నీరు నిలిచే ప్రాంతాలను గుర్తించి అత్యవసర చర్యలు తీసుకోవాలని, అవసరమైతే అదనపు యంత్రాంగాన్ని వినియోగించి నీటి పారుదల వ్యవస్థను మరింత సమర్థవంతంగా నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. నగర ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా మున్సిపల్ యంత్రాంగం, డీఆర్ఎఫ్ (DRF) బలగాలు పూర్తిస్థాయిలో అప్రమత్తంగా ఉండాలని స్పష్టం చేశారు.భారీ వర్షాలు మరో రెండు రోజుల పాటు కొనసాగే అవకాశం ఉన్నందున నగర ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మేయర్ విజ్ఞప్తి చేశారు. శిథిలావస్థలో ఉన్న పాత మట్టి ఇళ్లలో నివసిస్తున్న వారు తమ భద్రత దృష్ట్యా వెంటనే సురక్షిత ప్రాంతాలకు వెళ్లాలని సూచించారు.బుధవారం రోజున 43వ డివిజన్‌లో గోడ కూలి పక్కన ఇంటి పై పడిపోగా గోడను జేసీబీ సహాయంతో పూర్తిగా తొలగించి ప్రమాదాన్ని నివారించినట్లు తెలిపారు. నగరంలోని ఇతర ప్రమాదకర భవనాలు, గోడలను కూడా గుర్తించి అవసరమైన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా మున్సిపల్ అధికారులు, సిబ్బంది 24 గంటలు అప్రమత్తంగా పనిచేయాలని మేయర్ ఆదేశించారు. అత్యవసర పరిస్థితుల్లో నగర ప్రజలు వెంటనే మున్సిపల్ కాల్ సెంటర్ నంబర్ 98499 06694 లేదా తమ సంబంధిత డివిజన్ కార్పొరేటర్‌ను సంప్రదించాలని సూచించారు. అందిన ప్రతి ఫిర్యాదుపై వెంటనే స్పందించి సమస్యలను పరిష్కరించేందుకు ప్రత్యేక బృందాలు సిద్ధంగా ఉన్నాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ వై. సునీల్ రావు గారు, కార్పొరేటర్లు పడాల శ్రీజ అజయ్ గారు , పొన్నం లక్ష్మీ మొండయ్య గారు, నునావత్ భాస్కర్ నాయక్ గారు, మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు.

# బర్దిపూర్ దత్తగిరి ఆశ్రమంలో వైభవంగా గురు పౌర్ణమి వేడుకలు

- **వేద విద్యార్థులతో పాదపూజలు.. పీఠాధిపతులకు తులాభారం...**
- **వేలాదిగా తరలివచ్చిన భక్తులు...**

**జహీరాబాద్ వెలుతురు జూలై 29:**

సంగారెడ్డి జిల్లా ఝరాసంగం మండలం బర్దిపూర్‌లోని శ్రీ దత్తగిరి మహారాజ్ ఆశ్రమంలో బుధవారం గురు పౌర్ణమి వేడుకలు అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆశ్రమంలో ఆధ్యాత్మిక కార్యక్రమాలు భక్తిశ్రద్ధల మధ్య ఘనంగా జరిగాయి.వేద పాఠశాల విద్యార్థులు తమ తల్లిదండ్రులకు పాదపూజ నిర్వహించి భారతీయ సంస్కృతిలో తల్లిదండ్రులు, గురువుల గొప్పతనాన్ని చాటిచెప్పారు. అనంతరం దత్తాత్రేయ యజ్ఞం, అనఘా దేవి వ్రతం, గురు చరిత్ర పారాయణం, దత్త యజ్ఞం పూర్ణాహుతి వంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలను వైదిక పండితుల ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ సందర్భంగా ఆశ్రమ పీఠాధిపతులు శ్రీ శ్రీ శ్రీ 1008 వైరాగ్య శిఖామణి అవధూత గిరి మహారాజ్, మహామండలేశ్వర్ డా. సిద్ధేశ్వరానందగిరి మహారాజ్లను రథంపై ఘనంగా







ఊరేగించారు. అనంతరం పీఠాధిపతులకు భక్తులు తులాభారం నిర్వహించి ప్రత్యేక పూజలు చేశారు.గురు పౌర్ణమి వేడుకల్లో తెలంగాణతో పాటు ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, మహారాష్ట్ర రాష్ట్రాల నుంచి వేలాదిగా భక్తులు తరలివచ్చారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఆశ్రమ ట్రస్టు విస్తృత ఏర్పాట్లు చేసింది. ఆధ్యాత్మిక వాతావరణంలో జరిగిన గురు పౌర్ణమి వేడుకలు భక్తిశ్రద్ధల మధ్య ఘనంగా ముగిశాయి.

# గురువులను పూజించే సంస్కారం నేర్చుకోవాలి....

- **కరీంనగర్ బార్ అసోసియేషన్ అధ్యక్షులు గడ్డం లక్ష్మణ్.**

**కరీంనగర్ వెలుతురు జూలై 29:**

గురువులను పూజించే సంస్కారాన్ని ప్రతీ ఒక్కరూ నేర్చుకోవాలని కరీంనగర్ బార్ అసోసియేషన్ అధ్యక్షులు గడ్డం లక్ష్మణ్ పేర్కొన్నారు. గురుపౌర్ణమి సందర్భంగా బుధవారం కరీంనగర్ కోర్టు ప్రాంగణంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో భాగంగా వ్యాస భగవానుని చిత్ర పటానికి పూలమాలలు వేసి, జ్యోతి ప్రజ్వలన గావించి గురుపౌర్ణమి వేడుకలు నిర్వించారు.అధ్యక్షులు లక్ష్మణ్ మాట్లాడుతూ ఏ రంగం లోనైనా రాణించాలంటే గురువు తప్పని సరని తెలిపారు. న్యాయవాద వృత్తిలో రాణించాలనుకునే వారంతా కూడా ఒక మంచి గురువును ఎంచుకుని వృత్తిలో నిష్ణాతులు కావాలని సూచించారు.న్యాయవాద వృత్తిలో 50 ఏళ్ల ప్రాక్టీస్ పూర్తి చేసుకున్న హన్మంతరావు,జీ. నారాయణ రెడ్డి, కే. మాదవరావు, కల్వకుంట్ల మనోహర్ రావ్ లను శాలువాలతో సన్మానం చేసి జ్ఞాపిక ను అందించారు.ప్రధాన కార్యదర్శి చంద్రపాటి కిరణ్ కుమార్, ఉపాధ్యక్షులు బొడ్ల గీతారాణి, బండ శివకుమార్,సాంస్కృతిక కార్యదర్శి బెజ్జెంకి శ్రీకాంత్, జాయింట్ సెక్రెటరీ సుంకె



దేవకిషన్, కమిటీ సభ్యులు మూడపల్లి అనురాద, చెల్లోజు భూమాచారి,బొజ్జ స్వామి కరుణశ్రీ,సీనియర్ న్యాయవాదులు కుసుంబ కృష్ణారావ్, తుమ్మనపల్లి లక్ష్మణ్ రావ్,కూర శ్రీనివాస్ రెడ్డి, తిరునగరి వేణుగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

# సీజనల్ వ్యాధుల నియంత్రణకు వైద్యులు, సిబ్బంది అప్రమత్తంగా ఉండి నిరంతర వైద్య సేవలు అందించాలి

- బస్తి ప్రజలకు నాణ్యమైన నిరంతర ఆరోగ్య సేవలు అందించాలి
- గర్భిణీ అని తెలియగానే గర్భిణీ స్త్రీల రిజిస్ట్రేషన్ తప్పకుండా చేయాలి.
- వైద్యాధికారులు, సిబ్బంది సమయపాలన పాటించాలి.

**హైదరాబాద్ వెలుతురు జూలై 29:**






ప్రోగ్రామ్ ఆఫీసర్స్, సీనియర్ పబ్లిక్ హెల్త్ ఆఫీసర్స్, జిల్లా క్షయ వ్యాధి నిర్మూలన వైద్యాధికారులు , పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల, బస్తీ దవాఖాన వైద్యాధికారుల తో సమీక్ష సమావేశం బుధవారం రోజున యశోద హాస్పిటల్ సికింద్రాబాద్ సమావేశ మందిరంలో నిర్వహించబడింది.ఈ సందర్భంగా జిల్లా వైద్య & ఆరోగ్య శాఖ అధికారి మాట్లాడుతూ, వివిధ జాతీయ , రాష్ట్ర ఆరోగ్య కార్యక్రమాల అమలుపై సూచికల వారిగా సమగ్ర సమీక్ష నిర్వహించారు. కార్యక్రమాల అమలులో వేగం పెంచి సత్వరమే పూర్తి చేయాలని కోరారు.ప్రజలకు నాణ్యమైన ఆరోగ్య సేవలను సమర్థవంతంగా అందించడం ప్రతి ఆరోగ్య సిబ్బంది బాధ్యత అని పేర్కొన్నారు. ప్రభుత్వ ప్రజారోగ్య కార్యక్రమాలను క్షేత్రస్థాయిలో సమర్థవంతంగా అమలు చేయాలని, గర్భిణీల సంరక్షణ,సేవలు, శిశు టీకాలు, అంటువ్యాధుల నివారణ, సీజనల్ వ్యాధుల నియంత్రణ మరియు ముందు జాగ్రత్త చర్యలలో భాగంగా కీటక జనిత వ్యాధులైన మలేరియా, డెంగీ, చికున్ గునియా పై ఇంటింటి ఆరోగ్య సర్వేలపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. సీజనల్ వ్యాధుల నియంత్రణ కు వైద్యాధికారులు, సిబ్బంది అప్రమత్తంగా ఉండి నిరంతర వైద్య సేవలు అందించాలి.అలాగే ఆరోగ్య సేవల పట్ల ప్రజల్లో మరింత అవగాహన కల్పించి, ప్రతి అర్హులైన లబ్ధిదారునికి ప్రభుత్వ ఆరోగ్య పథకాల ప్రయోజనాలు అందేలా కృషి చేయాలని ఆదేశించారూ. వర్షాకాల నేపథ్యంలో సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. వ్యాధులు రాకుండా తగు జాగ్రత్తలు తప్పకుండా తీసుకోవాలని సూచించారు.

ఓపి సేవలు ఉదయం తొమ్మిది గంటల నుండి సాయంత్రం 4 గంటలకు నిర్వహించాలని కోరారు.

మెడికల్ ఆఫీసర్స్, సూపర్ వైజరీ సిబ్బంది తప్పకుండా అన్ని ఆరోగ్య కార్యక్రమాలను పర్యవేక్షణ చేసి ఫీల్డ్ సిబ్బందికి ఎప్పటికప్పుడు సూచనలు సలహాలు ఇస్తూ మన ఆరోగ్య కార్యక్రమాల ఇండికేటర్స్ సకాలంలో పూర్తయ్యేటట్టు, చర్యలు తీసుకోవాలని కోరారు.

ఆరోగ్య సేవలు అందించడంలో వైద్యులు, ఇబ్బంది అలసత్వము వహించకూడదు అని కోరారు.

HMIS మరియు MCH పోర్టల్ లో ప్రతిరోజు సమాచారను నమోదు చేయాలి.

ప్రతి ఆరోగ్య కార్యక్రమాల లక్ష్యాలు, సాధించిన ప్రగతి గురించి పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రము వారిగా సమీక్షించడం జరిగింది. ఈ సమీక్షలలో లక్ష్యాలు సాధించని ప్రగతిపై నెల రోజులలోపు లక్ష్యాల ప్రగతి సాధించాలని సూచించారు.

ఈ సమావేశంలో డా : చల్లా దేవి జిల్లా టీబి అధికారి ,అదనపు జిల్లా వైద్యాధికారి డా:అనిత , అడిషనల్ డిఎంహెచ్ఓ (ఎయిడ్స్ &, లెప్రసీ) డాక్టర్ సరస్వతి , ప్రోగ్రామ్ ఆఫీసర్స్ డా: శ్రీధర్, డా:సాయిబాబా , శ్రీ కళా , ఆశ్రిత రెడ్డి , సీనియర్ పబ్లిక్ హెల్త్ ఆఫీసర్స్ , జిల్లా మీడియా అధికారి జక్కుల రాములు, ఇంచార్జ్ మలేరియా అధికారి ఆంజనేయులు,పాల్గొని వివిధ ఆరోగ్య కార్యక్రమాల అమలుపై సమీక్ష నిర్వహించారు. సమావేశంలో హాజరైన వైద్యాధికారులకు జిల్లా వైద్య మరియు ఆరోగ్యశాఖ అధికారి అవసరమైన సూచనలు, మార్గదర్శకాలు , దిశా నిర్దేశం చేశారు.

# మల్కంచెరువు, సిటీ వైన్స్ వాటర్‌లాగింగ్ ప్రాంతాలు, సీఓడీ పైప్‌లైన్ పనులను పరిశీలించిన సైబరాబాద్ సీపీ డాక్టర్ ఎం. రమేష్

**సైబరాబాద్ వెలుతురు జూలై 29:**



వర్షాకాలంలో ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు చర్యలను వేగవంతం చేయాలని సైబరాబాద్ పోలీస్ కమిషనర్ డాక్టర్ ఎం. రమేష్, సూచించారు.ఈ సందర్భంగా రాయదుర్గం పోలీస్ స్టేషన్ పరిధిలోని మల్కంచెరువు వాటర్‌లాగింగ్ పాయింట్, సిటీ వైన్స్ వాటర్‌లాగింగ్ ప్రాంతాన్ని, అలాగే మాదాపూర్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలో సెంటర్ ఫర్ ఆర్గనైజేషన్ డెవలప్‌మెంట్ (COD) పైప్‌లైన్ పనుల పురోగతిని సీపీ సంబంధిత సివిక్ బాడీ అధికారులతో కలిసి క్షేత్రస్థాయిలో పరిశీలించారు.వాటర్‌లాగింగ్ సమస్యకు కారణమవుతున్న అంశాలను అధికారులు వివరించగా, వర్షపు నీరు వేగంగా వెళ్లేలా అవసరమైన చర్యలను తక్షణమే చేపట్టాలని సీపీ సూచించారు. డ్రైనేజీ వ్యవస్థ సామర్థ్యాన్ని పెంచడం, నీటి ప్రవాహానికి అడ్డంకులను తొలగించడం, పనులను నిర్ణీత గడువులోగా పూర్తి చేయడం ద్వారా ప్రజలకు, వాహనదారులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని ఆదేశించారు.అలాగే సీఓడీ పైప్‌లైన్ పనులను వేగవంతం చేసి, ట్రాఫిక్‌కు అంతరాయం కలగకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. పనుల జరుగుతున్న ప్రదేశాల్లో భద్రతా ప్రమాణాలు పాటించడంతో పాటు, అవసరమైన ట్రాఫిక్ మళ్లింపులపై ప్రజలకు ముందస్తు సమాచారం అందించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.ఈ సందర్భంగా సైబరాబాద్ పోలీస్ కమిషనర్ డాక్టర్ ఎం. రమేష్, తో పాటు సైబరాబాద్ జాయింట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ (ట్రాఫిక్), సన్ ప్రీత్ సింగ్, సీఎంసీ కమిషనర్ సృజన, శేరిలింగంపల్లి ట్రాఫిక్ ఏడీసీపీ హనుమంతరావు, మాధాపూర్ ట్రాఫిక్ ఏసీపీ చంద్రశేఖర్ రెడ్డి, సీఎం సి డిప్యూటీ కమిషనర్, ఏఈ/ఏఈఈ అధికారులు, HYDRAA సిబ్బంది, ఇతర సంబంధిత శాఖల అధికారులు సంయుక్తంగా పలు ప్రాంతాలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు.

# బీసీల సమస్యలను రాజ్యాంగ కోణంలో చూడాలి

**బషీర్ బాగ్ వెలుతురు 30 జులై :**




బీసీ సమస్యలను కేవలం సంక్షేమ పథకాలకే పరిమితం చేయకుండా రాజ్యాంగ హక్కులు, విధాన రూపకల్పన, పరిపాలనలో భాగస్వామ్యం అనే విస్తృత దృక్పథంతో చూడాల్సిన అవసరం ఉందని విశ్రాంత ఐఏఎస్ అధికారి టి. చిరంజీవులు అన్నారు. బీసీల హక్కుల సాధనకు యువత డిజిటల్ వేదికలను సమర్థవంతంగా వినియోగించి ప్రజా ఉద్యమాన్ని నిర్మించాలని ఆయన పిలుపునిచ్చారు. హైదరాబాద్ గన్ ఫౌండ్రిలోని బీసీ జేఏసీ కార్యాలయంలో బీసీ సంక్షేమ సంఘం జాతీయ ఉపాధ్యక్షులు గుజ్జ సత్యం అధ్యక్షతన నిర్వహించిన కార్యాచరణ సమావేశంలో ఆయన మాట్లాడారు. సమాజంలో బీసీలకు సంబంధించిన అంశాలు జాతీయ స్థాయిలో చర్చకు వచ్చేలా ఉద్యమాలను విస్తరించాల్సిన అవసరం ఉందన్నారు. ఈ సందర్భంగా బీసీ సంక్షేమ సంఘం జాతీయ ఉపాధ్యక్షులు గుజ్జ సత్యం మాట్లాడుతూ, నీట్ ఉద్యమం స్ఫూర్తిగా బీసీల రాజ్యాంగబద్ధమైన హక్కుల సాధన కోసం దేశవ్యాప్తంగా జెన్ జీ తరహాలో డిజిటల్ ప్రజా ఉద్యమాన్ని నిర్మించాల్సిన అవసరం ఉందన్నారు. సోషల్ మీడియాను వినోదానికి మాత్రమే కాకుండా బీసీ హక్కుల సాధనకు వినియోగించాలని సూచించారు. జెన్ జీ అంటే కేవలం ఒక వయో వర్గం కాదని, అన్యాయాన్ని ప్రశ్నించే ఆలోచనకు ప్రతీక అని పేర్కొన్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో ఉద్యమాలు రోడ్లకే పరిమితం కాకుండా సోషల్ మీడియా వేదికలపైనా సమాన బలంతో కొనసాగాలని, నేటి యువత చేతిలో ఉన్న మొబైల్ ఫోన్ ప్రజాస్వామ్యంలో మార్పు తీసుకురాగల శక్తివంతమైన సాధనమని గుజ్జ సత్యం అన్నారు. బీసీ యువత డిజిటల్ ప్రపంచంలో తమ స్వరాన్ని బలంగా వినిపించి హక్కుల సాధనలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో ఏఐసీసీ నాయకులు కత్తి వెంకటస్వామి, బీసీ జేఏసీ వైస్ చైర్మన్ విజిఆర్ నారగోని, మన ఆలోచన సాధన సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు కటకం నర్సింగరావు, బీజేపీ రాష్ట్ర కన్వీనర్ కర్నాటి ధనుంజయ్, బీసీ సంఘం మహిళా విభాగం జాతీయ ఉపాధ్యక్షురాలు మట్ట జయంతి గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# మాదాపూర్ లా అండ్ ఆర్డర్ పోలీస్ స్టేషన్, మాదాపూర్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్‌ను సందర్శించిన సైబరాబాద్ సీపీ

**సైబరాబాద్ వెలుతురు జూలై 29:**



సైబరాబాద్ పోలీస్ కమిషనర్ డాక్టర్ ఎం. రమేష్, మాదాపూర్ లా అండ్ ఆర్డర్ పోలీస్ స్టేషన్, మాదాపూర్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్‌లను సందర్శించి అక్కడి మౌలిక సదుపాయాలు, ప్రజలకు అందిస్తున్న సేవలు, ట్రాఫిక్ నిర్వహణ విధానం, పోలీసు సిబ్బంది పనితీరును సమీక్షించారు.స్టేషన్ పరిసరాలను పరిశీలించిన సీపీ, ప్రజలకు మరింత సమర్థవంతమైన, పారదర్శకమైన పోలీసింగ్ అందించేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ట్రాఫిక్ రద్దీ ప్రాంతాల్లో శాస్త్రీయ పద్ధతుల్లో ట్రాఫిక్ నిర్వహణ చేపట్టి, వాహనదారులు మరియు పాదచారులకు ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.అలాగే స్టేషన్‌లలో మౌలిక వసతులను సక్రమంగా నిర్వహిస్తూ, పరిశుభ్రత, రికార్డుల నిర్వహణ, ప్రజల ఫిర్యాదుల పరిష్కారంలో వేగం, సిబ్బంది సమన్వయంపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. ప్రజలకు మరింత నాణ్యమైన సేవలు అందించడమే లక్ష్యంగా ప్రతి అధికారి బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలని సీపీ పేర్కొన్నారు.ఈ సందర్భంగా ట్రాఫిక్ ట్రైనింగ్ ఇన్‌స్టిట్యూట్ (TTI)ను కూడా సందర్శించిన సీపీ, ట్రాఫిక్ సిబ్బందికి అందిస్తున్న శిక్షణ విధానాన్ని సమీక్షించారు. విధి నిర్వహణలో వృత్తి నైపుణ్యం, మర్యాదపూర్వక ప్రవర్తన, ప్రజా సేవా దృక్పథానికి ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు.ప్రత్యేకంగా డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీల సందర్భంగా వాహనదారులు, ప్రజలతో మర్యాదగా, సంయమనంతో వ్యవహరించాలని, చట్టాన్ని కచ్చితంగా అమలు చేస్తూనే ప్రజల గౌరవాన్ని కాపాడే విధంగా విధులు నిర్వహించాలని సిబ్బందికి సూచించారు. ప్రతి చర్యలో వృత్తిపరమైన నడవడి, పారదర్శకత, బాధ్యతాయుత వైఖరి పాటించాలని తెలిపారు.ఈ సందర్భంగా సైబరాబాద్ జాయింట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ (ట్రాఫిక్) సన్‌ప్రీత్ సింగ్, ఐపీఎస్, ట్రాఫిక్–I డీసీపీ రవికుమార్, శేరిలింగంపల్లి ట్రాఫిక్ ఏడీసీపీ హనుమంతరావు, మాధాపూర్ ట్రాఫిక్ ఏసీపీ చంద్రశేఖర్ రెడ్డి, ఇతర పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ఘనంగా నారాయణ స్కూల్ హయతనగర్ బ్రాంచ్ పేరెంట్స్ డే వేడుకలు

**హైదరాబాద్, వెలుతురు జూలై 29:**






నారాయణ స్కూల్ హయత్నగర్ బ్రాంచ్ పేరెంట్స్ డే వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏజి.యం రవీంద్రబాబు, ప్రిన్సిపల్ మానస, ఈ చాంప్స్ వైస్ ప్రిన్సిపల్ కవిత, ఈ కిడ్స్ వైస్ ప్రిన్సిపల్ స్వప్న, ఇతర ఉపాధ్యాయులు, మరియు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు, నృత్యాలు, పాటలు తల్లిదండ్రులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. విద్యార్థుల ప్రతిభకు తల్లిదండ్రులు అభినందించారు. విద్యార్థుల సమగ్ర అభివృద్ధిలో తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల భాగస్వామ్యం ఎంతో ముఖ్యమని మరియు ఈరోజు మనం తల్లిదండ్రులు. దినోత్సవాన్ని ఉత్సాహంగా జరుపుకుంటున్నాం, తల్లిదండ్రులు మన జీవితానికి మొదటి గురువులు, వారి త్యాగాలు, కష్టాలు అమూల్యమైన వారిని గౌరవించడం, ప్రేమించడం, వారి మాట వినడం ప్రతి పిల్లవాడి బాధ్యత, –ఈ తల్లిదండ్రుల దినోత్సవం సందర్భంగా మన తల్లిదండ్రులకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తూ, వారిని ఎల్లప్పుడూ గౌరవించాలని పాఠశాల యాజమాన్యం పేర్కొంది.

# తాగునీటి సమస్య పరిష్కారానికి మాజీ కార్పొరేటర్ మహాలక్ష్మి రామన్ గౌడ్ చొరవ

**హైదరాబాద్ వెలుతురు జూలై 29:**



హిమాయత్‌నగర్ డివిజన్‌లోని స్ట్రీట్ నంబర్–2, ఆల్ సీడ్స్ కాలనీ, ఓల్డ్ కమెల్, సంజయ్ గాంధీ నగర్ తదితర ప్రాంతాల్లో నెలకొన్న తాగునీటి సమస్యపై స్థానికులు డివిజన్ మాజీ కార్పొరేటర్ మహాలక్షి రామన్ గౌడ్‌కు ఫోన్ ద్వారా సమాచారం అందించారు.వెంటనే స్పందించిన మహాలక్షి రామన్ గౌడ్ జలమండలి మేనేజర్ మున్నవర్‌ను ఘటనాస్థలానికి పిలిపించి, బూస్టర్‌లో ఏర్పడిన సాంకేతిక సమస్యను గుర్తించి మరమ్మతులు చేయించారు. దీంతో ఆయా ప్రాంతాల్లో తాగునీటి సరఫరా పునరుద్ధరించబడగా, ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యకు పరిష్కారం లభించింది.ఈ సందర్భంగా స్థానికులకు ఇబ్బందులు తలెత్తకుండా అవసరమైన చర్యలు తీసుకోవాలని జలమండలి అధికారులకు సూచించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు జి. రామన్ గౌడ్, జాకీ, జైస్వాల్, అభిషేక్ రెడ్డి, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# గోషామహల్ గోల్కొండ జోన్ 30 మెడికల్ అసిస్టెంట్ మెడికల్ ఆఫీసర్ గా డాక్టర్: నేహా

**బషీర్ బాగ్ వెలుతురు 30 జులై :**



**గోషామహల్ జిహెచ్ ఎం సి గోల్కొండ జోన్ 30 అసిస్టెంట్ మెడికల్ ఆఫీసర్ గా బాధ్యతలు చేపట్టిన డాక్టర్ నేహా......**

# సైనిక సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో వీర రత్న ఫౌండేషన్ నిర్వహించిన వీరనారీల మహిళా సాధికారత సదస్సు

**వెలుతురు రంగారెడ్డి జిల్లా జూలై 29:**



వీర రత్న ఫౌండేషన్ (VRF) అనేది లాభాపేక్షలేని స్వచ్ఛంద సంస్థ. దేశ రక్షణ కోసం అత్యున్నత త్యాగం చేసిన భారత సాయుధ దళాలు (Armed Forces) మరియు కేంద్ర సాయుధ పోలీసు బలగాలు (CAPF) సిబ్బంది వీరనారులు (Veer Naris) మరియు వారి పిల్లల సామాజిక, ఆర్థిక సాధికారత, సంక్షేమం మరియు అభివృద్ధి కోసం ఈ సంస్థ విశేషంగా కృషి చేస్తోంది.ఈ నేపథ్యంలో, వీరనారులు మరియు వారి కుటుంబ సభ్యులను సంస్థతో సులభంగా అనుసంధానం చేయడంతో పాటు, వారికి సంస్థ అందిస్తున్న వివిధ సంక్షేమ పథకాలు, సేవలు, వాటిని పొందే విధానం, సంస్థ లక్ష్యాలు, విలువలు, కార్యక్రమాల అమలు విధానం తదితర అంశాలపై సమగ్ర అవగాహన కల్పించేందుకు ప్రత్యేక ఒరియంటేషన్ కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమం ద్వారా వీరనారులు మరియు వారి కుటుంబాలకు దీర్ఘకాలికంగా ప్రయోజనం చేకూరేలా మార్గనిర్దేశం చేయబడింది.ఈ ఒరియంటేషన్ కార్యక్రమం 2026 జూలై 29న తెలంగాణ రాష్ట్ర సైనిక సంక్షేమ శాఖ సహకారంతో హైదరాబాద్‌లోని సోమాజిగూడ సైనిక్ ఆరామ్ ఘర్ ప్రాంగణంలో వీర రత్న ఫౌండేషన్ ప్రతినిది శ్రీమతి దీప్తి శర్మ ఆధ్వర్యంలో నిర్వహించబడింది. తెలంగాణ రాష్ట్రంలోని వీరనారులు మరియు వారి కుటుంబ సభ్యులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. మొత్తం సుమారు 30 మంది లబ్ధిదారులు హాజరై, వీర రత్న ఫౌండేషన్ అందిస్తున్న సేవలు, సంక్షేమ కార్యక్రమాలు మరియు భవిష్యత్ కార్యాచరణపై సమగ్ర అవగాహన పొందారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బ్రిగేడియర్ ఎన్.ఆర్. బాబు, డైరెక్టర్, సైనిక సంక్షేమ శాఖ, తెలంగాణ రాష్ట్రం వారు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, వీరనారులు మరియు వారి కుటుంబాల సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తూ, వారికి అవసరమైన అవగాహన కల్పిస్తున్న స్వచ్ఛంద సంస్థ వీర రత్న ఫౌండేషన్ (VRF) సేవలను అభినందించారు. ఇలాంటి కార్యక్రమాలు వీరనారులు మరియు వారి కుటుంబాలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని పేర్కొన్నారు.అలాగే, కార్యక్రమానికి హాజరైన వీరనారులు మరియు వారి కుటుంబ సభ్యులకు ఆయన కృతజ్ఞతలు తెలియజేస్తూ, సైనిక సంక్షేమ శాఖ ఎల్లప్పుడూ వారి సంక్షేమం కోసం అండగా నిలుస్తుందని హామీ ఇచ్చారు. శ్రీనేష్ కుమార్ నోరి ప్రాంతీయ సైనిక సంక్షేమ అధికారి ఇతర అధికారులు పాల్గొన్నారు.

# ఆరుట్ల గ్రామంలో మద్దెల బాలమ్మ దశదినకర్మ కార్యక్రమానికి బియ్యం పంపిణీ చేసిన బిఆర్ఆర్ ఫౌండేషన్ సభ్యులు

- పేదలకు భరోసాగా నిలబడమే బిఅర్ఆర్ ఫౌండేషన్ ముఖ్య ఉద్దేశ్యం ఫౌండేషన్ సభ్యులు బిఅర్ఎస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షులు పున్నం రాము

**మంచాల వెలుతురు జూలై 29:**



మంచాల మండలం ఆరుట్ల గ్రామనికి చెందిన మద్దెల బాలమ్మగారు అనారోగ్యం కారణంగా మర ణించారు ఈ సందర్భంగా వారికు టుంబాన్ని బి అర్ఆర్ ఫౌండేషన్ సభ్యులు పరామర్శిం చి దశదినకర్మ కార్యక్రమానికి బియ్యం పంపిణీ చేశారు ఈసందర్భంగా మాట్లాడుతూ పేద ప్రజల మేలు కొరకు నిరంతరం బిఅర్ఆర్ ఫౌండేషన్ చైర్మన్ బూడిద రామ్ రెడ్డి నిరుపేద కుటుంబాల కు ఎలాంటి ఆపదవచ్చిన ఆపద్బాంధవుడులా అండగా ఉంటారని బిఆర్ఆర్ ఫౌండేషన్సభ్యు డు పూన్నం రాము అ న్నారుఈ కార్యక్రమంలో బిఅర్ఆర్ పౌండేషన్ సభ్యుడు బిఅర్ ఎస్ పార్టీ నాయకుడుమహమ్మద్ సద్దాం బర్మాల వెంకటేష్ సాతిరీ వెంకటేష్ మహమ్మద్ షకీర్ సంతోష్ రె డ్డి అఖిల్ నికిల్ రాఖీ శ్రీ కాంత్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రపంచంలో ఇంధన ధరలు తగ్గుతున్నాయి... మోదీ ప్రభుత్వం భారత ప్రజలను ఎప్పుడు ఆదుకుంటుంది?

## పెట్రోలు, డీజిల్, ఎల్పీజీ, సీఎంజీ, కమర్షియల్ గ్యాస్ ధరలను వెంటనే తగ్గించాలి

**హైదరాబాద్ వెలుతురు జూలై 29:**

ప్రపంచవ్యాప్తంగా ముడి చమురు (Crude Oil) ధరలు గణనీయంగా తగ్గుతున్నప్పటికీ, ఆ ప్రయోజనాన్ని భారత ప్రజలకు అందించడంలో నరేంద్ర మోదీ నాయకత్వంలోని కేంద్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ (టీపీసీసీ) ప్రధాన కార్యదర్శి పి. ప్రసన్న కుమార్ శర్మ తీవ్రంగా విమర్శించారు.ప్రపంచంలోని అనేక దేశాలు పెట్రోలు, డీజిల్, ఎల్పీజీ, సీఎంజీ, పీఎన్జీ, కమర్షియల్ గ్యాస్ సిలిండర్ల ధరలను తగ్గించి ప్రజలకు ఊరట కల్పిస్తుంటే, భారతదేశంలో మాత్రం కేంద్ర ప్రభుత్వం ప్రజలపై భారాలు మోపుతూ ఖజానాను నింపుకోవడానికే ప్రాధాన్యత ఇస్తోందని ఆయన ఆరోపించారు.పెట్రోలు, డీజిల్‌పై భారీ ఎక్సైజ్ సుంకాలు విధిస్తూ, సామాన్యులు, రైతులు, కార్మికులు, ఉద్యోగులు, చిన్న వ్యాపారులు చెల్లించే ప్రతి రూపాయినీ కేంద్ర ప్రభుత్వం పిండుకుంటోందని విమర్శించారు. అంతర్జాతీయ మార్కెట్‌లో ముడి చమురు ధరలు తగ్గినప్పుడు ఆ లాభం ప్రజలకు ఎందుకు అందించడం లేదని ఆయన ప్రశ్నించారు.ఇంధన ధరలు తగ్గితే రవాణా ఖర్చులు తగ్గుతాయి, నిత్యావసర వస్తువుల ధరలు తగ్గుతాయి, వ్యవసాయ వ్యయం తగ్గుతుంది, చిన్న పరిశ్రమలు, వ్యాపారాలకు ఊరట లభిస్తుంది. కానీ ప్రజలకు ఉపశమనం కల్పించే నిర్ణయాలు తీసుకోవడంలో కేంద్ర ప్రభుత్వం ఆసక్తి చూపడం లేదని ఆయన అన్నారు.ప్రజల నుంచి వసూలు చేస్తున్న భారీ పన్నులతో కేంద్ర ప్రభుత్వం లక్షల కోట్ల రూపాయల ఆదాయాన్ని సమకూర్చుకుంటున్నప్పటికీ అదే ప్రజలకు ఉపశమనం కల్పించే విషయంలో మాత్రం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని ఆయన విమర్శించారు.

**కాంగ్రెస్ పార్టీ తరపున కేంద్ర ప్రభుత్వాన్ని మేము స్పష్టంగా డిమాండ్ చేస్తున్నాము:**

- పెట్రోలు, డీజిల్ ధరలను వెంటనే గణనీయంగా తగ్గించాలి.
- గృహ వినియోగ ఎల్పీజీ సిలిండర్ ధరను సామాన్య కుటుంబాలకు అందుబాటులోకి తీసుకురావాలి.
- సీఎంజీ, పీఎన్జీ, కమర్షియల్ గ్యాస్ సిలిండర్ల ధరలను తగ్గించి రవాణా, వ్యాపార రంగాలకు ఊరట కల్పించాలి.
- అంతర్జాతీయ మార్కెట్‌లో ముడి చమురు ధరల తగ్గుదల వల్ల కలిగే ప్రయోజనాన్ని పూర్తిగా దేశ ప్రజలకు బదిలీ చేయాలి.

ప్రజల కష్టార్జిత ధనాన్ని పన్నుల రూపంలో వసూలు చేయడం మాత్రమే ప్రభుత్వ బాధ్యత కాదు. ప్రపంచ మార్కెట్‌లో ధరలు తగ్గినప్పుడు ఆ ప్రయోజనాన్ని కూడా ప్రజలకు అందించడం ప్రభుత్వ ధర్మం. ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం ప్రజల పట్ల బాధ్యతాయుతంగా వ్యవహరించి ఇంధన ధరలను తగ్గించి దేశ ప్రజలకు తక్షణ ఉపశమనం కల్పించాలని టీపీసీసీ ప్రధాన కార్యదర్శి పి. ప్రసన్న కుమార్ శర్మ డిమాండ్ చేశారు.



టీపీసీసీ ప్రధాన కార్యదర్శి పి. ప్రసన్న కుమార్ శర్మ డిమాండ్

# హుస్నాబాద్ మండలంలోని అన్ని గ్రామాల సమగ్ర అభివృద్ధికి ప్రత్యేక చర్యలు తీసుకోవాలి






- **గ్రామాల్లో అధికారులు నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదు - మంత్రి పొన్నం ప్రభాకర్**

**హుస్నాబాద్, వెలుతురు జూలై 29:**

హుస్నాబాద్ మండలంలోని అన్ని గ్రామాల సమగ్ర అభివృద్ధికి ప్రత్యేక కార్యాచరణ రూపొందించి, మంజూరైన అభివృద్ధి పనులను నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి శ్రీ పొన్నం ప్రభాకర్ అధికారులను ఆదేశించారు. హుస్నాబాద్ మండల ప్రజా పరిషత్ కార్యాలయం లో జరిగిన సమీక్షా సమావేశంలో గ్రామాల అభివృద్ధికి తీసుకోవాల్సిన చర్యలపై అధికారులకు దిశా నిర్దేశం చేశారు. ప్రజా సమస్యల పరిష్కారంలో అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే సహించేది లేదని స్పష్టం చేశారు. ప్రస్తుత వాతావరణ పరిస్థితులు, తాగునీటి సమస్యలు, వ్యవసాయ రంగం, విద్యుత్ సరఫరా, రవాణా సౌకర్యాలు, పంచాయతీరాజ్, రోడ్లు, విద్యా రంగం, ఉపాధి హామీ పనులు, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం తదితర అంశాలపై సమీక్ష నిర్వహించారు. ముందస్తు అనుమతి లేకుండా సమావేశానికి గైర్హాజరైన విద్యుత్ శాఖ ఏఈ తీరుపై మంత్రి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.గ్రామ సభలకు సైతం ఏఈ హాజరుకావడం లేదని సర్పంచులు మంత్రి దృష్టికి తీసుకురాగా, ప్రజలకు అందుబాటులో ఉండకుండా నిర్లక్ష్యం వహించే అధికారులపై చర్యలు తప్పవని స్పష్టం చేశారు. శాతవాహన యూనివర్సిటీ పనుల కోసం రూ.15 లక్షలు చెల్లించినప్పటికీ ఇప్పటివరకు విద్యుత్ కనెక్షన్ ఎందుకు ఇవ్వలేదని మంత్రి అధికారులను నిలదీశారు. సంబంధిత సమస్యను వెంటనే పరిష్కరించి విద్యుత్ కనెక్షన్ అందించాలని ఆదేశించారు.హుస్నాబాద్ మండలంలో మంజూరైన 240 ఇందిరమ్మ ఇండ్లలో ఇప్పటికే 210 ఇండ్ల నిర్మాణ పనులు కొనసాగుతున్నాయని అధికారులు మంత్రికి వివరించారు. మిగిలిన ఇండ్ల పనులను వెంటనే ప్రారంభించాలని, నిర్లక్ష్యం చేస్తే ఆయా ఇళ్ల మంజూరులను రద్దు చేయాల్సి వస్తుందని హెచ్చరించారు. ఇండ్ల నిర్మాణాన్ని పూర్తి చేసిన గ్రామాలకే తదుపరి విడతలో ప్రాధాన్యతనిస్తూ అదనపు ఇండ్లను మంజూరు చేసేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు.పంచాయతీరాజ్, ఆర్అండ్‌బీ శాఖలకు సంబంధించిన పెండింగ్ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని, పెండింగ్ టెండర్ల ప్రక్రియను వేగవంతం చేయాలని మంత్రి సూచించారు. గ్రామాల్లో మంజూరైన అభివృద్ధి పనులు ఎక్కడికక్కడ నిలిచిపోకుండా అధికారులు నిరంతరం పర్యవేక్షించాలని ఆదేశించారు.పొట్లపల్లి, పందిళ్ళ, కోహెడ రూట్లలో తక్షణమే ఆర్టీసీ బస్సు సర్వీసులు ప్రారంభించేందుకు చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను మంత్రి ఆదేశించారు. హుస్నాబాద్ నియోజకవర్గంలో ఈ ఊరికి బస్సు రాలేదు అనే మాట నా దృష్టికి రావద్దని స్పష్టం చేశారు. ప్రతి గ్రామానికి రవాణా సౌకర్యం అందేలా ప్రణాళికాబద్ధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు.ఎల్‌నినో ప్రభావంతో భవిష్యత్తులో నీటి ఎద్దడి తలెత్తే అవకాశం ఉన్న నేపథ్యంలో, తాగునీటి సమస్యలు రాకుండా ముందస్తు ప్రణాళికతో చర్యలు చేపట్టాలని మంత్రి సూచించారు. రైతులకు ఆరుతడి పంటల సాగుపై విస్తృత అవగాహన కల్పించాలని, తక్కువ నీటితో అధిక దిగుబడి వచ్చే పంటలను ప్రోత్సహించాలని తెలిపారు.హుస్నాబాద్ మండలానికి సమీపంలో నర్మేటలో ఆయిల్ ఫామ్ ఫ్యాక్టరీ ఉన్నందున, మండలంలోని గ్రామాల్లో ఆయిల్ ఫామ్ సాగును విస్తృతంగా పెంచేందుకు చర్యలు తీసుకోవాలని మంత్రి సూచించారు. ఆయిల్ ఫామ్ సాగుకు అందుబాటులో ఉన్న సబ్సిడీలు, విత్తనాలు, ఎరువులు, ప్రభుత్వ ప్రోత్సాహకాలపై రైతులకు అవగాహన కల్పించాలని అధికారులను ఆదేశించారు. ఉపాధి హామీ పథకం కింద గ్రామీణ ప్రాంతాల్లో ఇంకుడు గుంతలు, బోర్‌వెల్ రీఛార్జ్ పిట్లు ఏర్పాటు చేసి భూగర్భ జలాల పెంపునకు చర్యలు తీసుకోవాలని మంత్రి సూచించారు. ప్రతి గ్రామంలో జలశక్తి సంరక్షణ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని, నీటి సంరక్షణలో ముందుండే గ్రామాలు అభివృద్ధిలోనూ ముందంజలో ఉంటాయని పేర్కొన్నారు. రెండున్నర ఎకరాలకు పైగా వ్యవసాయ భూమి ఉన్న అర్హులైన రైతులు ప్రభుత్వ నిబంధనల మేరకు రూ.2.50 లక్షల సహాయంతో వ్యవసాయ బావులను తవ్వుకునే అవకాశాన్ని సద్వినియోగం చేసుకునేలా అవగాహన కల్పించాలని సూచించారు.ప్రభుత్వ పాఠశాలల్లో అవసరమైన అదనపు తరగతి గదులు, కిచెన్ షెడ్ల నిర్మాణానికి చర్యలు తీసుకోవాలని మంత్రి ఆదేశించారు. పాఠశాలల్లో మౌలిక సదుపాయాల సమస్యలను గుర్తించి వెంటనే పరిష్కరించాలని, ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య పెరిగేలా ప్రత్యేక చర్యలు చేపట్టాలని తెలిపారు. విద్యార్థులకు మెరుగైన విద్య, సౌకర్యాలు అందించడంలో అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. గ్రామ సర్పంచులు, ప్రజాప్రతినిధులు గ్రామాల్లో పెండింగ్‌లో ఉన్న అభివృద్ధి పనులపై ప్రత్యేక దృష్టి సారించి, మంజూరైన పనులను సకాలంలో పూర్తి చేయాలని మంత్రి కోరారు. గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న ప్రతి సమస్యను సమష్టిగా చర్చించి పరిష్కరించుకుందామని, హుస్నాబాద్ మండలంలోని అన్ని గ్రామాల అభివృద్ధికి ప్రభుత్వం పూర్తి సహకారం అందిస్తుందని స్పష్టం చేశారు.ఈ సమావేశంలో స్పెషల్ ఆఫీసర్ కొండల్ రెడ్డి, ఎంపీడీఓ సురేష్, ఏఎంసీ చైర్మన్ తిరుపతి రెడ్డి, ఫ్యాక్స్ చైర్మన్ శివయ్య, ఆత్మ కమిటీ చైర్మన్ ఐలయ్య, సర్పంచులు, ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# తెలంగాణ ప్లానింగ్ బోర్డు వైస్ చైర్మన్ డాక్టర్ జి చిన్నారెడ్డి గారిని సన్మానించిన ఎంబి కృష్ణ యాదవ్

**హైదరాబాద్ వెలుతురు జూలై 29:**



ఖైరతాబాద్ ప్రభుత్వ డిగ్రీ కాలేజ్ అసోసియేట్ ప్రొఫెసర్ గంట జలంధర్ రెడ్డి గారు పదవీ విరమణ సందర్భంగా తెలంగాణ ప్లానింగ్ బోర్డు వైస్ చైర్మన్ డాక్టర్ జి చిన్నారెడ్డి గారు కళాశాలకు విచ్చేసిన తరుణంలో తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం హైదరాబాద్ జిల్లా బ్రాంచ్ అధ్యక్షుడు ఎంబి కృష్ణ యాదవ్ డాక్టర్.జి చిన్నారెడ్డి గారిని మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించారు. వారితో పాటు పదవీ విరమణ పొందుతున్న అసోసియేట్ ప్రొఫెసర్ మరియు కవి గంట జలంధర్ రెడ్డి గారిని బహు దీర్ఘకాలం అధ్యాపక వృత్తిలో తన యొక్క వృత్తి ధర్మాన్ని నిర్వహించిన సందర్భంగా ప్రభుత్వ సేవలో వివిధ అభివృద్ధి కార్యక్రమాలు, వివిధ సామాజిక దృక్పథలో పుస్తకాలను రాసి ప్రచురించిన విషయాన్ని బట్టి అభినందిస్తూ విధి నిర్వహణలో పదవీ విరమణ అనంతరం ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో జీవించాలని ఆకాంక్షించారు. ఇట్టి కార్యక్రమంలో టి.జి.వో జిల్లా సంయుక్త కార్యదర్శి డాక్టర్ క్రొత్త విద్యాసాగర్, రమణారెడ్డి, రాజ్ మోహన్ కందారం, అధ్యాపకులు శ్రీనివాస్, రమణ, తేజ్పాల్ సింగ్, కళాశాల యన్.సి.సి ఆఫీసర్ కెప్టెన్ శ్రీనివాస్ ఫిజికల్ డైరక్టర్ మల్లేష్ , యన్.సి.సి క్యాడెట్స్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ రామదూత ఛారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం – 5,000 మందికి అన్నదాన సేవశ్రీ రామదూత ఛారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం – 5,000 మందికి అన్నదాన సేవ



**హైదరాబాద్ వెలుతురు జూలై 29:**



ప్రజాసేవే పరమావధిగా పనిచేస్తున్న శ్రీ రామదూత ఛారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఈ రోజు ఉచిత వైద్య శిబిరం విజయవంతంగా నిర్వహించబడింది. సమాజంలోని ఆపన్నులకు, అవసరంలో ఉన్న వారికి చేయూతనందించడమే ట్రస్ట్ ప్రధాన లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించింది.ఈ వైద్య శిబిరానికి సిటిజన్ స్పెషాలిటీ హాస్పిటల్, నల్లగండ్ల మరియు స్మార్ట్ విజన్ ఐ హాస్పిటల్, వెస్ట్ మారేడుపల్లి సంస్థలు భాగస్వాములై విశేష సహకారం అందించాయి.శిబిరంలో పాల్గొన్న ప్రజలకు సాధారణ ఆరోగ్య పరీక్షలు,ఈసీజీ (ECG) పరీక్షలు,కంటి పరీక్షలు నిర్వహించడంతో పాటు అవసరమైన ఉచిత మందులను పంపిణీ చేశారు. నిపుణులైన వైద్యులు ప్రజలకు ఆరోగ్య పరిరక్షణపై విలువైన సూచనలు, సలహాలు అందించారు.అదేవిధంగా, ఈ కార్యక్రమంలో భాగంగా సుమారు 5,000 మంది ప్రజలకు అన్నదాన సేవ నిర్వహించి ట్రస్ట్ తన సేవా సంకల్పాన్ని చాటుకుంది.ఈ సందర్భంగా ట్రస్ట్ ప్రతినిధులు మాట్లాడుతూ, సమాజంలోని నిరుపేదలు, వృద్ధులు, అనారోగ్యంతో బాధపడుతున్న వారికి నిరంతరం సేవలందించడమే శ్రీ రామదూత ఛారిటబుల్ ట్రస్ట్ లక్ష్యమని, భవిష్యత్తులో కూడా ఇటువంటి సేవా కార్యక్రమాలను మరింత విస్తృతంగా నిర్వహిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన వైద్య బృందాలకు, స్వచ్ఛంద సేవకులకు, భాగస్వామ్య సంస్థలకు మరియు సహకరించిన ప్రతి ఒక్కరికీ ట్రస్ట్ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేసింది



# ఆరుట్ల తెలంగాణ పబ్లిక్ పాఠశాలలో గురుపూర్ణిమ సందర్భంగా మల్‌రెడ్డి యువశక్తి నేతృత్వంలో కార్యక్రమం ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించిన ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి

- ఆరుట్ల తెలంగాణ పబ్లిక్ పాఠశాల తెలంగాణ రాష్ట్రానికే గర్వకారణం
- విద్యార్థుల విద్య భవిష్యత్తు ప్రభుత్వంఎన్నినిధులైన మంజూరు చేస్తుంది
- ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి

**మంచాల వెలుతురు జూలై 29:**

మంచాల మండలం ఆరుట్ల గ్రామంలో గురుపూర్ణిమ సందర్భం గాతెలంగాణ పబ్లిక్ స్కూల్‌లో జరిగిన ఇన్‌స్పైర్-2026 కార్యక్ర మం స్ఫూర్తిదాయక వాతావరఉత్సాహభరితంగా సాగింది మ ల్‌రెడ్డి యువశక్తి నేతృత్వంలో మల్‌రెడ్డి అభిషేక్‌రెడ్డి సారథ్యంలోఆరుట్ల టీపీఎస్‌లో జరిగిన ఈ కార్యక్రమానికి ఇబ్రహీంపట్నం శాసనసభ్యులు మల్‌రెడ్డి రంగారెడ్డి ప్రముఖ వ్యక్తిత్వ వికాస నిపు ణులు ఆకెళ్ల రాఘవేంద్ర జిల్లా అడిషనల్ కలెక్టర్ కిరణ్మయి జిల్లా విద్యాధికారి వెంకటేశ్వర్లు ఇబ్ర హీంపట్నం ఏసీపీ కె.వి.రాజుతో పాటు ఇతర అధికారులు ప్రజాప్రతినిధులు హాజరయ్యారు రా ష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేసిన ఈపాఠశాలలో ఇరవై గ్రామాలకు పైగా చెందిన విద్యార్థులు సుమారు రెండు వేల మంది వరకు ఉండగాఈకార్యక్రమంలో పన్నెండు వందల మంది వరకు పాల్గొన్నారు ఉదయం పదిన్నరకు జ్యోతి ప్రజ్వలన అనంతరం వందే మాతరంతె లంగాణ రాష్ట్ర గీతాలపనతో కార్యక్రమం ప్రారంభమైంది ఈసందర్భంగా వ్యక్తిత్వ వికాస నిపు ణులు ఆకెళ్ల రాఘవేంద్రగారు మోటివేషనల్ సెషన్ ద్వారా విద్యార్థులకు జీవితంలో ఉన్నత శి ఖరాలను అధిరోహించేందుకు అవసరమైన మార్గదర్శకత్వం అందించారుతనదైన శైలిలోఆకెళ్ల గారు సుమారుగా గంటన్నరపాటు ఏకధాటిగా మాట్లాడుతూ విద్యార్థులను ఆలో చింపజేశారు లక్ష్యాన్ని నిర్దేశించుకోవడం క్రమశిక్షణను అలవర్చుకోవడం ఆత్మవిశ్వాసంతో ముందుకుసాగడం సమయాన్ని సద్వినియోగం చేసుకోవడం వంటి జీవితాన్ని మలిచే విలువలను ఎంతో సరళంగా ఉదా హరణలతో వివరించారుఆయన ప్రతి మాటకు విద్యార్థులు చప్పట్లతో స్పందించగా సభా ప్రాంగణంమొత్తం ఉత్సాహంతో మార్మోగింది ఆకెళ్ళ రాఘవేంద్ర సందేశాలు విద్యార్థుల్లో స్ఫూర్తి జ్వాలను రగిలించాయి.తల్లిదం డ్రులనుగురువులను గౌరవించేలా విద్యార్థులతో ప్రమాణం చే యించారు లక్ష్యాన్ని ఎలా నిర్దేశించుకోవాలనే అంశాన్ని చిన్నారులకు అర్థమయ్యేలా సరళం గా వివరించారు వేలాది మంది వి ద్యార్థుల మధ్య తిరుగుతూ


ఆరుట్ల పబ్లిక్ పాఠశాలలు ప్రసంగిస్తున్న ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి


ఆరుట్ల తెలంగాణ పబ్లిక్ పాఠశాలలు ప్రసంగిస్తున్న మల్ రెడ్డి అభిషేక్ రెడ్డి


ఆరుట్ల తెలంగాణ పబ్లిక్ పాఠశాలలో విద్యార్థులతో కలిసి భోజనం చేస్తున్న ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి


ఆరుట్ల తెలంగాణ పబ్లిక్ పాఠశాలలు ప్రసంగిస్తున్న ఇబ్రహీంపట్నం ఏసిపి రాజు


ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యేకు స్వాగ తం పలుకుతున్న ఆరుట్ల కాంగ్రెస్ పార్టీ నాయకులు

స్ఫూర్తిదాయక కథలద్వారా మార్గ నిర్దేశం చేశారు సుదీర్ఘంగా ఆయన ఉపన్యాసం సాగుతున్నా పిల్లలు ఎక్కడ కూడా విసుగుచెం దకుండా ఆకెళ్ల గారి ప్రతిమాటకు చప్పట్ల ద్వారా ప్రతిస్పందిస్తూ వచ్చారు సామాజిక స్పృహతో పిల్లల భవిత కోసంఇన్‌స్పైర్-2026 పేరుతో మల్‌రెడ్డి అభిషేక్‌రెడ్డి నిర్వహించిన కార్యక్రమం ప ట్ల అభినం దనలు తెలిపిన ఆకెళ్ల గారు ఎక్కడా ఇబ్బందులు తలెత్తకుండా ఏర్పాట్లు చేసిన పా ఠశాల ఉపా ధ్యాయులను సిబ్బంది కృషిని కొనియాడారు గురుపూర్ణిమ సందర్భంగా ఉపాధ్యా యులకు ఘన సన్మానం ఇన్‌స్పైర్-2026 కార్యక్రమంలో భాగంగా గురుపూర్ణిమ సందర్భంగా తె లంగాణ పబ్లిక్ స్కూల్ ఉపాధ్యా యులకు మల్ రెడ్డి యువశక్తి నేతృత్వంలోఘనంగా సన్మాన కార్యక్రమం జరిగింది ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి మల్‌రెడ్డి అభిషేక్‌రెడ్డి ఆకెళ్ల రాఘవేంద్రగా రి తో పాటు పాఠశాలకు చెందిన అరవైకి పైగాఉపాధ్యా యులను శాలువాలతో సన్మానించారు వి ద్యార్థులకు ప్రోత్సాహకంకార్యక్ర మంలో భాగంగా మల్‌రెడ్డి అభిషేక్‌రెడ్డి తెలంగాణ పబ్లిక్ స్కూ ల్‌లో ఉన్న రెండు వేల మందికి పైగా విద్యార్థులకు ప్రోత్సాహకంగా విద్యాసామాగ్రిని అందజేశా రు జ్యామెట్రీ బాక్సులు.వాటర్ బాటిల్స్ తో పాటు ఇతర వస్తువులను విద్యార్థులందరికీ పంపి ణీ చేశారువి ద్యా ర్థులతో కలిసి ఎమ్మెల్యేమల్‌రెడ్డి మధ్యాహ్నభోజనం కార్యక్రమం అనంతరం పాఠశా లలోని డైనింగ్ హాల్‌లో విద్యార్థులతో కలిసిఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి మధ్యహ్న భో జనం చేశారు పిల్లల్ని పక్కన కూర్చోబెట్టుకుని భోజనం చేసిన ఎమ్మెల్యేప్రతిరోజు ఎలాంటి ఆ హారం అందిస్తున్నారని అడిగి తెలుసుకున్నారు ప్రభుత్వ నిబంధనల మేరకు మెనూ ఉంటుం దాలేదాఅని అడిగి తెలుసుకున్నారు ప్రతిరోజూ ఇదే తరహాలోవి ద్యార్థులకు పౌష్టికాహారం అం దిం చాలని ప్రధానోపాధ్యాయులు గిరిధర్ గౌడ్ కు ఎమ్మెల్యే సూచించారు ఈకార్యక్రమంలో గడ్డి అన్నారం మార్కెట్ కమిటీ చైర్మన్ చిలక మధుసూదన్ రెడ్డి ఇబ్రహీం పట్నం మార్కెట్ కమిటీ చై ర్మన్ కంబాలపల్లి గురునాథ్ రెడ్డి డైరెక్టర్ సాతిరి ఎల్లేష్ ఆరుట్ల గ్రామ సర్పంచ్ మానిపాటి శోభ కుమార్ ఉపసర్పంచ్ నూకంరాజు ముదిరాజ్ గ్రామపం చాయతీ వార్డు సభ్యులు ఇందిరమ్మ క మిటీసభ్యులు కాంగ్రెస్ పార్టీ మంచాల మండలం అధ్యక్షుడు ఎద్మనరేందర్ రెడ్డి రాష్ట్రనాయకు డు కొంగర విష్ణువర్ధన్ రెడ్డి మహిళా కాంగ్రెస్ రాష్ట్రకార్యదర్శి గుండెమోని జయమ్మ మల్లేష్ ము దిరాజ్ జిల్లా అధికార ప్రతినిధి రమాకాంత్ రెడ్డి మంచాల మండలం కిసాన్ సెల్ అధ్యక్షుడు కా వాలి బుగ్గ రాములు ముదిరాజ్. ఆరుట్ల కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు నూకం బాలరాజ్ ముదిరాజ్ ప్రధానకార్యదర్శి చిందం శ్రీశైలం మంచాల మండలం యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు రా వుల రాఘవ నాయకులు మారగోని మాసయ్యగౌడ్ గుడ్డిమల్ల చంద్రయ్య ముదిరాజ్ మార సు రేష్ వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## గురుపౌర్ణమి మహోత్సవంలో కుటుంబ సమేతంగా పాల్గొన్న జనసేన నాయకులు ముమ్మారెడ్డి ప్రేమ్ కుమార్


**కూకట్ పల్లి జూలై 29 వెలుతురు:**



గురుపౌర్ణమి మహోత్సవాన్ని పురస్కరిం చుకుని కేపీహెచ్‌బీ కాలనీ 2వ రోడ్డులోని శ్రీ శ్రీ శ్రీ షిరిడి సాయిబాబా దేవాలయంలో నిర్వహించిన ప్రత్యేక పూజలు భక్తిశ్రద్ధల మధ్య ఘనంగా జరిగాయి. ఈ వేడుకల్లో కూకట్‌పల్లి నియోజకవర్గ జనసేన పార్టీ కంటెస్ట్ ఎమ్మెల్యే ముమ్మారెడ్డి ప్రేమ్ కుమార్ కుటుంబ సమేతంగా పాల్గొని స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.దేవాలయ కమిటీ అధ్యక్షులు ఎల్. నాగేశ్వ రరావు, ఎల్. రాజా ఆహ్వానం మేరకు ఆలయానికి విచ్చేసిన ప్రేమ్ కుమార్ దంపతులు తీర్థప్రసాదాలు స్వీకరించి, అనంతరం నిర్వహించిన అన్నప్రసాద వితరణ కార్యక్రమంలో పాల్గొని భక్తులకు సేవలందించారు. ఈ సందర్భంగా దేవాలయ కమిటీ సభ్యులు ముమ్మారెడ్డి ప్రేమ్ కుమార్ దంపతులను శాలువాతో ఘనంగా సత్కరించి తమ కృతజ్ఞతలు తెలిపారు. గురుపౌర్ణమి సందర్భంగా గురువుల ఆశీస్సులు సమాజానికి మార్గదర్శ కమని, శాంతి, సామరస్యం, సేవాభావంతో ముందుకు సాగాలని ప్రేమ్ కుమార్ ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు కొల్లా శంకర్, దుత్త శంకర్, సుంకర సాయి, సురేందర్‌తో పాటు ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## పరిమి వెంకయ్య దశదినకర్మలో పాల్గొన్న మాజీ కార్పొరేటర్ గొట్టిముక్కల వెంగల్‌రావు

**కూకట్ పల్లి జూలై 29 వెలుతురు:**



కేపీహెచ్‌బీ కాలనీ కి చెందిన పి.వి. శ్రీ రమణ తండ్రి పరిమి వెంకయ్య దశదినకర్మ కార్యక్రమం బుధవారం కుటుంబ సభ్యులు, బంధుమిత్రుల సమక్షంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కూకట్‌పల్లి బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, మాజీ కార్పొరేటర్ గొట్టిముక్కల వెంగల్‌రావు హాజరై పరిమి వెంకయ్య చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి ఘన నివాళులర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వెంగల్‌రావు మాట్లాడుతూ, స్వర్గీయ పరిమి వెంకయ్య ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుణ్ణి ప్రార్థించారు. కుటుంబ సభ్యులకు ఈ విషాదాన్ని తట్టుకునే మనోధైర్యం ప్రసాదించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు, బంధువులు, మిత్రులు, స్థానిక ప్రముఖులు, శ్రేయోభిలాషులు పాల్గొన్నారు.

## యజ్ఞ వరాహస్వామి దేవాలయ వెబ్‌సైట్‌ను ప్రారంభించిన నగర మేయర్ కొలగాని శ్రీనివాస్

**కరీంనగర్ వెలుతురు జూలై 29:**



కరీంనగర్ నగరంలోని ప్రసిద్ధ యజ్ఞ వరాహస్వామి దేవాలయం లో దేవాలయ వెబ్‌సైట్‌ను నగర మేయర్ కొలగాని శ్రీనివాస్ గారు ప్రారంభించారు. ఈ సందర్భంగా దేవాలయ అభివృద్ధి, భక్తులకు మెరుగైన సేవలందించడంలో సాంకేతిక పరిజ్ఞానం వినియోగం ఎంతో ఉపయోగకరమని మేయర్ పేర్కొన్నారు.దేవాలయ వెబ్‌సైట్ ద్వారా భక్తులు ఆలయ కార్యక్రమాలు, పూజా వివరాలు, సేవలు మరియు ఇతర సమాచారాన్ని సులభంగా తెలుసుకునే అవకాశం కలుగుతుందని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ వై. సునీల్ రావు, మాజీ డిప్యూటీ మేయర్ గుగ్గిళ్లపు రమేష్, కార్పొరేటర్ తోట అనిల్, దేవాలయ కమిటీ సభ్యులు మరియు ఇతర ప్రముఖులు పాల్గొన్నారు.దేవాలయ కమిటీ సభ్యులు వెబ్‌సైట్ ప్రారంభించిన మేయర్ కొలగాని శ్రీనివాస్‌కు కృతజ్ఞతలు తెలియజేశారు.

## చెరువుగా మారినా ఖేడ్ బైపాస్ రోడ్డు

**బైపాస్ రోడ్డుపై నిలిచిన వర్షపు నీటిలో నిలబడి నిరసన తెలిపిన బిఆర్ఎస్ లీడర్ ఖేడ్ మాజీ ఎమ్మెల్యే మహారెడ్డి భూపాల్ రెడ్డి**

**వెలుతురు నారాయణఖేడ్ జూలై 29 :**



సంగారెడ్డి జిల్లా :- గత రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలతో నారాయణఖేడ్ పట్టణంలోని బైపాస్ రోడ్డు పూర్తిగా చెరువును తలపించేలా మారిందని, ప్రజలు నిత్యం ప్రాణాలను పణంగా పెట్టి ప్రయాణించాల్సిన పరిస్థితి ఏర్పడిందని గౌరవ నారాయణఖేడ్ మాజీ శాసనసభ్యులు శ్రీ మహారెడ్డి భూపాల్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. బైపాస్ రోడ్డుపై నిలిచిన వర్షపు నీటిలోనే నిలబడి నిరసన వ్యక్తం చేస్తూ ప్రభుత్వ నిర్లక్ష్యాన్ని తీవ్రంగా తప్పుబట్టారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి మాట్లాడుతూ నేను ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో నారాయణఖేడ్ అభివృద్ధే లక్ష్యంగా బైపాస్ రోడ్డు సహా అనేక ప్రధాన రోడ్లకు నిధులు మంజూరు చేయించి, పనులు ప్రారంభించేలా చర్యలు తీసుకున్నాం. కానీ ప్రభుత్వం మారిన తర్వాత స్థానిక ఎమ్మెల్యే సంజీవ్ రెడ్డి పూర్తిగా అభివృద్ధిని పక్కనబెట్టి ప్రజా సమస్యలను గాలికొదిలేశారు. కమిషన్లకే ప్రాధాన్యత ఇస్తూ కాంట్రాక్టర్లపై ఒత్తిడి తెచ్చి పనులు నిలిపివేయడంతో నేడు ప్రజలు ఈ దుస్థితిని అనుభవిస్తున్నారు." అని తీవ్ర విమర్శలు చేశారు. బైపాస్ రోడ్డుపై భారీ గుంతలు ఏర్పడి వాటిలో వర్షపు నీరు నిలిచిపోవడంతో వాహనదారులు, పాదచారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ముఖ్యంగా ఈ రహదారి సమీపంలో పాఠశాలలు, ఆసుపత్రులు ఉండటంతో విద్యార్థులు, రోగులు, వృద్ధులు, గర్భిణీలు నిత్యం ప్రాణభయంతో ప్రయాణించాల్సి వస్తోందని అన్నారు. పట్టణంలోని అనేక ప్రాంతాల్లో కూడా రోడ్లు పూర్తిగా దెబ్బతిని గుంతలమయంగా మారాయని, వర్షం పడితే నీరు నిలిచి ప్రజల రాకపోకలకు తీవ్ర అంతరాయం కలుగుతోందని పేర్కొన్నారు. మున్సిపాలిటీ పూర్తిగా విఫలమైందని, రోజువారీ చెత్తను సకాలంలో తొలగించకపోవడంతో వర్షపు నీటితో కలిసి దుర్వాసన వెదజల్లుతూ దోమలు పెరిగి ప్రజల ఆరోగ్యానికి ముప్పుగా మారిందని మండిపడ్డారు.అలాగే పట్టణ ప్రజలకు సకాలంలో తాగునీరు కూడా అందడం లేదని, తాగునీటి కోసం ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతు న్నారని అన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో మిషన్ భగీరథ పథకం ద్వారా ప్రతి ఇంటికి స్వచ్ఛమైన తాగునీరు అందించడంతో పాటు పట్టణంలో అవసరమైన నీటి ట్యాంకులను నిర్మించి ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకున్నామని, కానీ ప్రస్తుతం ఆ వ్యవస్థను పూర్తిగా నిర్లక్ష్యం చేశారని విమర్శించారు."ప్రజలు ఎదుర్కొంటున్న ఈ సమస్యలను ప్రభుత్వం, స్థానిక ఎమ్మెల్యే వెంటనే పరిష్కరించాలి. దెబ్బతిన్న రోడ్లను అత్యవసరంగా పునర్నిర్మించి, పట్టణంలో పారిశుద్ధ్యాన్ని మెరుగుపరచి, తాగునీటి సమస్యను వెంటనే పరిష్కరించాలి. ప్రజల సమస్యలను ఇకపై కూడా నిర్లక్ష్యం చేస్తే బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నారాయణఖేడ్ ప్రజల తరపున పెద్ద ఎత్తున ఆందోళనలు, నిరసనలు చేపడతాం. ప్రజల కోసం ఎంతవ రకైనా పోరాడతాం." అని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు విఠల్‌రావు పటేల్, మాజీ మున్సిపల్ చైర్మన్ నజీబ్, పట్టణ పార్టీ అధ్యక్షులు నగేష్ సేట్, మాజీ మున్సిపల్ కో-ఆప్షన్ సభ్యులు లయక్, రాజు నాయక్, రవీందర్ రెడ్డి, మల్గొండ తదితరులు పాల్గొన్నారు.

## రహదారులు గుంతలమయం... కాంగ్రెస్ పాలన వైఫల్యానికి నిదర్శనం

- ఎన్నికల హామీలు మరిచిపోయారు...
- రహదారిని వెంటనే నిర్మించాలని మాజీ ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ వై. నరోత్తం డిమాండ్...


**జహీరాబాద్ వెలుతురు, జూలై 29:**







సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ నియోజకవర్గంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను పూర్తిగా విస్మరించి ప్రజా సమస్యలను గాలికొదిలేసిందని మాజీ ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ వై. నరోత్తం తీవ్రస్థాయిలో విమర్శించారు. అభివృద్ధి పేరుతో గొప్పలు చెప్పుకుంటున్న ప్రభుత్వం క్షేత్రస్థాయిలో ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను పట్టించుకోవడం లేదని, ముఖ్యంగా రహదారుల దుస్థితి ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిదర్శనమని అన్నారు.బుధవారం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, డబుల్ బెడ్‌రూమ్ కాలనీ, రాంనగర్, శేఖాపూర్, మాల్చేలం మీదుగా వెళ్లే జహీరాబాద్-కుంచారం ప్రధాన రహదారి పూర్తిగా గుంతలమయంగా మారి ప్రజలకు తీవ్ర ఇబ్బందులు కలిగి స్తోందన్నారు. ప్రతిరోజూ వందలాది మంది ఉద్యోగులు, విద్యార్థులు, రైతులు, వ్యాపారులు ఈ మార్గంలో ప్రయాణిస్తు న్నప్పటికీ ప్రభుత్వం కనీస మరమ్మతులు కూడా చేపట్టక పోవడం దురదృష్టకరమని ఆవేదన వ్యక్తం చేశారు.ఈ రహదారిపై ప్రయాణించడం అంటే ప్రాణాలను అరచేతిలో పెట్టుకుని వెళ్లడమేనని, ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందో తెలియని పరిస్థితి నెలకొందన్నారు. వర్షాల కారణంగా గుంతలు నీటితో నిండిపోవడంతో ద్విచక్ర వాహనదారులు తరచూ ప్రమాదాలకు గురవుతున్నారని, ప్రజల ప్రాణ భద్రతపై ప్రభుత్వానికి ఏమాత్రం చిత్తశుద్ధి లేదని విమర్శించారు.గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ఈ రహదారి నిర్మాణానికి నిధులు మంజూరై పనులు ప్రారంభ దశకు చేరుకున్నాయని, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రాజకీయ కక్షసాధింపుతో ఆ పనులను నిలిపి వేసిందని ఆరోపించారు. అభివృద్ధి పనులను అడ్డుకోవడం వల్లే ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు.ఎన్నికల సమయంలో అభివృద్ధి, సంక్షేమం పేరుతో ఎన్నో హామీలు ఇచ్చిన కాంగ్రెస్ నాయకులు అధికా రంలోకి వచ్చిన తర్వాత వాటిని పూర్తిగా మరిచిపోయారని, ప్రజల సమస్యలను పరిష్కరించాల్సిన పాలకులు రాజకీయ ప్రయోజనాలకే పరిమితమయ్యారని ఆరోపించారు.ఇప్ప టికైనా జిల్లా యంత్రాంగం, సంబంధిత ఆర్&బీ అధికారులు వెంటనే స్పందించి జహీరాబాద్-కుంచారం రహదారి పనులను యుద్ధ ప్రాతిపదికన చేపట్టాలని వై. నరోత్తం డిమాండ్ చేశారు. ప్రజా సమస్యలను ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తే బీఆర్ఎస్ పార్టీ ప్రజలతో కలిసి ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తుందని హెచ్చరించారు.



# ల్యాప్ ట్యాప్‌ను ఒళ్లో పెట్టుకుంటున్నారా?

ల్యాప్ ట్యాప్ లేకుండా ప్రస్తుతం ఎవరూ ఉండటం లేదు. అంతగా ల్యాప్ ట్యాప్ దైనందిన జీవితంలో భాగంగా మారిపోయింది. వర్క్ ఫ్రం హోం కల్చర్ వచ్చిన తర్వాత ల్యాప్ ట్యాప్ వాడకం మరింత పెరిగింది. అయితే ల్యాప్ ట్యాప్ ను చాలా మంది ఒళ్లో పెట్టుకొని పనిచేస్తుంటారు. ఇది చాలా డేంజర్ అని నిపుణులు హెచ్చరిస్తున్నారు. దీనివల్ల లేనిపోని వ్యాధుల బారిన పడాల్సి వస్తుందని ఆరోగ్య నిపుణులు అయటన్నారు. ఆరోగ్య నిపుణుల అభిప్రాయం ప్రకారం.. ల్యాప్టాప్ ను గంటల తరబడి మగవారు ఒడిలో పెట్టుకోవడం వల్ల వారి పునరుత్పత్తి ఆరోగ్యంపై చెడు ప్రభావం పడుతుంది. నిరంతరం వేడికి గురికావడం వల్ల వృషణాల్లో ఉష్ణోగ్రత పెరుగుతుంది. అలాగే పురుషుల స్పెర్మ్ కౌంట్ తగ్గుతుంది. అలాగే స్మెర్మ్ నాణ్యత కూడా చాలా వరకు తగ్గుతుంది. ఎందుకంటే పురుష పునరుత్పత్తి వ్యవస్థ ఉష్ణోగ్రత వైవిధ్యాలకు చాలా సున్నితంగా ఉంటుంది. స్పెర్మ్ ఉత్పత్తి, పనితీరుకు వాతావరణం చల్లగా ఉండటం అవసరమని నిపుణులు చెబుతున్నారు. ల్యాప్ టాప్ ను ఒడిలో పెట్టుకున్నప్పడు దాని నుంచి వచ్చే వేడి వృషణాల్లో ఉష్ణోగ్రతను పెంచుతుంది. ఇది 'స్క్రోటల్ హైపర్థెర్మియా' అని పిలువబడే సమస్యకు దారితీస్తుంది. ఇది ఫలదీకరణానికి ఆటంకం కలిగిస్తుంది. అలాగే స్పెర్మ్ ఉత్పత్తి కూడా బాగా తగ్గుతుంది. అంతేకాకుండా ల్యాప్ టాప్ లు తరచుగా విద్యుదయస్కాంతత్వాన్ని విడుదల చేస్తాయి. ఇది స్పెర్మ్ ఆరోగ్యాన్ని ప్రతికూలంగా ప్రభావితం చేస్తుందని నిపుణులు చెబుతున్నారు. ల్యాప్ టాప్ రేడియేషన్ కు ఎక్కువగా గురికావడం వల్ల ఆక్సీకరణ ఒత్తిడి పెరుగుతుంది. ఇది స్పెర్మ్ కణాలను నాశనం చేస్తుంది. అలాగే వాటి చలనశీలత తగ్గుతుంది. పనితీరు కూడా ప్రభావితం అవుతుంది. అయితే ల్యాప్ టాప్ నుంచి వచ్చే వేడి, రేడియేషన్ స్పెర్మ్ నాణ్యత, పరిమాణాన్ని ఎలా ప్రభావితం చేస్తాయనే దానిపై మరిన్ని పరిశోధనలు అవసరం. కానీ ల్యాప్ టాప్ ను మీ ఒడిలో పెట్టుకోవడం వల్ల కలిగే నష్టాలను తగ్గించడానికి మీరు ప్రయత్నం చేయాలని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. సంతానోత్పత్తి సమస్యలు రాకూడదంటే పురుషులు ల్యాప్ టాప్ ను ఒడిలో అస్సలు పెట్టుకోకూడదు.

## నల్లవాగు ప్రాజెక్టును సందర్శించిన గౌరవ శాసనసభ్యులు

- **ఖేడ్ ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి**

**వెలుతురు నారాయణఖేడ్ జూలై 29 :**

సంగారెడ్డి జిల్లా :- నారాయణఖేడ్ నియోజకవర్గం సిర్గాపూర్ మండల పరిధిలోని నల్లవాగు ప్రాజెక్టులో గత వారం రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాలకు సిర్గాపూర్ మండల పరిధిలోని నల్లవాగు ప్రాజెక్టులోకి భారీగా వర్షపు నీరు చేరింది. ఈ నేపథ్యంలో ఈరోజు గౌరవ నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి ప్రాజెక్టును, నీటి మట్టాన్ని స్థానిక రైతులతో కలిసి క్షేత్రస్థాయిలో సందర్శించి, పరిశీలించారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే గారితో పాటు సిర్గపూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సర్పంచ్ శ్రీనివాస్ రావు,శ్యామ్ ముదిరాజ్,బండారి సాయిలు, నరేందర్ సర్పంచ్లు,వినోద్ పాటిల్, నరసింహారెడ్డి సిడిసి మజి చైర్మన్,మోహన్ రెడ్డి, జిత్తు రెడ్డి,జైరాజ్,కృష్ణ ఎస్సీ సెల్ అధ్యక్షులు,పురుషోత్తం,జలీల్, తదితర ముఖ్య నాయకులు ప్రజా ప్రతినిధులు వివిధ శాఖ అధికారులు, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు ప్రజలు రైతులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.





## జహీరాబాద్‌లో మాస్టర్ ప్లాన్ అమలు వేగం.. ఆక్రమణలపై కమిషనర్ సీరియస్

- **భవాని మందిర్ రోడ్, హనుమాన్ మందిర్ రోడ్‌లలో ఆకస్మిక తనిఖీలు...**
- **మాస్టర్ ప్లాన్ ప్రకారం 40 ఫీట్ రహదారి పరిధిలో ఆక్రమణల గుర్తింపు...**

**జహీరాబాద్,మెట్రో న్యూస్, జూలై 29:**

జహీరాబాద్ పట్టణంలో మాస్టర్ ప్లాన్ అమలులో భాగంగా భవాని మందిర్ రోడ్, హనుమాన్ మందిర్ రోడ్‌లలో ప్రతిపాదిత 40 ఫీట్ రహదారి వెడల్పు మేర ఆక్రమణలను గుర్తించేందుకు బుధవారం మున్సిపల్ కమిషనర్ జి. ప్రభాకర్ ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించారు.ఈ తనిఖీల్లో టౌన్ ప్లానింగ్ అధికారి శ్రీనివాస్ రావు, టీపీఎస్ మంజు భార్గవి, టౌన్ ప్లానింగ్ సిబ్బంది పాల్గొన్నారు. మాస్టర్ ప్లాన్ ప్రకారం రహదారి అలైన్‌మెంట్‌ను పరిశీలించిన అధికారులు, ప్రతిపాదిత 40 ఫీట్ల రహదారి పరిధిలో ఉన్న ఆక్రమణలను గుర్తించి, నిబంధనల మేరకు అవసరమైన చర్యలు చేపట్టాలని సంబంధిత సిబ్బందికి ఆదేశాలు జారీ చేశారు.భవిష్యత్తులో ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా, పట్టణ అభివృద్ధికి అనుగుణంగా రహదారులను ఆక్రమణల రహితంగా ఉంచేందుకు చర్యలు కొనసాగుతాయని మున్సిపల్ అధికారులు తెలిపారు.



# శనగపిండి ప్యాక్‌తో చర్మం నిగనిగ

శనగపిండిని వంటల్లోనే కాదు.. ఫేస్ ప్యాక్ గా కూడా వాడుకోవచ్చు. ఇది చర్మాన్ని కాంతివంతం చేయడమే కాకుండా, ముడతలను తొలగిస్తుంది. మొటిమలను తగ్గిస్తుంది. ఈ పదార్థం సహజ స్క్రబ్‌గా కూడా పనిచేస్తుంది. ఇది డెడ్ స్కిన్ సెల్స్ ను తొలగించి చర్మానికి తక్షణ మెరుపునిస్తుంది. చర్మాన్ని మృదువుగా, ప్రకాశవంతంగా మార్చడంలో శనగపిండి ప్రయోజనకరంగా ఉంటుంది. శనగపిండి చర్మాన్ని శుభ్రపరుస్తుంది. పొడిబారకుండా చేస్తుంది మరియు జిడ్డును తొలగిస్తుంది. కాబట్టి మీ రోజువారీ చర్మ సంరక్షణ దినచర్యలో శనగపిండి చేర్చుకోండి. మీ చర్మాన్ని అందంగా మార్చుకోండి. సహజమైన ఉత్పత్తి అయినందున, ఈ పదార్థం మీ చర్మానికి హాని కలిగించదు. కానీ ఎల్లప్పుడూ కొత్త ఉత్పత్తిని వర్తించే ముందు ప్యాచ్ టెస్ట్ చేయడాన్ని పరిగణించండి.



### టాన్‌ను తొలగిస్తుంది:

వేసవిలో టాన్ నివారించడం కష్టం. ఈ సహజ పదార్థం ఈ సమస్య నుండి మిమ్మల్ని కాపాడుతుంది. పొడి చర్మం ఉన్నవారైతే పాలలో కలిపి అప్లై చేయాలి. జిడ్డు చర్మం ఉన్నవారు పెరుగులో శెనగపిండిని కలిపి రాస్తే టాన్ పోతుంది. దాంపత్యంలో అస్థిరతకు కారణం భార్య లేదా భర్త? ఈ అలవాట్లను ఈరోజు మానేయండిదాంపత్యంలో అస్థిరతకు కారణం భార్య లేదా భర్త? ఈ అలవాట్లను ఈరోజు మానేయండి. మొటిమలకు ప్రధాన కారణం అధిక నూనె ఉత్పత్తి. శనగ పిండిని మీ చర్మంపై అప్లై చేయడం వల్ల దానిలోని శోషక గుణాల వల్ల మొటిమలను నివారించవచ్చు. చర్మానికి అప్లై చేసినప్పుడు, ఇది అదనపు నూనెను గ్రహిస్తుంది మరియు మృదుత్వాన్ని తొలగిస్తుంది. మటన్ లివర్ పెప్పర్ ఫ్రై ఇలా చాలా సింపుల్ గా రుచిగా తయారుచేసుకోండి. కఠినమైన రసాయనాలకు బదులుగా మృత చర్మ కణాలను వదిలించుకోవడానికి శనగ పిండిని సహజ స్క్రబ్‌గా దీన్ని వాడుకోవచ్చు.

# ఫిల్టర్ కాఫీ ఇలా తయారు చేయండి

**ఫిల్టర్ కాఫీ ఇష్టపడేవారు ఎందరో.. ఏ ఫేమస్ రెస్టారెంట్ లోనో తాగడం తప్ప.. ఇంట్లో స్వయంగా తయారు చేసుకోవడం చాలా మందికి తెలిసి ఉండదు. అందుకే ఇంట్లోనే ఫిల్టర్ కాఫీని ఎలా చేసుకోవాలో ఈ కథనంలో తెలుసుకుందాం..**

**కావలసిన పదార్థాలు**
**కాఫీ పొడి, పాలు,**
**చక్కెర - 2 టేబుల్ స్పూన్లు, నీరు - 1/2 కప్పు**
**కాఫీ చేయు యంత్రము (కాఫీ మిషన్)**




### ఫిల్టర్ కాఫీ ఎలా తయారు చేయాలి?

1. ముందుగా ఫిల్టర్ కాఫీ చేయడానికి కాఫీ మేకర్ కావాలి. కాఫీ తయారీదారులు ఆన్‌లైన్‌లో తక్కువ ధరలకు అందుబాటులో ఉన్నాయి. మీరు కేవలం రూ. 500కే బెస్ట్ కాఫీ మేకర్‌స్‌ని పొందవచ్చు. స్టీల్ కాఫీ మేకర్ కలిగి ఉండటం మంచిది. ఈ కాఫీ మేకర్ లోపల రెండు చెంచాల కాఫీ పొడి వేసి మూతతో నొక్కండి. ఒక పాత్రలో కొంచెం నీళ్లు పోసి స్టవ్ మీద పెట్టాలి. నీటిని వేడెక్కనివ్వండి.

2. కాఫీ మేకర్‌లో వెచ్చని నీటిని పోసి మూత మూసివేయండి. మీరు ఎంత తక్కువ నీరు కలుపుకుంటే, కాఫీ అంత స్ట్రాంగ్ గా ఉంటుంది. అంటే ఎక్కువ నీరు కలిపితే కాఫీ స్ట్రాంగ్ గా ఉండదు. పల్చగా ఉంటుంది.

3. తర్వాత ఒక పాత్రలో పాలు పోసి స్టవ్ మీద పెట్టాలి. అందులో పంచదార వేసి మరిగించాలి. పాలు మరుగుతున్నప్పుడు, కాఫీ మేకర్ నుండి డికాక్షన్ తీసి, ఒక గ్లాసులో వేసి, మరుగుతున్న పాలను అందులో వేయండి. రెండు సార్లు బాగా తిరగొట్టాలి. ఫిల్టర్ కాఫీ రెడీ అయిపోయినట్టే.

# 2 కోట్ల ఆఫర్‌ను వదులుకున్న సాయి పల్లవి..

సహజ నటనతో అలరించే సౌత్ స్టార్ హీరోయిన్ సాయి పల్లవి, గతంలో ఒక ప్రముఖ ఫెయిర్‌నెస్ క్రీమ్ బ్రాండ్ ఇచ్చిన రూ.2 కోట్ల భారీ యాడ్ ఆఫర్‌ను తిరస్కరించిన సంగతి తాజాగా సోషల్ మీడియాలో మళ్లీ వైరల్ అవుతోంది.
ఈ నిర్ణయం వెనుక బలమైన కారణాన్ని పంచుకుంటూ, చర్మరంగం కంటే ఆత్మవిశ్వాసమే ముఖ్యమని తెలిపారు. చిన్నతనంలో తన చెల్లెలు తెల్లబడటం కోసం ఇష్టం లేని ఆహారాన్ని తింటూ పడిన తపన తనను తీవ్రంగా కలిచివేసిందని, అందుకే చిన్నపిల్లల మనస్సుల్లో చర్మ రంగుపై అపోహలు పెంచే ప్రకటనలకు దూరంగా ఉండాలని నిర్ణయించుకున్నట్లు చెప్పారు.
'ప్రేమమ్' చిత్రంలో తన ముఖంపై మొటిమలు ఉన్నప్పటికీ ప్రేక్షకులు అందించిన ఆదరణ తనలో నిండైన ధైర్యాన్ని నింపిందని, డబ్బు కోసం తన సూత్రాలను, అభిమానుల నమ్మకాన్ని వదులుకోలేనని స్పష్టం చేశారు. సహజత్వానికి ప్రాధాన్యమిచ్చే ఆమె విలువలకు నెటిజన్లు ప్రశంసలు కురిపిస్తున్నారు.



# రిషబ్ శెట్టికి ఐఎఫ్‌ఎఫ్‌ఎం 'లీడర్‌షిప్ ఇన్ సినిమా' అవార్డ్

'కాంతార' చిత్రంతో దేశవ్యాప్తంగా గుర్తింపు తెచ్చుకున్నారు కన్నడ నటుడు, దర్శకుడు రిషబ్ శెట్టి. తాజాగా ఆయనకు అంతర్జాతీయ వేదికపై అరుదైన గౌరవం దక్కింది. ఆస్ట్రేలియాలోని 'ఇండియన్ ఫిల్మ్ ఫెస్టివల్ ఆఫ్ మెల్‌బోర్న్' 2026లో 'లీడర్‌షిప్ ఇన్ సినిమా' అవార్డుకు ఆయన ఎంపికయ్యారు. ఆగస్టు 13న మెల్‌బోర్న్‌లో జరిగే వేడుకకు ముఖ్య అతిథిగా హాజరై పురస్కారాన్ని అందుకోనున్నారు.
భారతీయ సంస్కృతి, సంప్రదాయాలను ప్రతిబింబించే కథలను ప్రపంచానికి చాటిచెప్పినందుకు



ఐఎఫ్‌ఎఫ్‌ఎం ఆయనను ఈ అవార్డుకు ఎంపిక చేసింది. ఈ అరుదైన గౌరవం దక్కడం పట్ల రిషబ్ ఆనందం వ్యక్తం చేశారు.
''ఈ అవార్డుకు ఎంపికకావడం ఎంతో గర్వంగా భావిస్తున్నాను. సంస్కృతి, సంప్రదాయాలను చూపించడానికి నేను ఎప్పుడూ కథలనే మార్గంగా ఎంచుకుంటాను. మన మూలాలకు సంబంధించిన కథలు ప్రపంచ వ్యాప్తంగా ప్రేక్షకులకు చేరడం ఎంతో సంతోషాన్నిస్తోంది. మెల్‌బోర్న్ వేడుకల్లో తోటి సినీ ప్రముఖులు, ప్రేక్షకులతో కలిసి పాల్గొనేందుకు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నాను'' అని పేర్కొన్నారు.

# మాట్లాడే ముందు ఆలోచించుకోవాలి..

## కంగనా వ్యాఖ్యలపై సోనూ సూద్

జెన్-జీ పై భాజపా ఎంపీ, బాలీవుడ్ నటి కంగనా రనౌత్ చేసిన వివాదాస్పద వ్యాఖ్యలపై ప్రముఖ నటుడు సోనూసూద్ స్పందించారు. నటులను స్టార్లను చేసేది యువతేనని, వారిని గౌరవించాలని అన్నారు. ఓ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ.. కంగనా వ్యాఖ్యల వివాదంపై తన అభిప్రాయాన్ని పంచుకున్నారు. తొలుత ఆమె చేసిన వ్యాఖ్యలను తాను వినలేదని చెప్పారు. యువతను ఉద్దేశించి కంగనా గట్టర్ జనరేషన్ అనే పదాన్ని వాడినట్లు విలేకరులు చెప్పగా ఆయన తీవ్రంగా స్పందించారు.
''ఆమె నిజంగా ఆ మాట అని ఉంటే అది చాలా సిగ్గుచేటు. అలా మాట్లాడాల్సింది కాదు. నోరు జారే ముందు ఒకటికి రెండుసార్లు ఆలోచించుకోవాలి. నటులకు గుర్తింపు తెచ్చేది యువతీ యువకులే. వారు మీ వెన్నంటి ఉన్నంత కాలమే మీరు ఎదుగుతారు. వారి మద్దతు లేకపోతే కష్టమవుతుంది. కాబట్టి అందరినీ కలుపుకొని పోవాలి. వృత్తి ఏదైనా సరే.. ప్రజలతో మమేకమైనప్పుడే దానికి ఓ అర్థం ఉంటుంది. ప్రజలే దేవుళ్లు. మాట్లాడే ముందు ఒకటికి రెండుసార్లు ఆలోచించుకోవాలి'' అని హితవు పలికారు.
ఇటీవల జంతర్‌మంతర్ తదితర ప్రాంతాల్లో నిరసనలు చేస్తున్న యువతను ఉద్దేశించి కంగనా రనౌత్ సోషల్ మీడియాలో తీవ్ర వ్యాఖ్యలు చేసిన విషయం తెలిసిందే. ''జెన్ జీ నిరసనకారుల రీల్స్ వాంతులు తెప్పించేలా ఉన్నాయి. వారు మాట్లాడే విధానం, వాడే భాష నేనెప్పుడూ చూడలేదు. యువత స్వేచ్ఛను దుర్వినియోగం చేస్తోంది. వీరు చదువుల్లోనూ రాణించలేరు. వీళ్ల వల్ల సమాజానికి ఎలాంటి ఉపయోగం లేదు'' అని కంగనా విమర్శించారు. ఈ వ్యాఖ్యలు ఇటీవల తీవ్ర దుమారం రేపాయి.



# కామన్వెల్త్ గేమ్స్ 2026: సెమీఫైనల్‌కు దూసుకెళ్లిన సాక్షి చౌదరి..

## భారత్‌కు మరో పతకం ఖాయం


కామన్వెల్త్ గేమ్స్ 2026లో భారత బాక్సింగ్ దళం పతకాల పంట పండిస్తోంది. బుధవారం జరిగిన మహిళల 51 కేజీల క్వార్టర్ ఫైనల్ మ్యాచ్‌లో భారత బాక్సర్ సాక్షి చౌదరి అద్భుత ప్రదర్శనతో సెమీఫైనల్‌కు అర్హత సాధించింది. నార్తర్న్ ఐర్లాండ్‌కు చెందిన కెట్లిన్ ఫ్లైయర్స్‌తో జరిగిన ఈ పోరులో ఆరంభం నుండే పూర్తి ఆధిపత్యం చెలాయించిన సాక్షి, 5-0 తేడాతో ఏకగ్రీవ నిర్ణయంతో ఘనవిజయం సాధించింది. కామన్వెల్త్ గేమ్స్ బాక్సింగ్ నిబంధనల ప్రకారం సెమీఫైనల్ చేరిన ప్రతి అథ్లెట్‌కు కనీసం కాంస్య పతకం లభిస్తుంది. దీంతో సాక్షి చౌదరి భారత్‌కు మరో పతకాన్ని ఖాయం చేసింది.
మూడు రౌండ్ల పాటు సాగిన ఈ మ్యాచ్‌లో సాక్షి తన సుదీర్ఘ రీచ్, వేగవంతమైన పంచ్‌లతో ప్రత్యర్థిని నిరంతరం ఒత్తిడిలోకి నెట్టింది. ఐదుగురు జడ్జిలు మూడూ రౌండ్లలోనూ సాక్షికి అనుకూలంగా తీర్పునిచ్చారు. గాయాల కారణంగా గడిచిన కొన్ని కామన్వెల్త్ క్రీడలకు దూరమైన 26 ఏళ్ల సాక్షి, ఈసారి తనకు లభించిన అవకాశాన్ని పతకంగా మలుచుకుని తన క్రీడా జీవితంలో ప్రధాన మైలురాయిని చేరుకుంది. మ్యాచ్ ముగిసిన అనంతరం ఆమె స్పందిస్తూ, "కాంస్య పతకం ఖాయమైనప్పటికీ సంతృప్తి చెందను, శుక్రవారం జరిగే సెమీఫైనల్లో విజయం సాధించి పతకం రంగును పసిడిగా మార్చడమే నా తదుపరి లక్ష్యం" అని ధీమా వ్యక్తం చేసింది.
ఈ విజయంతో గ్లాస్గో కామన్వెల్త్ క్రీడల్లో భారత్‌కు ఐదో బాక్సింగ్ పతకం ఖాయమైంది. ఇదివరకే లవ్లీనా బోర్గోహైన్ (75 కేజీలు), ప్రీతి పవార్ (54 కేజీలు), ప్రియా ఘంగాస్ (60 కేజీలు), జదుమణి సింగ్ (పురుషుల 55 కేజీలు) సెమీస్ చేరి పతకాలను ఖాయం చేసుకున్నారు. రింగ్‌లో భారత బాక్సర్లు ప్రదర్శిస్తున్న వ్యూహాత్మక ఆట తీరు, కనబరుస్తున్న పోరాట పటిమ రాబోయే మ్యాచ్‌ల్లో మరిన్ని స్వర్ణ పతకాలను అందించేలా కనిపిస్తోంది. శుక్రవారం జరగనున్న సెమీఫైనల్ పోరులో కెనడాకు చెందిన అంబర్-జేన్ వాల్‌తో సాక్షి చౌదరి తలపడనుంది.



# బ్రాండ్ వాల్యూలో ఆర్సీబీ ఆల్‌టైమ్ రికార్డు


## $300 మిలియన్ల మార్కు దాటిన తొలి క్రికెట్ జట్టు

ప్రపంచంలోనే అత్యంత ఆకర్షణీయమైన క్రికెట్ లీగ్ 'ఇండియన్ ప్రీమియర్ లీగ్' బిజినెస్ విలువ అంతర్జాతీయ వేదికపై సరికొత్త రికార్డును తిరగరాసింది. ప్రముఖ అంతర్జాతీయ ఇన్వెస్ట్‌మెంట్ బ్యాంక్ 'హౌలిహాన్ లోకే' విడుదల చేసిన 2026 నివేదిక ప్రకారం, లీగ్ మొత్తం బిజినెస్ ఎంటర్‌ప్రైజ్ విలువ 11.4 శాతం వృద్ధితో 20.6 బిలియన్ డాలర్లకు (సుమారు రూ. 1,97,024 కోట్లు) చేరింది. కాగా, లీగ్ బ్రాండ్ విలువ 10.3 శాతం పెరిగి 4.3 బిలియన్ డాలర్లకు ఎగబాకింది. అమెరికాకు చెందిన ఎన్‌ఎఫ్‌ఎల్ తర్వాత మ్యాచ్ ప్రాతిపదికన అత్యధిక విలువ కలిగిన లీగ్‌గా ఐపీఎల్ తన స్థానాన్ని మరింత పదిలం చేసుకుంది. ఇటీవల బ్లాక్‌స్టోన్, ఆదిత్య బిర్లా గ్రూప్ వంటి దిగ్గజ సంస్థల కన్సార్టియం ఆర్సీబీని $1.78 బిలియన్ల (రూ. 14,800 కోట్లు) భారీ ధరకు దక్కించుకోవడం లీగ్ వ్యాపార సామర్థ్యానికి నిదర్శనంగా నిలిచింది.
ఫ్రాంచైజీల బ్రాండ్ విలువ విషయానికి వస్తే, రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు సంచలన రికార్డు నమోదు చేసింది. ఏకంగా 312 మిలియన్ డాలర్ల (రూ. 2,610 కోట్లకు పైగా) బ్రాండ్ వ్యాల్యూతో వరుసగా ప్రథమ స్థానాన్ని కైవసం చేసుకుంది. ప్రపంచ క్రికెట్ చరిత్రలోనే 300 మిలియన్ డాలర్ల బ్రాండ్ వ్యాల్యూ మార్కును దాటిన మొదటి క్రికెట్ ఫ్రాంచైజీగా ఆర్సీబీ చరిత్ర సృష్టించింది. ఈ జాబితాలో ముంబై ఇండియన్స్ 264 మిలియన్ డాలర్లతో రెండో స్థానంలో నిలవగా, కోల్‌కతా నైట్ రైడర్స్ 245 మిలియన్ డాలర్ల విలువతో మూడో స్థానానికి ఎగబాకింది. గతంలో అగ్రస్థానాల్లో కొనసాగిన చెన్నై సూపర్ కింగ్స్ బ్రాండ్ విలువ 244 మిలియన్ డాలర్లకు పరిమితమై నాలుగో స్థానానికి పడిపోయింది.



# ఐసీసీ ర్యాంకింగ్స్‌లో భారత్ జోరు

- నంబర్-1 స్థానంలో శుభ్‌మన్ గిల్
- 230 స్థానాలు ఎగబాకిన వైభవ్ సూర్యవంశీ



అంతర్జాతీయ క్రికెట్ కౌన్సిల్ (ఐసీసీ) బుధవారం విడుదల చేసిన తాజా ర్యాంకింగ్స్‌లో భారత ఆటగాళ్లు సంచలన ప్రదర్శనతో అగ్రస్థానాల్లో నిలిచారు. వన్డే బ్యాటర్ల జాబితాలో టీమిండియా కెప్టెన్ శుభ్‌మన్ గిల్ తిరిగి ప్రపంచ నంబర్-1 ర్యాంకును కైవసం చేసుకున్నాడు. గడిచిన జనవరి నుండి అగ్రస్థానంలో కొనసాగుతున్న న్యూజిలాండ్ బ్యాటర్ డారిల్ మిచ్చెల్ పాయింట్లు తగ్గడంతో గిల్ మళ్లీ మొదటి స్థానానికి చేరుకున్నాడు. మరోవైపు ఇటీవల జింబాబ్వే పర్యటనలో విధ్వంసకర బ్యాటింగ్‌తో చెలరేగిన యువ బ్యాటింగ్ సంచలనం వైభవ్ సూర్యవంశీ టీ20 ర్యాంకింగ్స్‌లో ఏకంగా 230 స్థానాలు ఎగబాకి సరికొత్త రికార్డు సృష్టించాడు.
జింబాబ్వేతో జరిగిన మూడు టీ20 మ్యాచ్‌ల సిరీస్‌లో భారత్ 3-0 తేడాతో క్లీన్ స్వీప్ చేయడంలో 15 ఏళ్ల వైభవ్ సూర్యవంశీ కీలక పాత్ర పోషించాడు. ఈ సిరీస్‌లో రెండు అర్ధ సెంచరీలతో సహా 50.33 సగటుతో 151 పరుగులు సాధించిన వైభవ్, ఐసీసీ టీ20 బ్యాటర్ల జాబితాలో 536 రేటింగ్ పాయింట్లతో ప్రస్తుతం 48వ స్థానానికి చేరుకున్నాడు. టీ20 క్రికెట్ చరిత్రలోనే అతిచిన్న వయసులో ర్యాంకింగ్స్‌లో ఈ స్థాయిలో దూసుకురావడం విశేషం. ఇదే సిరీస్‌లో రాణించిన యువ ఆటగాడు తిలక్ వర్మ రెండు స్థానాలు మెరుగుపరుచుకుని 6వ ర్యాంకుకు చేరగా, టీ20 కెప్టెన్ శ్రేయస్ అయ్యర్ ఏడు స్థానాలు ఎగబాకి 24వ ర్యాంక్‌లో నిలిచాడు.
టీ20 బ్యాటర్ల ర్యాంకింగ్స్‌లో భారత వికెట్ కీపర్ బ్యాటర్ ఇషాన్ కిషన్ 910 రేటింగ్ పాయింట్లతో తన అగ్రస్థానాన్ని మరింత బలోపేతం చేసుకున్నాడు. జింబాబ్వేపై సాధించిన రన్స్ ఆధారంగా ఇషాన్ కెరీర్ అత్యుత్తమంగా 916 రేటింగ్ పాయింట్లకు చేరుకుని, టీ20 చరిత్రలోనే అభిషేక్ శర్మ (931), డేవిడ్ మలాన్ (919) తర్వాత అత్యధిక రేటింగ్ పాయింట్లు సాధించిన మూడో బ్యాటర్‌గా నిలిచాడు. విరాట్ కోహ్లీ (909), సూర్యకుమార్ యాదవ్ (912) సాధించిన అత్యుత్తమ రేటింగ్ పాయింట్లను కూడా ఇషాన్ కిషన్ దాటేయడం విశేషం. ప్రస్తుతం రెండో స్థానంలో ఉన్న పాకిస్తాన్ బ్యాటర్ సాహిబ్‌జాదా ఫర్హాన్ (848) కంటే ఇషాన్ చాలా ఆధిక్యంలో ఉన్నాడు.
బౌలింగ్ విభాగంలో భారత లెగ్ స్పిన్నర్ రవి బిష్ణోయ్ 31 స్థానాలు ఎగబాకి 41వ ర్యాంకు సాధించగా, గాయం కారణంగా జింబాబ్వే సిరీస్‌కు దూరమైన వరుణ్ చక్రవర్తి మూడు స్థానాలు కోల్పోయినప్పటికీ టాప్-10లోనే కొనసాగుతున్నాడు.

Edited, Printed, Published and Owner by BAKKA YADAIAH, Published & Printed at SRI SHANTHI PUBLICATIONS H.No. 7-2-31/221/2, S.V. Colony, Bairamalaguda, Saroornagar, Mdl.R.R. DIST, Telangana-79. EDITORG BAKKA YADAIAH, R.N.I. TEL TEL /2019 / 78609. Cell:91773 87328, Email: velthurunewspaper@gmail.com